[Registered No. 1118]

విడివర్తిక అణా 2

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మద్రాసు 5-8-41 మంగళవారము MADRAS, TUESDAY AUGUST 5, 1941 ★ No. 126

జీవితము తి వేగముగ నడచుచున్నదా?

ఆలజడి, వేగసడిపాటు, మితిమీరిన శ్రమ నిరతితో గూడిన ఆధునిక జీవితము, జీవితపు మూలశక్తిని నశింపజేయుచున్నవి. కాని అతి చురుకయిన ఈ హార్మోన్ విటమిను సువర్ణద్రావకము కృశించిన ప్రతినరములోను జీవము పోసి చైతన్యమును తిరిగి ప్రసాదించును. జీవితము నానందమయ మొనర్చును.

ఓంపోసా

నూతన జీవితమునకు

సాక్షులు:—దాదా అండ్ కో.

పాపులర్ మెడికల్ స్టోర్స్, రాజమండ్రి.

వివరములకు: పో. బా. 250, మద్రాసు.

INDIAN POSTS AND TELEGRAPHS DEPARTMENT

A competitive examination for recruitment to the services of telegraphists, clerks, sorters and telephone operators of the Indian Posts and Telegraphs Department in the Madras Postal Circle will be held at various centres in the Madras Circle on Saturday, the 1st November 1941.

2. Applicants must not be less than 19 years and not more than 21 years of age on the date of the examination, that is, the date of birth should be between and 2nd November 1920 and the 1st November 1922.

3. The minimum general educational qualification required for admission to the examination is a pass in the Matriculation or equivalent examination. Candidates who are qualified for admission to the clerical services under the Madras Government will also be admitted.

4. Candidates for appointment as Telegraphists and clerks in the office of the Postmaster-General, Dead Letter Office, Telegraph offices and Telegraph Engineering offices should be domiciled in the Madras Postal Circle. Candidates for appointment as Telephone Operators, R. M. S. sorters and clerks and Post office clerks should be domiciled in the Revenue district or districts or the Indian State or States in which the recruiting unit is located. Anglo-Indian candidates are exempted from this condition and are eligible for appointment throughout India irrespective of the place of their domicile. Sons, daughters and dependants of permanent departmental employees are also exempted from this condition for appointment in the particular unit where the employee is serving or last served.

5. No exemption from the condition prescribed in para 2 to 4 is admissible under any circumstances.

6. Other particulars and printed forms of application and the recruitment rules will be forwarded on receipt of a fee of one rupee which should be sent by a crossed Indian Postal Order payable to "The Postmaster-General, Madras" at the "Mount Road Post office." Applications in the prescribed form only will be considered and they must be received in the office of the undersigned by the 15th September 1941 at the latest. Applications received after that date will be ignored.

7. Applicants should superscribe covers containing their applications with the words "Application for appointment."

8. Applications should be addressed to the Postmaster-General, Madras.

POSTMASTER-GENERAL,
MADRAS.

ప్రకటన

ది బెజవాడ వి. యస్. యన్. స్టోర్స్ ఉచితమైన "డ్రా" లోగడ తెలిపిన తేదీన గాక తి 31-8-41 సాయంత్రం 4 గంటలకు సామ్ కోటక్ క్లబ్బులో తప్పక తెరువబడును. ఫలితములు పత్రికలో ప్రచురించబడును.

వి. యస్. యన్. స్టోర్స్,
రామనగరం, బెజవాడ.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

1941 సం॥ ఆగస్టు 2 వ తేదీన జరిగిన సమావేశమందు బ్యాంకు డైరెక్టర్లు 1941 సం॥ ఆగస్టు 2 వ తేదీన బ్యాంకు మెంబర్ల రిజిస్టరందు పేర్లుగల వాటాదారులకు, 1941 సం॥ జూన్ 30 వ తేదీతో అంతమగు అర్థసంవత్సరమునకు (ఆదాయపు పన్ను లేకుండా) సం॥నకు - 10% డివిడెండును డిక్లేరు చేసియున్నారు. డివిడెండ్ వారంట్లు 1941 సం॥ ఆగస్టు 16 వ తేదీన వాటాదార్లకు పోస్టులో పంపబడును.

మైనరైన నా రెండవ అభిభక్తకుమారుడు కలిదిండి నరసింహరాజు అనునతనిని దుస్సహవాసులు తీసుకొనిపోయి మద్యపెట్టినన్నీ ఆకర్షణలు కలుగజేసినన్నీ, అతనిచేత లేనిపోని అవసరములకని, ప్రామిసరీనోట్లు, పత్రములు, క్రయములు మొదలగునవి వ్రాయించు దగా ప్రయత్నములతో నున్నట్లు తెలియుచున్నది. అట్టివి ఏటినీ వ్రాయించినను అవి చెల్లవు.

కేశవరం తా॥ డెప్ప కలిదిండి సీతారామరాజు గారికుమారుడు
పూ॥ డె॥ తాలూకా చినవెంకట్రాజు
తేది॥ గో॥ జిల్లా 25-7-41

అమ్మకము

పరీక్షలు ఆర్డరులో నున్నట్టినీ, సిప్పర్ కంపెనీవారి గ్యాసు ప్రాస్పెక్టస్ అనుసరించినట్టినీ 1936 మోడలు మూడు V-8 ఫోర్డులారీలు ఖరీదు చేయదలచినవారు యీక్రింది అడ్రసుకు ఆర్డరును పంపించవచ్చును

జనరల్ మేనేజరు,
షుగర్ ఫ్యాక్టరీ, చుయ్యూరు.

నోటీసు

ఏలూరు ప్రి॥ సబుకోర్టులో
C D. 13/38 I. A 239/41

పిటీషనరు:—కొండూరు వెంకటరత్నం.
కౌ॥ పిటీషనరు:—Dt. Collector West Godavary.

పశ్చిమగోదావరిజిల్లా తణుకుతాలూకా తీపర్రు కాపురస్తులు కొండూరి వెంకటరత్నమ్మగారు, లింగాల అప్పన్న అనే అప్పలనరసింహంగారికి తానే దగ్గర బంధువనియు, సదరు అప్పలనరసింహంగారి భార్య వెంకటరత్నమ్మగారు, తన పేర తి 13-10-1940 న రత్నపురం తాకీఖున వ్రాసియిచ్చిన నమ్రెండరు దస్తావేజు కోర్టు సదరుకోర్టులో యీ సెంబరులో డిపాజిటుగా వున్న మొత్తము తనకే రావలసినదనియు పిటీషను పెట్టియున్నారు. సదరు పిటీషనుపైన ఆక్షేపణలున్నవారు 27-8-41 తేదీలోగా సదరుకోర్టులో తెలియపర్చుకోవలెను. లేనియెడల ఎక్సుపార్టీ చేయబడును.

(Sd) కొమాండూరు జగన్నాథాచారి,
పిటీషనరు తరఫు అడ్వొకేటు

గంటమార్కు నువ్వుల పప్పు నూనె



గ్యారంటీ యైశ్రేష్ఠమయిన దని 18 సం॥ల నుండి అక్షరాలచే వాడబడి పేరు పొందినది. వాడినవారు ఆరోగ్యము గలదని నిరూపించుచున్నారు. ఒక్కసారి ఉపయోగించిన తెలియగలదు. నేడే వ్రాయుడు. 12, 6, 3, 1½ పౌండ్ల డబ్బాలతో సప్లయి చేయబడును. మా సరుకు అమ్ముటకు ఏజంట్లు కావలెను.

కె. బసవరాజు బ్రదర్సు, సామర్లకోట.

నెలకు రు 5 లు మొదలు రు 500 ల వరకూ సంపాదించుకొనుడు.

మీరు అసలైన అమెరికను కొత్త బంగారపు ఏజన్సీ తీసుకొని నెలకు రు. 500 లు సంపాదించ గలుగుతారు. ఈ బంగారం ఒరపురాతిమీద గీస్తే అసలు బంగారపు రంగుగల గీతే పడుతుంది. అసలు బంగారం లాను సాగగొట్టి కరిగించవచ్చును. దీనితో చేసిన అన్ని ఆభరణాలూ స్టాకులో వున్నవి. మీరు మీ పట్టణపు ఏజన్సీకోసము చేసే ఒకజాబువ్రాయండి. తయారుగావున్న ఆభరణాల బృహత్ సూచీ, ఆరుతులాల అమెరికన్ బంగారము, ఒక ఫాన్సీ గాజులజత, ఒక బొంబాయి ఫాషను ఉంగరము, కొత్త డిజయిను ఒక తమ్మంట్ల జత, ఒకఫాషను గుండ్లు జత, సాంపిల్ రూపంగా పంపబడుతాయి. వీటి అసలు ఖరీదు రు 20 లు. ఏజంట్లకు రు 5 లకే పంపబడుతవి సాంపిలుగా. జాబులు ఇంగ్లీషులో వ్రాయాలి.—(2-70)

AMERICAN TRADING CO., (A. 2. P.) JULLUNDUR CITY.

Ba-Ba Water
The Elixir for Infants
మీ బిడ్డలకు నిత్యారోగ్యమునకు
బా-బా వాటర్ [రిజిస్టర్డ్]
ఉపయోగించుడు.

బిడ్డలకు పండ్లువచ్చు సమయమున కలుగు విరేచనములు, గ్రహణి, వాంతులు, అజీర్ణము, లివర్ ఉబ్బరము మొదలైన సమస్త వ్యాధులను అమోఘముగ కుదిర్చి, బక్కచిక్కిన కాయచేతులను బలిష్ఠమొనర్చి, పండ్లను సరిగ వృద్ధిచేసి, పిల్లలను ఎప్పుడును ఆరోగ్యవంతులుగా నుంచును. అన్ని ఔషధశాలలయందు దొరుకును.

బా-బా వాటర్ మాన్యుఫేక్చరింగ్ కంపెనీ

ఏజెంట్లు:—జి. రోహిత్ బ్రదర్సు, సుల్తాన్‌బజారు, హైద్రాబాదు, దక్కన్.
సి. జే. నేల్, బందరువీధి, మద్రాసు.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.
(స్థాపితము : 1907)

చందాచేసిన మూలధనము రు. 47,92,800
చెల్లించిన మూలధనము రు. 12,79,280
రిజర్వు యితర ఫండ్సు రు. 18,94,413

విశేషముల మారకముతో సహా అన్ని విధములయిన బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

వివరములు బ్యాంకి తాలూకు యే ఆఫీసు నుండి యైనను తెలిసికొనుడు.

పసందైన 10-వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
1-8-41 శుక్రవారం
మొదలు
శ్రీ రాజరాజేశ్వరీ వారి
క్రొత్త మొదటి తెలుగు టాకీ
తల్లి ప్రేమ
మిస్ పి. కన్నాంబ, సి. యస్. ఆర్. ఆంజనేయులు, ఎ. హేమలత, వగైరా.

బిటిషు మూవీటోను వారి వెలువార్తాఫిల్ము చూపబడును.

CHEMICALS
MINERALS & FERTILISERS
R. S. KOTHARY & CO.
Post. Box. 630. CALCUTTA. PHONE B.B.562

బహిష్టు వికారములవల్ల వైద్యులు అగిపోయిన గర్భము నిల్వనివాటికి "యిరువురవేళ" గర్భసెంటు రిజిస్టర్డు, నిలువయినది. ఒకరోజులో గర్భపరచును. రు. 2/- "పరుశి" పరువనివిరోధమునకు తాత్కాలికముగ రు. 1/8/-. శాస్త్రీయముగా రు 3/- Kaviraj R. N Chakravarty, 24, Debendra Ghosh Road Bhowanipore. Calcutta. Phone South 308

ఉచిత సలహా:-
పండిత ఇ. ఎస్. గోపన్
నాడీపరీక్ష నిపుణులు. ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్స చేయుదురు.
ఏలూరులో 3 రోజులు
ఆగస్టు 6 తేదిమొదలు 8 తేదివరకు, మునిసిపల్ రాధారి బంగాళాయందు
బెజవాడలో 3 రోజులు
ఆగస్టు 9 తేదిమొదలు 11 తేదివరకు, మునిసిపల్ రాధారి బంగాళాయందు
పండిత ఇ. శ్రీనివాసాచారి, మానేజింగ్ డైరెక్టరు, వైద్యులు.
గోపన్ కాయసిద్ధి మకరధ్వజము, బలము, ధాతుపుష్టి, సజీవత్వమునకు వుపయోగించుడు.
టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.,
ఎగ్మూరు, : : మద్రాసు.

ఆంధ్రవాఙ్మయసూచిక
1927 - వ సంవత్సరము వరకును ముద్రితములై నట్టియు, అముద్రితములై వివిధభాండాగారములం దున్నట్టియు ఆంధ్రగ్రంథముల పట్టిక. వెల 1-0-0
ఆంధ్ర గ్రంథమాల, 7, తంబుశెట్టి వీధి, జి. టి. మద్రాసు.

ఆంధ్ర దినపత్రిక చందా
6 నెలలకు ... రు. 12-0-0
12 నెలలకు ... రు. 24-0-0

ఆంధ్ర వారపత్రిక
సం॥ చందా రూ. 4-0-0
సంవత్సరమునకు తక్కువచందాకు పంపబడదు.
ఆంధ్రపత్రికా కార్యాలయము, నెం. 7, తంబుశెట్టివీధి, మద్రాసు.

ఆర్యరసాయనశాల
ముక్త్యాల (కృష్ణా)
మా ప్రసిద్ధౌషధములను ఒకసారివాడిచూడుడు:
1. అభ్రకభస్మము (అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (స్త్రీ మేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వమేహములకు సంజీవి)
5. క్షీరపుష్పాద్యైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (వైద్యరోగాలను పారదోలును)
ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరుకును. స్వయముగా వచ్చి గాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారా గాని సలహా పొందవచ్చును.
Consulting Physician:—
ఆయుర్వేదభూషణ నెం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

రోజాపుష్పలేహ్యం
మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొలలు వాటిని హరించి కాలనిరేచనమును చక్కగా కలిగించును. 15 తులిడబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0
పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.
No. 2

అమ్మకానికి పుస్తకములు

భీష్ముడు గ్రంథకర్త: పొణకా పిచ్చిరెడ్డి వెల రూ 1-0-0 ఇది ఒకనాటకము. నాటకకథా ధురంధరుడైన హెన్రిక్ ఇబ్సెన్‌గారు నార్వే దేశభాషయందు రచించిన 'బ్రాండు' అను మూలగ్రంథముయొక్క ఆంగ్లానువాదము దీనికి మాతృక. కాలదేశాను సారముగా కొన్ని మార్పులతో ఇది అనువదింపబడియున్నది.

జీవనప్రభాతము గ్రంథకర్త: కె. యస్. వెంకటరమణి వెల రూ 1-0-0 ఇది కూడ ఒక సాంఘిక నవల. సుప్రసిద్ధకథకులైన వెంకటరమణిగారు ఇంగ్లీషులో వ్రాసిన Murugan the Tiller అను ఉత్తమ నవలకు ఇది చక్కని అంధ్రీకరణము కర్షక జీవితము, కర్షక ప్రబోధము ఇందులో అతి సుందరముగా చిత్రింపబడియున్నవి. రమణీయమైన రచన.

ఆంధ్రగ్రంథమాల
7, తంబుశెట్టివీధి, మద్రాసు.

తక్షణమే
జలుబును
నిర్మూ
లించుము

జలుబును ఉపేక్షించిన క్లిష్టములైన శ్వాసావయ వ్యాధులు కల్గును. వెంటనే ఎలెంబిక్ గ్లైకోడిన్ టెర్ప్ వసాకాను ఉపయోగించి జలుబు, దగ్గును నివారించుకొనుము.

ఎలెంబిక్
గ్లైకోడిన్
టెర్ప్ వసాకా
పడిశెమును దగ్గును కుదుర్చును

ఆంధ్రదేశ వార్తలు

కూనవరం

ఆగస్టు 1:—నన్న సాయంత్రము శ్రీ డాక్టరు యర్రమిల్లి సూర్యనారాయణ పంతులుగారు శలవుపై జిల్లాసందర్శనమున కూనవరం సోమల్ క్లబ్బువారి యాజమాన్యమున వారికి అల్పాహారవిందొసంగబడెను. (బ. వి.)

పాలకొల్లు

ఆగస్టు 1:— ఇప్పటికి దాదాపు 20 రోజులనుంచి తీవ్రమైన ఎండలు కాయుచున్నవి. ఎండతీవ్రత జనానికి గొన్నగుణ కలిగి పనులకు కాపుకుడావుంది. వ్యవసాయులకు కూడ నష్టం రాకచ్చును. ఆక్కడక్కడ కలరా కూడ ప్రారంభమవుతుంది. (స్వ. వి.)

తిరుపతి

రేణిగుంట, జూలై 31:—

రేణిగుంటకు సమీపం కరకంబాడు గ్రామంలో నుండు కృష్ణాపురం యస్టేటు ప్రొప్రయిటరునైన శ్రీ పి. వెంకటకృష్ణయ్య బి. ఏ. గారు తిరుపతి బెంచి మేజస్ట్రేటు కోర్టులో ఆనరరి బెంచి మేజస్ట్రేటుగా నియమింపబడిరి. (స్వ. వి.)

శిద్దాపురం

కర్నూలు, ఆగస్టు 2:—

శిద్దాపురంలో ప్రభుత్వమువారు నెలకొల్పియున్న క్రిమినల్ సెటిల్మెంటుకు కర్నూలు జనాబ్, యం. దావూద్ ఖాన్‌సాహెబు, నంద్యాల మున్సిఫు నిరికి రామారావు గార్లను అనధికార విచారణకర్తలుగా నియమించినట్లు ఉత్తరవులు మదరాసు ప్రభుత్వమువారు పంపియున్నారు. (స్వ. వి.)

బెజవాడ

జూలై 31:—బెజవాడలోని శ్రీ కన్యకాపరమేశ్వరి విద్యాసంస్థ వెంకటరత్నం హిందూహైస్కూలులను కొత్తపేటలో నూతనముగా నిర్మింపబడిన విద్యార్థి వసతి గృహమును బెజవాడ డిస్ట్రిక్టు మునసబు శ్రీయల్ల మల్లి సుబ్బారావు గారిచే ప్రారంభోత్సవము చేయబడెను. ఆ సభకు బెజవాడలో వర్తక ప్రముఖులగు చుండూరు వెంకటరెడ్డిగారు అధ్యక్షత వహించిరి. చాలామంది పోషకులు అభివృద్ధికొరకు విపన్నవ్రసంగించిరి. (స్వ. వి.)

రేపల్లె

జూలై 31:—రేపల్లెతాలూకా యువజన సంఘంవారు శ్రీఅక్కిరాజు రామకృష్ణారావు గారి అధ్యక్షతను సమావేశమై యీ దినకరణారిని సంఘోద్యోగీయులుగా నెన్నుకొనిరి.

అధ్యక్షులు శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావుగారు, ఉపాధ్యక్షులు శ్రీ మన్నే పల్లి వెంకట చలపతిరావుగారు, కార్యదర్శి శ్రీమోపిదేవి కామేశ్వరశర్మగారు, ప్రచారకార్యదర్శి శ్రీకొర్రపాటి వెంకట సుబ్బారావుగారు. (స్వ. వి.)

నంద్యాల

ఆగస్టు 2:—కాకినాడ సర్కిలు వ్యవసాయశాఖ డిప్యూటి డైరెక్టరుగారగు శ్రీ వై. జి. కృష్ణరావు నా యందుగారు సోమవారం రోజున నివటి కరుదెంచిరి. మరుపటిరోజున స్థానిక వ్యవసాయ పరిశోధనాలయమును తనిఖీజేసిరి. నంద్యాల చెఱువుక్రింద ఎడకాలము పైరుగా వ్యవసాయశాఖవారి సలహాలమేరకు సాగుచేయుబడిన జనుము, పిల్లి పెసర పైరును పరీక్షించిరి.

డిప్యూటి డైరెక్టరుగారు బుధవారంరోజున నివటినుండి బయలుదేరి కాకినాడకు వెడలిరి. (స్వ. వి.)

గురజాల

ఆగస్టు 1:—నిన్న మాచర్ల రిక్రియేషన్ క్లబ్బు కార్యవర్గము శ్రీయుత ఇల్లూరి సోమిరెడ్డిగారి అధ్యక్షతక్రింద సమావేశమై, క్లబ్బుకు నూతనముగా నిర్మింపబడిన భవనములో రేడియో సెలకొల్పుటకు తీర్మానించిరి:—

ఇంతవరకు ఈ ప్రాంతమున వర్షములు లేనికారణమున మాచర్ల పురవాసులు రామదండు సెలలి చుట్టుపట్ల కొన్నిగ్రామములు తిరిగి విన్న మాచర్ల వచ్చి శ్రీరాముని విగ్రహమును వీధిగా ఊంబారీపై ఊరేగించి బ్రహ్మాండమైన ధనసంపర్పణ చేసిరి.

లోగడ ప్రకటించిన విధమున స్థానిక పౌరజన హోటల్ కార్యదర్శి శ్రీయుత కాపూరి వెంకయ్యచౌదరిగారు కాదనియు, శ్రీయుత దుగ్గిరాల చంద్రశేఖరశాస్త్రిగారు కార్యదర్శియనియు తెలియుచున్నది. పాఠకులు పై పొరపాటును గమనించ ప్రార్థన. (స్వ. వి.)

గిద్దలూరు

జూలై 31:— గిద్దలూరుపట్టణ వివేకానంద పఠనాలయమున డాక్టర్ ఎల్. వి. రాబర్ట్సన్ యం. ఆర్. సి. ఎస్., ఎల్. ఆర్. సి. పి. గారు గ్యశక్తిమ్ ఒకసభ జరిగెను. అందు గిద్దలూరు పురజనసంఘము నొకదానిని స్థాపించుటకును దానికి పై డాక్టర్ రాబర్ట్సన్ గారు అధ్యక్షులుగను డాక్టర్ ఎస్. జి. శర్మ గారు కార్యదర్శులుగను, జనాబు సయ్యద్ అహమ్మద్ ఎం. ఏ. (గిద్దలూరు పంచాయతీ బోర్డు స్పెషల్ ఆఫీసర్) గారు ఉద్యోగకృత్యా సభ్యులుగ నుండునట్లు తీర్మానించిరి. తదుపరి పురప్రముఖులలో కొందరుమంది సభ్యులుగ సెన్నుకొనిరి.

ఈ సంఘము గిద్దలూరు పంచాయతీబోర్డు స్పెషల్ ఆఫీసరుగారికి సహాయముగ సలహా లిచ్చుచుండునని తెలియుచున్నది. (బ. వి.)

శ్రావణి - ఉపాకర్మ

విద్వాన్ కావ్యతీర్థ మద్దులపల్లి వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి (కవితాసామ్రాజ్యము)

7-8-41 గురువారము

శ్రావణ శుక్ల పూర్ణిమకు శ్రావణి యనిపేరు. ఈనాడాచరించు (అధ్యయనాంగభూత) కర్మ విశేషమునకు 'ఉపాకర్మ' యని పేరు. ఇది ఉపనయనానంతరము వేదాధ్యయనారంభకమైన యొక సంస్కార కర్మ విశేషము. కనుకనే దీనిని అధ్యాయోపాకర్మ యని యందురు. అనగా వేదాధ్యయనమునకు కారంభ మని యర్థము. ఈనిర్వచనము సూత్రవాచార్యులవారు పరాశరమాధవీయములో నిట్లు చేయబడినది. 'అధీయన్త ఏవ్యాఖ్యాస్యామః వేదాః తేషా ముపాకర్మ ప్రారంభః' అని.

ఇది ఆచార్యకర్తృకము. అనగా శిష్యుడు నాచార్యుడు (విద్యాగురువు) ఆచరించవలసినది. మఱియు స్వయంకర్తృకమని అనగా విద్యాభ్యాసానంతరము స్వయముగ జేసికొనదగినదియును. ఇది యుపనయన సంస్కారమైన ప్రతివారికి అవశ్యాచరణీయము. ఉపాకర్మచేయకూడనిదే వేదాధ్యయనము చేయుట కర్హతలేదు గనుక వేదాధ్యయన నిమిత్తముగా నుపాకర్మ జరిగితీరవలసియున్నది. వేదాధ్యయనము ముగిసిన తరువాత కూడ గ్రహణ ధారణార్థముగా — కడకగాయత్రీమంత్ర సిద్ధికైనను — అవశ్యాచరణీయమై యున్నది. కనుక నుపనయన సంస్కారమైకర్మానుష్ఠానయోగ్యత గలవారందరును నియతముగా నుపాకర్మచేసికొని తీరవలసినట్లు శాస్త్రము విధించుచున్నది. ఇట్లుండ వర్తమానకాలమున నుపనయనానంతరము శ్రావణపూర్ణిమనాడు మాత్రమే యొకపర్యాయ మాచరించు నంతవరకు జాలదేశములందు నిలివియున్నది ఫలితముగూడ దానికి దగినట్టే, పిండికొలది రొట్టె!

ఉపాకర్మ, ఉత్సర్జనము

శ్రావణ పూర్ణిమనా డధ్యాయోపాకర్మ చేసికొని వేదపఠన కారంభించి ఆఱుమాసములు వేదాధ్యయనముచేసి పౌషపూర్ణిమనా డధ్యాయోత్సర్జనకర్మ నాచరించి అంకితితో ఆవేదపఠన మాపి మరల శ్రావణపూర్ణిమవఱకును ఆఱుమాసములు ఇతరశాస్త్రములను జదివికొనుటకు నియమము. ఇట్లు ఉపాకర్మనాటి కృత్యములు

1. నదీతీరమునకు (దేవాలయమునకు గాని) పోవుట, 2. పురశ్చరణము 3. వ్యుత్థితాస్నానము, 4. పుణ్యాహవాచనము, 5. మండపారాధనము, 6. ఋషిపూజ 7. ఋషితర్పణము, 8. హోమము, 9. నూరు యజ్ఞోపవీత ధారణము, 10. బ్రహ్మయజ్ఞము నున్నగునవి.

ఉద్దేశములు

1 ముందు చదువబోయెడి వేదభాగమునకు (విద్యకు) మంచిపటుత్వము సిద్ధించుటకును 'లోగడ జదివియున్న వేదభాగమునకు (విద్యకు) చక్కని దీర్ఘత్వము గలుగు నిమిత్తమును, శ్రద్ధా మేధా ప్రజ్ఞా ధారణాదులుదయించుటకును అధ్యాయోపాకర్మ సంకల్పము.

2. వేద శాఖలకు గొందఱు ఋషులుండుదురు గనుక వారి యనుగ్రహ సంపాదనార్థము ఋషిపూజ, ఋషితర్పణము మొదలగునవి.

3. సంవత్సర కృత దోష ప్రాయశ్చిత్తార్థము విరజాహోమము

4. శ్రౌత స్మార్త నిత్య నైమిత్తిక కామ్య కర్మానుష్ఠాన యోగ్యతా సిద్ధ్యర్థము నూతన యజ్ఞోపవీత ధారణము.

5. వేద శాస్త్ర పురాణేతిహాసాది సమస్త వాఙ్మయ శ్రవణయోగ్యతనున్, దేవఋషి పితృతర్పణార్థమును బ్రహ్మయజ్ఞము.

ఈసంవత్సరము

ఈసంవత్సరము 7-8 41 గురువారము శ్రావణి ఉపాకర్మ తిథి (పూర్ణిమ) ప్రధానులగు యజుర్వేదులకును, నక్షత్ర (శ్రవణ) ప్రధానులగు ఋగ్వేదులకును రెండుకలిగి వచ్చినవి గనుక ఈదినమే ఉపాకర్మ. భాద్రపదశుక్లములో హస్తనక్షత్ర ప్రధానులగు సామవేదులకి సంవత్సరము వినాయకచవితినాడు (26-8-41) ఉపాకర్మ ఉపాకర్మాంగతంత్రమంతయు యాజ్ఞికులకు దెలియును.

కనుక విహిత కర్మానుష్ఠాన తత్పరులైన ఆస్తికమహాశయులెల్లరును నవిహిత కర్మానుష్ఠానమున స్వయముగా నాచరించియు, ఆచరించువారికి దోడ్పడియు కృతకృత్యులు కాగలందులకు సర్వేశ్వరుని ప్రార్థింతుము. సత్కార్య సంపాదనమునకు బరస్పర సహకారము నేర్పఱచి తత్ఫలితములలోను భాగము పంచిపెట్టెడి శాస్త్రదృష్టి కభినందనములు.

ఓ. తత్త్వజ్ఞ

దేశీయ వైద్య కళాశాల అవసరము

ఉస్మానియా కమిటీ సలహాల బలపరచుట

గుంటూరు జిల్లాబోర్డు తీర్మానములు

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, ఆగస్టు 3:—

నిన్నమధ్యాహ్నము 2-30 గంటలకు జిల్లాబోర్డు భవనములో ప్రత్యేకసమావేశము శ్రీయుత కనగంటి సూర్యనారాయణమూర్తిగారి అధ్యక్షతక్రింద జరిగెను. సభకు డిస్ట్రిక్టు బోర్డు యింజనీయరు, హెల్తుఆఫీసర్లు కూడా విచ్చేసి యుండిరి.

బెజవాడ సరికిల్లు డిప్యూటి ఇన్‌స్పెక్టరు బోకలబోర్డు గుంటూరు జిల్లాబోర్డు మార్చి 31 వ తేదీనుండి 12 వ తేదీవఱకు తనిఖీచేసిన జిల్లాబోర్డు ఆర్థికపరిస్థితిని గ్రంథములందు భద్రపఱచుచున్నదనుచు పలహాలు మెంబర్లకు చదువబడెను.

ఈసమయమందు జిల్లాబోర్డుచే నియమించబడిన త్రిసభ్యసంఘముల సలహాలకూడ సభ్యులందఱ చేయబడెను.

జిల్లాబోర్డు ఇంజనీయరు శ్రీయుత బరబోజాగారు మాట్లాడుచు ఈ యుద్ధసమయమందు జిల్లాబోర్డు సిబ్బందిలజీతములలో కోతలు పర్వ జనసమ్మతముకాదనియు, నేవిధముగా నైనను ఈకోతలను చిన్నజీతములు తినుచున్న సిబ్బందిలకు వర్తింప చేయకూడదని వేడిరి.

సాధారణ సమావేశము

ఈ ప్రత్యేకసమావేశమునకు ముందు సాధారణ సమావేశము జరిగెను. శ్రీయుతులు పట్టా సుబ్బయ్య, ఎం. ఎల్. ఏ. తోట రామకోటయ్య, దారి లక్ష్మయ్య అవుకు రామిరెడ్డి యం. యల్. ఏ. గార్ల సభ్యత్వము పునరర్థింపబడెను. ఈక్రింది తీర్మానము బోర్డు వారిచే అంగీకరింపబడెను.

ఇప్పుడు సంకుచిత అభిప్రాయములతో, ఇండియన్ మెడికలుస్కూలు (మద్రాసు)న గూయవలెనని తీవ్రప్రచారముచేయుచున్న జిల్లా పతి డాక్టర్ వైఖరిని బండించుచు, యీ బోర్డు వారు ఉస్మాను కమిటి నివేదిక అంగీకరించుచు, భారతీయ వైద్యమును ప్రజల మనస్సులో నాటుటట్లు ప్రచారము చేయవలెననియు, ఈ సందర్భములో స్వదేశవైద్యనిపుణులు దేశమునకు చేసిన సహాయమును శ్లాఘించుచు, ఇప్పుడు ప్రస్తుతము మద్రాసులోనున్న ఇండియన్ మెడికలు స్కూలును కళాశాలగా మార్చవలెనని బోర్డువారు కోరిరి."

ఇతరవిషయములు చర్చించిన తరువాత సభ వాయిదా వేయబడెను.

పొన్నూరు పంచాయతీ బోర్డు

నిడుబ్రోలు, ఆగస్టు 1:—

పొన్నూరు పంచాయతీబోర్డు సమావేశము నేడు బోర్డు అధ్యక్షులగు శ్రీ కె. వెంకయ్య చౌదరిగారి అధ్యక్షతక్రింద జరిగెను.

పొన్నూరు బస్ స్టాండు, కార్టు స్టాండు లవలన సుమారు రూ 1000 సంవత్సరమునకు ఆదాయము వచ్చుచున్నది. ఇప్పటి వరకు సమాళ్లు బోర్డువారు బిల్ కలెక్టర్ ద్వారా జరుపుచుండిరి.

ఈపద్ధతి మాని వేసి కంట్రాక్టు పద్ధతి చేయవలయునని బోర్డు ఉపాధ్యక్షులు తీర్మానము తెచ్చిరి. ఈ తీర్మానము విపాద చర్చ జరిగి ఆఖరుకు బోర్డు వారే స్వంతముగా సమాళ్లుచేయుట బోర్డుకు లాభముగాన కంట్రాక్టు యివ్వగూడదని తీర్మానించిరి.

ఉపాధ్యక్షులు మరియక మెంబరు మధ్యలో సభనుపిడి వెళ్లిరి. (స్వ. వి.)

జామీనుపై విడుదల

పెనుకొండ, ఆగస్టు 3:—

ఈ యూరి పబ్లికలెక్టరుగారి ఆఫీసులో సుమారు నెలక్రింటట యీ తాలూకా కోగిరలెడ్డికి సంబంధించిన రెవిలేషన్ సూటు నం॥ 7/ 907 కు సంబంధించిన రికార్డు కనబడకపోగా గడచినసెల 30 వ తేదీన పెనుకొండ పోలీసువారు సదరి కోగిరగ్రామపు రెడ్డి, నరసిరెడ్డి అనువానమపై అరెస్టుచేసి, యీ యూరి పబ్లికెలనందు 10 దినములు రిమాండులో ఉంచినట్లును (ఆంధ్రపత్రికా పాఠకులకు తెలిసియేయున్నది. సదరి నరసిరెడ్డి యీ నెల 1 వ తేదీ జామీనుపై విడుదలచేయబడెను. (స్వ. వి.)

తెలంగాణా ప్రాంతముల కటువు పరిస్థితులు

(౫)

రైతులకు ప్రభుత్వ సహాయావశ్యకత

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ కార్యవర్గ సూచనలు

(స్వకీయవిలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 4:—

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ కార్యదర్శి యీ క్రింది ప్రకటన జేయుచున్నారు:—

ఆంధ్రమహాసభా కార్యకారిణీ సమావేశము వృష సం॥ర శ్రావణ శు॥ (25-10-50) గురువారము సాయంత్రం 5-30 లకు శ్రీ రాని నారాయణరెడ్డిగారి అధ్యక్షతన న్యాయసంఘ కార్యాలయమున సమావేశమైనది.

ఈ సమావేశమునకు శ్రీయుతులు రావి నారాయణరెడ్డిగారు అధ్యక్షులు, చిక్కిపల్లి రామచంద్రరావు, కార్యదర్శి, డి. రామారెడ్డి, సం॥ కార్యదర్శి, వట్టికోట ఆళ్వారుస్వామి, ఆర్గనైజింగు సెక్రటరి, ముందుముల రామచంద్రరావు, సభ్యులు సర్వదేవభట్ల రామనాథము, పి. ఆర్. వెంకటస్వామి, ఈ. కేశవరావుగార్లు విచ్చియుండిరి.

తీర్మానములు

ప్రవర్తమానములో మహాబూబునగరము జిల్లా ఆంధ్ర జనసంఘ కార్యకారిణీ సంఘ సభ్యులగు శ్రీ వద్ది నారాయణరెడ్డిగారి అకాల మరణమునకు హృదయపూర్వకమైన దుఃఖమును ప్రకటించుచు, వారి కుటుంబసభ్యులకు తమ పరామర్శను తెలుపుచు నొక తీర్మానము చేయబడెను.

గద్వాల సంస్థానము గురించి స్థాయిసంఘ సభ్యులగు శ్రీ బద్దం ఎల్లారెడ్డి, శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామిగార్లు లోగ విచారణ చేసి సిద్ధపరచిన నివేదికను - గద్వాల సంస్థానమువారికి 15 రోజుల గడువు యిచ్చి, గడువు తీరిన తరువాత ఆ నివేదికను - బహిరంగపరచుటకును ప్రభుత్వమువారికి పంపుటకును తీర్మానించిరి.

తెలంగాణాలో క్షామపరిస్థితి

ప్రస్తుతము తెలంగాణాప్రాంతములో సుమారు మూడుమాసములు దాటుటకు సమీపించినను ఇంతవరకు వర్షములు లేక పునాసపైర్లు దాదాపుగా నశించినవి. ఆచిపైర్లు చెరువు, కుంటలలో నీరులేక సాగుబడికాలేదు. బావులక్రింద కూడ పశువులకు మేత లేనందువలనను కోడెగులచే పీడింపబడుచు దుర్బలముగానున్నందునను సేద్యమునుచేయుబడలేదు చేయుటకు అవకాశముకూడ లేదు. మఖకార్తెలోగా నీరువచ్చినను అదేకారణముచే తరిపాసుబడికాజాలదు. ఈపరిస్థితులన్నియు క్షామసూచకముగానున్నవి. రయితులకు ఈ క్షామసూచనలవల్ల పాలు కార్గలు మున్నగు పెట్టుబడిదార్లు అప్పులుకూడ మానివేసినారు. ఈవిషమపరిస్థితులను దృష్టియందుంచుకొని ప్రస్తుతము ప్రభుత్వము వారిని ఈసంఘమువారు కోరునదేమనగా,

1. బావులక్రింద గాని, చెరువులక్రింద గాని, ప్రాజెక్టులక్రింద గాని అందఱికీ ఆయకట్టు, బేరుకీ ఆయకట్టు అను భేదము లేకుండ అన్ని తరిభూములకు నిర్బంధముగా సేద్యము చేయవలెనను నియమము వర్తించకుండా ఏర్పాటులు చేయవలయును. రైతులు యెవ్వరైన బిచ్చికముగా సేద్యముచేసికొని నష్టపడ్డ ఉన్నారి తరిపన్ను వసూలుచేయకూడదు.

2. పశువులకు మేత ఏర్పాట్లనై ప్రతితాలూకాలో వివిధస్థలములందు కొన్ని కేంద్రములు స్థాపించి మేత సప్లయి చేంటనే చేయించవలెను. ఇదిగాకను మహాసూల్ ప్రదేశములందు మహాసూలులు నిరాటంకముగా పశువులకు వదలివేయవలెను. ఏ విధమైన చరాయపన్ను తీసికొనకూడదు. బావులక్రింద మేతకొరకుగాని, లేక ఖుష్కిసేద్యము చేసినగాని, ఏదైన పైరు పెట్టినగాని ఖుష్కిపన్ను మాత్రమే తీసికొనవలయును.

(3) గ్రామాదులలోను, బస్తీలలోను బీదలకు తిండికొరకై-ధాన్యము పరస్థలాలకు పోకుండ అరికట్టి—సవ్యమైన ధరలకు అందుబాటులో నిక్రయస్థలములను నిర్ణయించవలయును. పెట్టుబడిదార్లవద్దనున్న ధాన్యమును అతిపిస్తారముగా నిలువ యుంచుకొనకుండునటుల ప్రభుత్వమువారు పర్యవేక్షణము ఉంచవలెను.

(4) బీదరైతులు, వ్యవసాయకూలీలు పైచదుపాయములు పొందుటకు విరివిగా తకావి మున్నగు నిబంధనలు పాటించకుండ అప్పులు యిప్పించవలయును.

5. పశువులకు విరివిగా పశుచికిత్సా సదుపాయములు కల్పించవలయును.

6. పై సదుపాయము లన్నియు జాగీరు ప్రజలకు కలుగుట అవసరము. అయాజాగీరులకు చెందినవారు పై సదుపాయములు తమ తమ ప్రజలకు కల్పించునటుల ప్రభుత్వమువారు జాగీరుదారులను సంస్థానాధీశులను నిర్బంధించవలయును.

7. పై పరిస్థితులుకూడ సర్వేఖాను ప్రాంతములందున్నందున పై సౌకర్యములన్నియు సర్వేఖాను ప్రజలకు కల్పించవలయునని మ. ఘ. వ. సర్వేఖాను ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

4. కొత్తలాపురం జాతరసందర్శనమున జరిగిన విషాద సంఘటన గురించి శ్రీ అగ్యశులువారు పర్యటనానంతరం చేసిన పత్రికా ప్రకటనను హృదయపరిచుచు, ఈ ప్రమాదమునకు సరియైన నిరాధారులైన వారికి ప్రభుత్వమువారు అవసరసహాయము చేయవలయునని కోరుచున్నారు. జనసమ్మేళనా స్థలము అందరు సరియైన ఆరోగ్యసౌకర్యములు కలిగించవలెననియు కోరుచున్నారు.

5. ఈ సంవత్సరము వివిధప్రదేశములందు కళ్లరా మెదలగు అంటువ్యాధులు ప్రబలుచున్నవి. ప్రభుత్వమువారు వీటి నివారణకై ఉపేక్షించక ముందుగనే తగిన ఏర్పాట్లు చేయవలయు నని ఈ సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

6 శ్రీ డి రామారెడ్డిగారు స్థాయిసంఘ సంయుక్త కార్యదర్శిగా నియమింపబడుటచే వారిస్థానే స్థాయిసంఘసభ్యులుగా శ్రీ చింతలపల్లి భీమనమంతరెడ్డిగారు (గడ్డం మల్లాయగూడెం) ఎన్నుకోబడినారు.

7. కృష్ణాజిల్లాబోర్డు పక్షమున స్థాయిసంఘ సభ్యులుగా నెన్నుకోబడిన శ్రీ ఆళ్వారుస్వామిగారు స్థాయిసంఘ ఆర్గనైజింగు సెక్రటరిగా నియమింపబడుటచే వీరిస్థానే శ్రీమతి ఎల్లాప్రగడ సీతాకుమారిగారు స్థాయిసంఘ సభ్యురాలుగా ఎన్నుకొనబడినది.

* * *

నిజాంరాష్ట్రాంధ్రమహాసభా కార్యకర్తల సమావేశము

నిజాంరాష్ట్రాంధ్ర మహాసభా ఇష్టాగోష్ఠి కార్యకర్తల సమావేశము వృష సం॥8 శ్రావణ శు 9 (26-10 50) శుక్రవారము ఉదయం గం. 9 ల నుండి రయితుపత్రికాకార్యాలయమందు జరిగెను. వివిధజిల్లాలనుండి మొత్తము 59 మంది కార్యకర్తలు పాల్గొనిరి. స్థాయిసంఘ కార్యదర్శులను శ్రీ బిక్కిపల్లి రామచంద్రరావుగారు సమావేశ సందర్భమును సభికుల కెఱుకపరిచిరి. తర్వాత కె. రావి నారాయణరెడ్డిగారు సమావేశప్రాముఖ్యమును తెల్పుచు, ఈ సమావేశమునకు వేరు విధముగా కారణములు కల్పించి ప్రజలలో లేవదీయబడిన ఆపోహలు నిరాధారము లని ఖండించిరి. ఈ ఇష్టాగోష్ఠి యనంతరము శ్రీ అధ్యక్షుల వారి ఖండనకు సంతృప్తి నొందిరి. తర్వాత చిలకూరు మహాభిళాషి ఆమోదించబడినవియనుమానవలి ఏయే సూత్రములు ఎట్లు ఆచరణకు తేబడవలెనో నిర్ణయింపబడెను. పిమ్మట జిల్లా, తాలూకా, పట్టి, గ్రామసంఘ నిర్వహణ విధానమునురించి చర్చజరిగెను. ఆంధ్రమహాసభా పక్షమున ప్రోత్సహించవలసిన పదుద్యమముల గురించి కొంతకాలము చర్చ జరిగిన అనంతరం భోజనార్థమై సమావేశము ఆపివేయబడెను.

రెండవ సమావేశము

తిరిగి మధ్యాహ్నము గం. 2-20 లకు ప్రారంభమైన మహాసభా పక్షమున రైతులకు చేయవలసిన సహాయము, చేయబడిన సహాయమునురించి, దానిలోని తత్వమునుగురించి దీర్ఘముగాచర్చలు జరిగెను. జమాబందీ ముతాఫాలలో కలుగుచున్న అనుభవములను, ఎదుర్కొనవలసివచ్చుచున్న సమస్యలను ఆయా జిల్లాలకు చెందిన కార్యకర్తలు నివేదించిరి. తర్వాత ఆర్గనైజర్ల అర్హతలు, అవసరశిక్షణ గురించియు చర్చలు జరిగెను. పిమ్మట తెలంగాణా కాలపరిస్థితులనురించియు, ఈ విషయములో మహాసభవారు చేయవలసిన కర్తవ్యమునురించి మిక్కిలిమంది సభ్యులు తమ అభిప్రాయములను ప్రకటించిరి. సాయంత్రం గం 6-0 లకు విజయవంతముగా యిష్టాగోష్ఠి సమావేశము ముగిసెను.

హార్పిక్ బాలుండు రంగులు మరియు సేమిలున్

39 సంవత్సరముల అనుభవ ఫలమేమనగా ఈ ఉన్నతమైన పాలిమార్ పెయింట్లు, హిందూదేశమున, హిందువులచే తయారు చేయబడినవి. అనేక విధమైన రంగులలో దొరకును. రంగుకార్డులు కావలసిన వారికి పంపబడును.

Shalimar

పెయింటు, కలరు & వార్నిషు కంపెని లిమిటెడు

పోస్టు బాక్సు 136, మదరాసు

ఏజంట్సు:

మెసర్స్. శ్రీపాద నరసింహరావు బ్రదర్స్, కాకినాడ, బెజవాడ, విశాఖపట్నము, అండ్ పాలకోల్

S.P.58

చేనేత పారిశ్రామికులదుస్థితి

చేనేత పారిశ్రామిక సంఘాధ్యక్షుని ప్రకటన

ఆదవాని, ఆగస్టు 2:—

ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామిక సంఘ అధ్యక్షులగు శ్రీ మాచాని సోమప్పగారిచే ఈ క్రింది ప్రకటనము గావించుచున్నారు.

ప్రస్తుతము నూలుధరలు విపరీతముగా పెరుగుటవల్లను, ఈ దత్తమండలములో వర్షము లేక ముంగారిపంటలు లేనందునను పట్టణములో గిరాకి బొత్తిగ లేనందున చేనేత పారిశ్రామికులు నిరుద్యోగులై, చాల హీనస్థితిలో నున్నారు. అనేకులకు ఒకపూటకూడ తిండిలేక చాల బాధపడుచున్నారు. ఒకటిన్నర నెలనుండి ప్రభుత్వమువారికి అనేక మారులు విన్నపములమీద విన్నపములు పంపుకున్నప్పటికి కూడ ఇదివరకు యేలాటి సర్వ పుచ్చుకొనపోవడము చాల శోచనీయముగ నున్నది. ఇప్పటికైన ప్రభుత్వము తగుచర్య పుచ్చుకొని బీద చేనేత పారిశ్రామికులను ఇట్టి కష్ట పరిస్థితినుండి తొలంగింప ప్రయత్నింపవలెను. (స్వ. వి)

కృష్ణాజిల్లా ఆయుర్వేదవైద్యమండలి తృతీయవార్షికసమావేశము

బెజవాడ, ఆగస్టు 2:—

31-7-41 తేదీ మధ్యాహ్నం బెజవాడలో కుమారమల్లభట్టారకీయంధు శ్రీమాన్ కవిరాజ ప్రతివాదిభయంకర కృష్ణమాచార్యులవారి అధ్యక్షతను వైసమావేశము జరిగెను.

మొదట సంఘకార్యదర్శిచే చదువబడిన గత సం॥రం నివేదికను ఆదాయవ్యయముల లెక్కలను సభవారు ఏకగ్రీవముగా ఆమోదించినారు. తరువాత యీక్రిందివారు నూతన సం॥కు కార్యనిర్వాహకులుగా ఎన్నుకొనబడిరి. 1. అధ్యక్షులు ముక్కామల వెంకటశాస్త్రిగారు, 2. ఉపాధ్యక్షులు నాగోతి వెంకన్నపాత్రుడుగారు, 3 ప్రధానకార్యదర్శి గోసెళ్ల వెంకటేశ్వర్లుగారు, 4. సహాయ కార్యదర్శి వుప్పలూరి మాధవరావుగారు 5. కోశాధిపతి ఏకాసాంబశివరావుగారు ఆంధ్రాయుర్వేదవైద్యమండలికి స్థాయిసంఘసభ్యులగ గోసెళ్ల వెంకటేశ్వర్లుగారు ఎన్నుకొనబడిరి. (బ. వి.)

శ్రీ పారుపూడి రామమోహనరావు సత్యాగ్రహము

అరెస్టుచేయలేదు

కాకినాడ, ఆగస్టు 4:—

6 మాసములు కారాగారమున నుండి గత సెల 5 వ తేదీని విడుదలయిన కాకినాడ నగర కాంగ్రెసు సంఘ కార్యదర్శియు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యుడును అగు శ్రీ పారుపూడి రామమోహనరావుగారు నేడు మశీను కెదురుగా బజారునందు సత్యాగ్రహము చేసిరి. అరెస్టుచేయలేదు. (స్వ. వి.)

నీటిపారుదల తగాదా

ఒకరు చనిపోవుట ఒకరికి గాయములు

బాపట్ల దగ్గర సంఘటనము

బాపట్ల, ఆగస్టు 4:—

బాపట్ల దగ్గరలో నున్న మూలపాలెం వాద పొలములలో మాగాణీ భూములకు నీటి పారుదల విషయములో తగాదాపడి రైతులలో రయితులు కలహించినందున కష్టుల వెంకటేశ్వర్లు అను రైతు కత్తితో పొడువబడి చనిపోయెను. ఈతగాదాలోనే శీలం యల్లమంది అనువానికి గాయములు తగిలి లోకల్ ఫండు ఆసుపత్రిలోనికి ఆడ్మిటుచేయబడెను. నేటి ఉదయము పంచాయతీ జరిగిన తరువాత శవము పోస్టుమార్టం పరీక్షచేయబడెను. పోలీసుసర్కిల్ యిన్‌స్పెక్టరు జనాబ్ ఖాదరు భాషా సాహెబుగారు కేసులో కూపీ తీయుచున్నారు.

శ్రీ॥ శే॥ పురాణం సూరిశాస్త్రిగారు

విలువగ్రంథముల సమర్పించుట

బందరు, ఆగస్టు 2:—

బందరు వాస్తవ్యులు శ్రీ॥ శే॥ లగు శ్రీ పురాణం సూరిశాస్త్రిగారి గ్రంథాలయములోని అమూల్యమగు అనేకగ్రంథములను శ్రీ శాస్త్రిగారు కోరినప్రకారము వారి సతీమణి బందరు హిందూకళాశాల నారి యుపన్యాసగార్థము - రి ద్వాదశ ఆహ్నికదినమందు ధర్మముచేసిరి. ఈ గ్రంథములు మహారు వెయ్యిరూపాయలు విలువగల్గియుండును. (స్వ. వి.)

సత్యాగ్రహుల విడుదల

ప్రొద్దుటూరు, ఆగస్టు 3:—

ఆలీపూరు జైలునుండి ఆగస్టు 1 వ తారీకున విడుదలయైన శ్రీ కె. బాలనారాయణరెడ్డిగారు (బి. ఎ. బి. యల్.) ను, శ్రీ పి. పార్థసారథిగారును నిన్నటిదిన మదయము యిచ్చటికి వచ్చియున్నారు. అదేతారీకు విడుదలయై, వెలూరు జెయిలునుండి శ్రీ యస్. సంపూపతి శాస్త్రులుగారు నిన్నటి యుదయ మిచ్చటికి వచ్చియున్నారు. (స్వ. వి.)

భీమవరం

ఆగస్టు 3:—జనవరిసెలలో సత్యాగ్రహం చేయగా అరెస్టుకాబడి శిక్షవిధించబడిన, పసుదపల్లి వాస్తవ్యులు శ్రీ సాగి నారాయణరాజు గారు వారి శిక్షాకాలానంతరం బళ్లారి, ఆలిపురం జైలునుండి విడుదలై యీనాడే భీమవరం చేరుకున్నారు. (స్వ. వి.)

బెజవాడ

ఆగస్టు 3:- ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ ఆడిటరు అగు రావూరు రంగారావుగారు వారి శిక్షాకాల అనంతరము ఆలీపూరు జైలునుండి విడుదలకాబడి బెజవాడ వచ్చిరి. స్టేషనువద్ద వారికి చాలా మంది స్వాగతమిచ్చిరి. (స్వ. వి.)

నరేంద్రమండలి

స్థాయిసంఘసభ

యుద్ధము, రాజకీయస్థితిగూర్చి విచారించుట

జాంసాహేబు ప్రసంగము

బొంబాయి, ఆగస్టు 4:—

నేడు, నరేంద్రమండలి స్థాయిసంఘ సభలో యుద్ధము, సంస్థానముల భద్రత, సంస్థానముల రాజకీయముల విషయమై విచారణ జరిగెను. నరేంద్రమండలి అధ్యక్షుడగు ఘనత వహించిన జామ్‌సాహెబుగారు సభలో నుపన్యసించుచు తానును, జోధపుర మహారాజుగారును విదేశములకు వెళ్లనున్నారని తెలిపెను. తమ్మనుగమింప చాలమంది నరేంద్రులు ఆతురత జూపుచుండిరని గూడ ఆయన చెప్పెను. ఇటీవల భోపాలు, భావల్‌పూరు నవాబులు ఈజిప్టు, ఇరాకులకు వెళ్లియుండిరని పాఠకులకు జ్ఞాపకముండును.

సభవారి ప్రకటన

సభాంతమున గావింపబడిన ప్రకటన యిట్లున్నది:—

నవనగర్ జాంసాహెబు అధ్యక్షులను జరిగిన నరేంద్రమండలి సభలో భోపాలు, డంగర్‌పూరు, జోధపురము, మండి,నరసింఘర్, పన్నా, రేవా, సచిన్, సాంగ్లీ, త్రిపురా, వంకనేరురాజు లుండిరి.

సంస్థానముల విశ్వాసమును, మిత్రత్వమును చూరగొనిన గౌ॥ సర్ ఫ్రాన్సిస్ వైలీగారు ట్రాన్సఫర్ చేయబడుటవలన క్రాన్‌డిపార్టుకు, సంస్థానములకు కలిగిన లోటు సభవారికి స్పష్టముగా కనబడెను.

దేశరక్షణ సంఘము

ప్రభుత్వమువారు నిర్మింప సంకల్పించుచున్న జాతీయ దేశరక్షక సంఘమునుగూర్చియు, సంస్థానముల సరిహద్దులలోను పయోగింపబడు సైన్యముల ఖర్చు విషయమై మంత్రుల ఉపసంఘమువారు గావించిన సలహాలను గూర్చియు, క్రేను పోలీసు ఫోర్సు శాసనమును గూర్చియు, విలువగల లోహములను కనిపెట్టువారికి, గనులు త్రవ్వుటకువారికి లైసెన్సు లిచ్చుటను గూర్చియు ఏకగ్రీవములను తీర్తానములు గావింపబడెను. ఎగుమతిసలహాసంఘములో సంస్థానప్రతినిధులుగా సర్ గోపాలస్వామి అయ్యంగారు, మీర్‌మక్బూల్ మహమ్మద్‌గారు ఎన్నుకొనబడిరి.

అధ్యక్షుని ప్రసంగము

మధ్యాహ్న సభలో అధ్యక్షుడగు నవనగరు మహారాజు గారు ప్రసంగించిరి. యుద్ధము విషయము, సంస్థానముల భద్రత, సంస్థానములకు సంబంధించిన రాజకీయ స్థితిగతుల విషయమై ఆయన దీర్ఘముగా ప్రస్తావించెను. ఆయన భావములు సభవారిచే నామోదింపబడెను. డిఫెన్సుకాన్సిలునుగూర్చియు, యుద్ధగతి విషయమై అప్పుడప్పుడు సంస్థానప్రతినిధులు భారత సర్వసేనానితో సంప్రదించుటనుగూర్చియు ఇటీవల తాను భారతప్రతినిధితో మాట్లాడినమాటలను అధ్యక్షుడు నరేంద్రుల కెరుకపరిచెను.

డిఫెన్సు కాన్సిలు సభ జరుగుటకు పూర్వము, సర్వసేనానితో మాట్లాడుటకు పూర్వము సంస్థానప్రతినిధులు యిష్టాగోష్ఠిగా సమాలోచనలు జరుపవలెనని సభలో నిర్ణయింపబడెను.

కేంద్ర శాసనసభలో సంస్థానముల విషయమై చర్చకువచ్చు శాసనాదికమును పరిశీలించుటకు ఒక ఉపసంఘ మేర్పరుపబడెను.

యుద్ధము

సంస్థానసైన్యములు యుద్ధములో చూపిన ధైర్యసాహసములు కొనియాడబడిన విషయమై ప్రస్తావించి జయము కలుగువరకు యుద్ధములతో డ్పడ సంస్థానాధిపతులు కృతనిశ్చయులైయున్నారని జాంసాహెబుగారు ప్రకటించిరి. వివిధ యుద్ధరంగములలో పోరుటకు సంస్థానాధిపతుల కొసంగబడినఅవకాశమును గూర్చి ఆయన ప్రస్తావించెను. భోపాలు, భావల్‌పూరు నవాబులు ఈజిప్టు, ఇరాను వెళ్లిన సంగతి ఆయన తెలిపి, తానును, జోధపుర మహారాజుడి విదేశములకు వెళ్లనుండిరనియు, చాల మంది నరేంద్రులు తమ్మను గమింప ఆతురతజూపుచుండిరనియు చెప్పెను. జయపూరు మహారాజు యిప్పుడు తన సైన్యసహితుడై యుద్ధము చేయుచున్నాడని ఆయన తెలిపెను.

ఇండియా దేశరక్షణ

భారత దేశమునకును, సామ్రాజ్యమునకును క్షేమము కలుగవలసిన చో, దేశరక్షణవిషయములలో భారతదేశమును సాధ్యమైనంతవరకు స్వయంపోషకమగు రాజ్యముగా చేయవలెనని దేశాభిమానులగు భారతీయులు కోరుచుండినకొద్దీ సంస్థానాధీశ్వరులకు గూడ అభిమతమని అధ్యక్షుడు ప్రకటించెను.

యుద్ధపరిశ్రమలు

యుద్ధపరిశ్రమల అభివృద్ధికై వివిధసంస్థానములవారును తలలుకలిపి పనిచేయుటకు తగురుచేయబడిన స్కీములో హైదరాబాదు, బరోడా, కాశ్మీరు, గ్వాలియరు, తిరువాన్‌కూరు, ఇందూరు మున్నగు సంస్థానములుచేర నంగీకరించెననియు, రాష్ట్రములలో నేర్పరుపబడు పరిశ్రమలకు యుద్ధానంతర మెట్టి రక్షణయొసంగబడునో అట్టి రక్షణే సంస్థానములలో నిప్పుడేర్పరుపబడు పరిశ్రమలకొసంగ ప్రభుత్వమువారంగీకరించిరనియు అధ్యక్షుడు ప్రకటించెను.

సంస్థానములు : ఎమెరీ ప్రకటన

'పెద్ద రాజకీయపార్టీలు ఒడంబడికకు వచ్చుటచాలదు. భారతజాతీయజీవనములో ప్రాధాన్యము వహించినవారు అనగా రాజకీయ, మత, వైజ్ఞానికసంస్థలు మాత్రమేగాక, సైనికక, పరిపాలనావిభాగములు, బ్రిటిషు ఇండియాలోని రాష్ట్రములు, సంస్థానములు అని అర్థము" అని కామన్సుసభలో ఎమెరీగారు చెప్పినమాటలను సభవారిపక్షమున అధ్యక్షుడు సంతోషముతో నంగీకరించెను. భారతదేశమునకు ఒక్క బ్రిటిషుపార్లమెంటరీ పద్ధతిమాత్రమే సరిపోవునని తలపనవసరములేదు. బ్రిటిషు రాజ్యాంగవిధానమును మక్కికి మక్కిగా అనుకరింపరాదు. అమెరికాకు అమెరికాదేశ రాజ్యాంగవిధానము, ఇతర దేశములకు యితర రాజ్యాంగ విధానములు లాభదాయకమయ్యెను. భారతదేశస్థితిగతులను బాగుగా విచారించి, మనకే రాజ్యాంగ విధానములాభకరముగా నుండునో అట్టి విధానమునే యేర్పరుపవలెను. సైనారటీలకు తగిన రక్షణ నుండవలెను. సంస్థానాధిపతుల హక్కులు, సంఘములు గారంటీ చేయబడవలెను. క్రొత్తరకపు రాజ్యాంగవిధానము నేర్పరుపవలసివచ్చినను ఉద్దేశ్యముతో ఈ సమస్యలను నిరాదరణతో జూడరాదు. ఈ భావములను ధైర్యముగా ప్రకటించినందులకు ఇండియామంత్రి, ఇండియాప్రధానన్యాయమూర్తి దేశభక్తులకర్హులైనందువందనీయులు అని ఆయన చెప్పెను.

సంస్థానములపరిపాలనము న్యాయశాస్త్రసిద్ధాంతములపైన ఆధారపడియుండె ననిఆయన చెప్పెను. మరియు, ప్రజలకు క్షేమకరమును, అభివృద్ధి దాయకము నగు రాజ్యాంగసంస్కరణములుగూడ సంస్థానములలో ప్రవేశపెట్టబడెను. సమయమువచ్చినప్పుడు భారతదేశక్రమాభివృద్ధికి సంస్థానములుగూడ తగినరీతిగా తోడ్పడుటకు వెనుకంజవేయవు, అని జాంనగర్ మహారాజుగారు చెప్పిరి. (అ. ప్రె.)

తివాచీపరిశ్రమ

బందరులో తివాచీలప్రదర్శనం

(స్వకీయవిలేఖిరి)

బందరు, ఆగస్టు 2:—

బందరు జాతీయకళాశాలలో తయారగు తివాచీలప్రదర్శనము నిన్న సాయంకాలము కళాశాల ఆవరణలో జరిగెను. ఈ ప్రదర్శనమును కృష్ణాజిల్లా కలెక్టరుగారైన రావు బహద్దూర్ డి. మహాతిగారు ప్రారంభించిరి. ఈప్రదర్శనమునకు జిల్లాపోలీసు సూపరింటెండెంటు, జిల్లా డాక్టరు, సబుజడ్జీ, ఇన్‌కంటాక్సుఆఫీసరు, మునిసిపల్ వైస్‌చైర్మన్, కమీషనరుగార్లు పురప్రముఖులు అనేకమంది విచ్చేసిరి. కలెక్టరుగారిని పుష్పమాలాలంకృతునిజేసి నతర్వాత ఫోటోతీయబడెను. ప్రదర్శనములో ముఖ్యముగా ఆకర్షించిన తివాచీ శ్రీ జిడ్డు సుందరామయ్యగారిచే తయారుచేయబడి 81 చదరపు గజముల విస్తీర్ణము కల్గియుండెను. ఇది 30 అడుగులు వెడల్పుగల వారిస్వంతమగ్గమున తయారుకావబడినది పదరుమగ్గము కళాశాలలోనేయున్నది. ఇది పెద్దమగ్గము. యీ ప్రాంతములలో ఇట్టిది యెచ్చటను లేదని తెలియుచున్నది. కలెక్టరుగారు తివాచీలపరిశ్రమ గురించి విచారించగా కళాశాలలోనే పక్కాలంగులను తయారు చేయుచున్నారనియు, విదేశీరంగులను వాడరనియు తెలియజేయబడెను.

తరువాతమ్మకలెక్టరుగారు పార్టీకళాశాలలోని తివాచీ, కాగితము, ఇంజనీరింగు పరిశ్రమల చూచిరి. కళాశాలకమిటీకార్యదర్శిగారైన శ్రీ చిట్టా సుందరరామయ్య పంతులుగారు వివిధ పరిశ్రమల గురించియు, ఖద్దరు పరిశ్రమ గురించియు విపులముగా చెప్పి, ప్రభుత్వమువారు వార్ధా విద్యావిధానమునకు కావలసిన ఉపాధ్యాయుల శైక్షణిమును సెంటరును రికగ్నైజుచేసి, గ్రాంటులను యిచ్చి జాతీయసంస్థకు ఆదరణ జూపుచున్నందులకు కళాశాలవారి కృతజ్ఞతను తెలియజేసిరి.

పిమ్మట శ్రీ జిడ్డు సుందరామయ్యగారు ఆఫీసర్లకు పురప్రముఖులకు అల్పాహారవిందొసగిరి. తివాచీ పరిశ్రమయు, కళాశాలవారిచే తయారు చేయబడిన వివిధరకముల కాగితములు కూడ సభికులమెప్పు నడసెను.

భారతదేశ భవిష్యత్తు

సంస్థానముల ప్రాముఖ్యం

సంస్థానములు అంగీకరించినగాని అభివృద్ధి జరుగరాదు

సర్ అక్బర్ హైదరీ ప్రసంగము

బొంబాయి, ఆగస్టు 4:—

నరేంద్రమండలి అధ్యక్షుడగు జామ్‌సాహెబు మహారాజుగారు సర్ అక్బర్ హైదరీగారిని ప్రశంసించుచు గావించిన ఉపన్యాసమునకు సర్ అక్బర్ ఈక్రింది విధముగా ప్రత్యుత్తరమొసంగెను:—

గవర్నరు జనరలు కార్యవర్గములో నేను హైదరాబాదు సంస్థాన ప్రతినిధిగా నియమింపబడలేదనియు, వ్యక్తిపరముగా నియమింపబడితిననియు మీరు చెప్పిన మాట నిజము. రాజప్రతినిధి కార్యవర్గ విస్తరణ సూచన మొదట గావింపబడినప్పుడు, ప్రస్తుత రాజ్యాంగ విధానము ననుసరించి పదరు కార్యవర్గము ఒక్క బ్రిటిషు ఇండియాకు సంబంధించినదనియు, దానిలో సంస్థానములకు ప్రాతినిధ్యముండరాదనియు హైదరాబాదు పక్షమున నేను చెప్పియుండిన విషయము జాంసాహెబుగారికి తెలిసియేయున్నది. దేశరక్షణసంఘములో సంస్థానములకు ప్రాతినిధ్య ముండవలెననియు, ఇట్టి ప్రాతినిధ్యమువలన సంస్థానములకు, బ్రిటిషు ఇండియాకు సన్నిహితత్వ మేర్పడుననియు నేను చెప్పితిని. ఈవిషయమై జాంసాహెబు స్పష్టముగా చెప్పినందుకు కృతజ్ఞుడను. కొత్త ఉద్యోగములో నేను క్రొత్తబాధ్యతలను నిర్వర్తింపవలసి యుండుటచే ముందు సంస్థానములు చేయవలసిన విషయమై యెక్కువగా చెప్పను.

సంప్రదింపులు, సమాలోచనలు

ఐనను యిదివరలో సంస్థానములవారు చేయుచుండిన సంప్రదింపులు, సమాలోచనల విషయమై కొంత చెప్పగలను. కొన్నాళ్లనుండియు చిన్న పెద్ద నిధేదములు లేకుండ సంస్థానములు సంప్రదింపులు, సమాలోచనలు జరుపుచుండెను. ఆ సభలలో కలిగిన అనుభవము రాజప్రతినిధి కార్యవర్గసభలో నాకు సహాయకరముగా నుండునని నిశ్చయము.

ఇండియా భవిష్యత్తు: సంస్థానములు

భారతజాతీయ జీవనములో చేరియున్న ప్రధానవర్గములనగా ఒక్క రాజకీయపార్టీలుమాత్రమే కాదనియు, సంస్థానములుగూడ ననియు నిటీవల పార్లమెంటులో ఎమెరీగారు చెప్పినమాటలు మనకు చాల సంతసము కలిగించుచున్నవి. జరుగుచున్న వివాదములలో సంస్థానముల ప్రాధాన్యము, ఉనికి పైతము గురువబడుచున్నది. ఈ కారణముచేత, భావి భారత రాజ్యాంగవిధాన నిర్మాణమునందు భారత సంస్థానముల అంగీకారమవసరమని ఎమెరీగారు చెప్పినమాటలు సంతోషము కలిగించుచున్నది. మనము ప్రయత్నములు చేసియుండుటచేత, మీతో డ్పాటుపొందిన మీ మంత్రులసంఘమువారు బాగుగా ప్రయత్నములు గావించియుండుటచేత భావిభారతరాజ్యాంగ విధాన నిర్మాణమున సంస్థానముల ఆమోదము, అంగీకారము అవసరమను విషయము మరల యిప్పుడు స్పష్టముగ, నిర్ద్వంద్వముగా ధ్రువపరుపబడినది. ఈమంత్రుల సంఘమునకు అధ్యక్షుడనై యుండిన నాకు మట్టల్‌మహమ్మడ్ క్రిందనున్న కార్యాలయము, హైదరాబాదులో నవాబాలీయార్ జంగ్‌బహద్దూర్‌గారి క్రిందనున్న కార్యాలయము బాగుగా తోడ్పడినందుకు నేను యింకను మూలకముగా కృతజ్ఞత తెలుపుచున్నాను.

భవిష్యత్ రాజ్యాంగచర్చలకు సమయము వచ్చినప్పుడు భారతదేశాభివృద్ధికి సంస్థానములు తగినట్లుగా తోడ్పడునని నేను నమ్ముచున్నాను. మనందరి మాతయను భారతదేశమునకు సంస్థానాధిపతులు భక్తితో సేవచేసిరనుట నిశ్చయము.

మిమ్ములను వదలివెళ్లుటకు చాల చింతబడుచున్నది. ఐనను, యిన్నాళ్లనుండియు మనము కలిసి పనిచేసితిమను సంతృప్తి, మీరు నన్ను ఆశీర్వదించి పంపుచున్నారను భావము నాకుకలదు. నేను హైదరాబాదు సంస్థానములో 38 సంవత్సరములు సేవచేసితిని. నిజాము నాపై నమ్మకముంచి సంస్థానములలోగల ఉద్యోగములన్నిటిలోను పెద్ద ఉద్యోగమిచ్చెను. అచ్చట గూడ విశ్వాసముతో, భక్తితో, నాశక్తి కొలది సేవచేసితినను సంతృప్తి నాకు కలదు. నేను మరుంచుటకు పూర్వము మంత్రుల సంఘాధ్యక్షుడుగానుండు సర్ వి. టి. కృష్ణమాచారిగారిని నేను హృదయపూర్వకముగా నాహ్వానించుచున్నాను. ఆచారిగారి అనుభవము, వివేచనాశక్తి, సరసత్వము, నైపుణ్యము మీసేవయందు వినియోగపడును.

జామ్‌సాహెబు ప్రశంస

సంస్థానములలో హైదరాబాదుయొక్క ప్రాముఖ్యము, సంస్థానాధిపతులకు సర్ అక్బర్ హైదరీగారు చేసినసేవ జాంసాహెబుగారుగడించిరి. నరేంద్రమండలికి అన్ని విధముల తోడ్పడుటకు నిజాము ప్రభువు గత మాసమునసే వాగ్దానము చేసియుండెనని చెప్పి మరియు నిట్లనెను:—

మీరు గవర్నరు జనరలు కార్యవర్గమునకు అలంకారభూతులే. కాని మీరు మీ వ్యక్తిపరముగా తత్సంఘములోనికి నియమింపబడితిరి. సంస్థానముల పక్షమునగాదు. ఈ విషయమును నేను స్పష్టము చేయవలసియున్నది.

సంస్థానములపరిపాలన

సంస్థానములయందలి పరిపాలనము యిదివరకు కంటె చాల అభివృద్ధియయ్యెనను విషయము మనకువలెనే సర్ అక్బర్‌హైదరీగారికిగూడ సంతసముకలిగించును. సంస్థానములలో న్యాయశాస్త్రసిద్ధాంత పరిపాలన జరుగుచున్నది. అదిగాక ప్రజాక్షేమకరమగు పనులు, సంస్కరణములుగూడ ప్రవేశపెట్టబడినవి. మరియు దేశస్థితులకుతగిన క్రమరాజ్యాంగాభివృద్ధిని కలిగింపసంస్థానాధిపతులు కృతనిశ్చయులైయున్నారు. మరియు యుద్ధములో విజయముకలుగుటకై తమసర్వస్వము నర్పింపదలచియున్నారు. విధిలేక, సర్ అక్బర్‌గారు మంత్రుల సంఘాధ్యక్షతను విరమించుచున్నారు. ఆయన స్థానము సర్ వి. వి. కృష్ణమాచారిగారికి సంక్రమించుచుండుట సంతృప్తికలుగజేయుచున్నది. 'వి' ఆకారమునసేర్పరుపబడిన ఈ బల్లమనకు జయము కలుగునని సూచించుచున్నది. భారతదేశముగూడ 'వి' ఆకారమునసే యున్నది. త్వరలో విజయము మనకే కలుగునాక యని కోరుచున్నాను"

బికనీరు మహారాజుగారి తంతి

సర్ అక్బర్ హైదరీ గౌరవార్థమై జరుగుచున్న విందుకు తాను రాజాలనియు, విందు జయప్రదముగా జరుగునాకయని బికనీరు మహారాజు తంతివార్త నొసంగిరి. (అ. ప్రె.)

పూర్ణస్వరాజ్యం యేర్పడితీరాలని గాంధిమహాత్ముడు తెలుపుట

లుకుపత్రికాధిపతితో తాను మాటలాడలేదనుట

వార్ధా, ఆగస్టు 4:—

"ఇండియాలో పూర్ణస్వరాజ్యం యేర్పడితేగాని కాంగ్రెసువారికి సంతృప్తికలుగదు. లుకు అనే పేరుగల అమెరికాదేశపు పత్రిక సంపాదకునితో నేను మాట్లాడానని పత్రికలలో ప్రకటించబడెను. ఇది పట్టి అబద్ధం. నేనిదివరకే పత్రిక పేరుకూడా వినలేదు." అని గాంధిమహాత్ముడు చెప్పాడు.

డా॥ రవీంద్రనాథగారికి కొద్దిగా జ్వరము వచ్చుట

కలకత్తా, ఆగస్టు 5:—

"నిన్న మధ్యాహ్నం రవీంద్రనాథుగారికి కొద్దిగాజ్వరం తగిలింది. అందువల్ల వారు నిన్న ఖులాసాగా వుండలేదు. నిన్న రాత్రి కొద్దిగ నిద్రపట్టింది. నేడు ఉదయమున స్థితి కూడా నిన్నటివలెనే వుంది" అని యీవాళ పొద్దున్న కలకత్తాలో రవీంద్రనాథుగారి ఇంటివద్ద తెలిసింది. (అ. ప్రె.)

డా॥ రవీంద్రనాథుగారిస్థితి ఆందోళనకరంగా వుండట

కలకత్తా, ఆగస్టు 5:—

డాక్టరు రవీంద్రనాథుగారిస్థితి ఆందోళనకరంగావుంది. ఈవాళ సుసంగం యేమీ కలుగలేదు. అని యీవాళ డాక్టరులు ప్రకటించారు. (అ. ప్రె.)

ఏడుగురు రాజకీయఖైదీలను వదలుట

కాశీ, ఆగస్టు 4:—

శిక్షాకాలం పూర్తికాకుండానే నిన్న కాశీ సెంట్రలు జయిలునుంచి ఏడుగురు సత్యాగ్రహ ఖయిదీలను వదిలేశారు. (అ. ప్రె)

కాశీ, ఆగస్టు 4:—

కాశీలో అమలకుచందుగారు పూర్తిగా శిక్ష ననుభవించినందున నిన్న వీరిని కాశీ జయిలునుంచి వదిలేశారు. (అ. ప్రె)

ఒక ప్లీడరుకు శిక్ష

మూల్తాను, ఆగస్టు 4:—

మూల్తానులో న్యాయవాదిగా వున్న ఘనశ్యామదాసగారు 30-7-41 వ తేదీని బహిరంగసభలో సత్యాగ్రహ కేకలు వేసినందువ యీ వాళ్ల దాసగారికి ఒకరోజు విడిఖయిదు వేయబడెను. (అ. ప్రె)

భద్రతయే నిశ్చయులకు జయమును చేకూర్చును



ఇండియానా పోలిస్ (యు.ఎస్.ఎ.)లో జరుగు 500 మైళ్ళ మోటారు పందెములో 22 ఏండ్లుగా పందెమును గెలిచిన ప్రతి కారుకు ఫయర్‌స్టోన్ టయర్లు అమర్చబడి యుండెను. పరుగిడిన సరాసరి వేగము 1920 సం॥లో ఘంటకు 88 మైళ్ళుండి 1938 సం॥లో 117 మైళ్ళవరకు హెచ్చినది. అయినప్పటికి కారును నడుపు నతనికి ఎట్టి అపాయము గలుగకుండెను. ఛాంపియన్ టయర్లు బిగించిన కారుయొక్క డ్రైవర్లు ఇతరులవలె అపాయమునకు లోనుగారు. కారు వేగమును హెచ్చించుటకు వీరి అనుకూలమునకు తగినట్లు ఈ క్రింద కనుబరచిన భాగముల సమర్థతను వృద్ధిపరచబడినది. 4 చక్రములబ్రేకులు, డ్రైవింగ్ అద్దము, క్షేమకరమైన గ్లాసు, స్ట్రీమ్ లైనింగ్, తేలికయైన పిస్టన్, మరియు ఫయర్‌స్టోన్ "డిలక్స్ ఛాంపియన్" టయర్లు.



సర్ గ్రిప్ ట్రెడ్

క్రొత్త ఫయర్‌స్టోన్ ఛాంపియన్ టయర్లు గట్టిగా, లోయగా నుండి చక్కటి 6 భాగములుగా చేయబడినది. 12 అంగుళాలు 3456 కు పైగా కోణములుగలవు, ఇందువల్ల రోడ్డును గట్టిగా పట్టుకొనును. నీటివాలులో జారదు. బ్రేకువేసిన తక్షణమే కారు ఆగిపోవును.

సేఫ్టిలాక్ ట్రాడు

ప్రతియొక్క ట్రాడులోని నార, ఒక్కటి ప్రతియొక్క ట్రాడు ఫయర్‌స్టోన్ వారినే ప్రత్యేకముగా తయారు చేయబడిన అంటులో రాసగా నూనె పెట్టబడినది. అందువల్ల టయర్లు త్వరగా చనిపోవు. కాలాలకు ఉపయోగపడును.

SERVE INDIA BUY DEFENCE SAVINGS CERTIFICATE

ఫయర్‌స్టోన్ "డిలక్స్ ఛాంపియన్" టయర్లు.

Firestone TYRES

ఫయర్‌స్టోన్ టయర్లు ఒక్కరూపాయిలో ఎక్కువ మైళ్లు పోవును

FIRESTONE TYRE & RUBBER CO., OF INDIA, LTD., HEAD OFFICE & FACTORY: BOMBAY.
District Offices: Bangalore, Bombay, Calcutta, Calicut, Colombo, Delhi, Karachi, Lahore, Madras, Rangoon.

F. 1565

మదరాసు కార్పొరేషను

మలబారు సహాయానికి రూ. 5000

ప్రభుత్వమువారు నిరాకరించినందుకు జబాబు

మదరాసు, ఆగస్టు 5:—

మదరాసు కార్పొరేషను సాధారణ సమావేశము నిన్న సాయంకాలం జి. జానకిరామశెట్టిగారి అధ్యక్షతను జరిగినపుడు మలబారు తుపాను సహాయంకొరకు రూ 5000 యివ్వవలెనని అదివరకు గావించిన తీర్మానము ఖాయపరచబడెను.

నాటుపిల్లారుకోవిల వీధియందు (జార్జిటవును) బాల బాలికల పాఠశాలకు రూ 36,000 ఖర్చుతో భవనం కట్టుటనుగూర్చి తరువాత చర్చింపబడెను. ఆ భవనము గలచోట ప్రాతయిండ్లవారు కోర్టులో దావాచేసినందున వారికి నష్టపరిహారంగా రూ 5136-10-8 ఒసంగబడెనని కమీషనరు తెలిపెను. ఈ విషయం న్యాయస్థానికి విద్యాస్థాయిసంఘంవారి నిర్ణయమునకు విడచిపెట్టవలెనని ఎం. దామోదరనాయుడుగారు ప్రతిపాదించిరి.

కాంగ్రెసుపార్టీ సభ్యులు ప్రతికూలంగా మాట్లాడి, ఆప్రాంతం నివాసులు పెద్దులలో పాఠశాల యుండుటవలన చాల అవస్థపడుచున్నారనియు, నష్టపరిహారంకూడ చెల్లించినందున ఆలస్యంచేయక భవనం కట్టించవలెననియు కోరిరి.

మలబారుకి సహాయం

మలబారు వరదలసహాయమునకు రూ 5000 యివ్వవలెనని యిదివరకు గావించిన తీర్మానమును పునరుద్ధరించుచు ఎన్. గోపాలమీననుగారు ప్రతిపాదించిరి.

ఈ తీర్మానము యిదివరకు జూలై 21 వ తేదీన గావించబడెను. దానిపై ప్రభుత్వంవారు మలబారు సహాయం బాధ్యతయంతయు తామే వహించుచున్నారు కనుక కార్పొరేషను సహాయంచేయవలసిన అవసరముండదనియు, కార్పొరేషనువారి తీర్మానం రద్దు చేసుకోడం మంచిదనియు సూచించిరి. తుపాను వలన జరిగిన నష్టమునకు ఎంత సహాయంచేసినా చాలదనియు, రూ 5000 యిస్తే కార్పొరేషనుకి గొప్ప నష్టం కలుగదనియు గోపాల మీననుగారనిరి.

కార్పొరేషనువారిని అవమానించుటకే ప్రభుత్వమువారు యీ సూచన చేసియుందురని ఎం. ఎస్. సుబ్రహ్మణ్యంగారనిరి. తామే అంత సహాయం చేయగలమనికి ప్రభుత్వంవారనుట భావ్యంకాదని టి. జి. లక్ష్మణస్వామిగారనిరి.

ఈ సభవారు ఏకగ్రీవంగా గావించిన మలబారు సహాయంతీర్మానమునే ప్రభుత్వంవారు నిరాకరించి రూ 5000 యివ్వరాదన్నారు. కాని కొద్దిమందిమాత్రంఆమోదించి కాంగ్రెసుపార్టీవారు నిరాకరించి వెడలిపోయిన యుద్ధనిధి చందా రూ 10000 మాత్రం వెంటనే యిచ్చివేసిరని ఎం. రాధాకృష్ణపిళ్లైగారనిరి.

తీర్మానము అంగీకరించబడెను.

స్పెంసరుకంపెనీవద్దనున్న నీటిఫౌంటెను మహమ్మదను కాలేజీకి పంపవలెనని కార్పొరేషనువారు తీర్మానించిరి.

మారెట్టులన్నీ మునిసిపలు కార్పొరేషనువారు తీసుకొనుటకై ప్రభుత్వంవారు లోరూపునందు విడుదలై, భారతదేవితోబాటు మరో ఆరుపత్రికలు తెప్పించు చుండవలెనని తీర్మానించబడెను.

మలబారుకి సహాయం

మలబారు వరదలసహాయమునకు రూ 5000 యివ్వవలెనని యిదివరకు గావించిన తీర్మానమును పునరుద్ధరించుచు ఎన్. గోపాలమీననుగారు ప్రతిపాదించిరి.

ఈ తీర్మానము యిదివరకు జూలై 21 వ తేదీన గావించబడెను. దానిపై ప్రభుత్వంవారు మలబారు సహాయం బాధ్యతయంతయు తామే వహించుచున్నారు కనుక కార్పొరేషను సహాయంచేయవలసిన అవసరముండదనియు, కార్పొరేషనువారి తీర్మానం రద్దు చేసుకోడం మంచిదనియు సూచించిరి. తుపాను వలన జరిగిన నష్టమునకు ఎంత సహాయంచేసినా చాలదనియు, రూ 5000 యిస్తే కార్పొరేషనుకి గొప్ప నష్టం కలుగదనియు గోపాల మీననుగారనిరి.

కార్పొరేషనువారిని అవమానించుటకే ప్రభుత్వమువారు యీ సూచన చేసియుందురని ఎం. ఎస్. సుబ్రహ్మణ్యంగారనిరి. తామే అంత సహాయం చేయగలమనికి ప్రభుత్వంవారనుట భావ్యంకాదని టి. జి. లక్ష్మణస్వామిగారనిరి.

ఈ సభవారు ఏకగ్రీవంగా గావించిన మలబారు సహాయంతీర్మానమునే ప్రభుత్వంవారు నిరాకరించి రూ 5000 యివ్వరాదన్నారు. కాని కొద్దిమందిమాత్రంఆమోదించి కాంగ్రెసుపార్టీవారు నిరాకరించి వెడలిపోయిన యుద్ధనిధి చందా రూ 10000 మాత్రం వెంటనే యిచ్చివేసిరని ఎం. రాధాకృష్ణపిళ్లైగారనిరి.

తీర్మానము అంగీకరించబడెను.

స్పెంసరుకంపెనీవద్దనున్న నీటిఫౌంటెను మహమ్మదను కాలేజీకి పంపవలెనని కార్పొరేషనువారు తీర్మానించిరి.

మారెట్టులన్నీ మునిసిపలు కార్పొరేషనువారు తీసుకొనుటకై ప్రభుత్వంవారు లో

గడ రూ 8 లక్షలు ఋణమొసంగియుండిరి కాని అది జరుగనందున అందులో 3 లక్షరాజా సర్ రామస్వామి మొదలియారు ఆస్పత్రి అభివృద్ధికి వినియోగింప కార్పొరేషనువారు తీర్మానించగ, ప్రభుత్వంవారంగీకరించక, ఋణం వాపసుచేయమని కోరిరి. ఆవిషయం ప్రభుత్వంవారు తిరిగి ఆలోచించవలెనని కోరుచు యిప్పుడు తీర్మానించిరి.

మెరినాపద్ద గుహామార్గం

తిరువళిక్కేణి పైక్రాఫ్టురోడునందు సముద్రతీరానికి పోవుటకు రోడు దిగువనుండి గుహామార్గం ఒకటి కట్టుటకు రూ 16200 ఖర్చు సభవారంగీకరించిరి. పైరు ఇంజను కొనుటకు రూ 23,00 యివవరకు ఆమోదింపబడియున్నది యుద్ధంవలన ఇపుడు క్రొత్త ఇంజను దొరకదు. కావున, అందులోనుండి యీ బాటకు వినియోగింపబడును.

వేపేరిలో కేశవపిళ్లైహాల్కు అభివృద్ధికి రూ 5,000 మేయరు దుస్తులకు రూ 320 అంగీకరించబడెను.

మరికొన్ని సామాన్యవిషయములు చర్చించిన పిమ్మట సభ ముగిసెను.

ఇంగ్లాండు ఆగ్నేయ కోస్తాలో బాంబులు

ఒక శత్రుబాంబరు కూల్చబడెను

లండను, ఆగస్టు 3:—

ఇవాళమధ్యాహ్నం ఆగ్నేయ కోస్తాలో ఒకచోట ఒకజర్మనువిమానము బాంబులు వేసినది. కొంతసేపట్లో, స్వల్పజనహానికలిగింది అనివిమానమంత్రిత్వప్రకటన తెలుపుచున్నది.

ఆదివారంమధ్యాహ్నం ఛానెలులో ఒక శత్రుబాంబరు కూల్చబడినదని ఆ ప్రకటన తెలిపినది.

గంటల పంచాంగం

శ్రీ వృష సం॥ శ్రావణ శు॥ చతుర్దశి
1941 సం॥ ఆగస్టు 6 బుధవారం
బు॥ చ ప 12 9 ఉ సా ప 3-41 వర్జ్య
రా 7-41 మొ 9-16 కు.
శు॥ పూర్ణిమ ఆగస్టు 7 గురువారం
సు॥ సా ప 10-59 శ్ర ప 3-20 వర్జ్యం
రా 7-25 మొ 9-1 కు.

ఆంధ్రపత్రిక

1941 సం॥ ఆగస్టు 5 తేది
మంగళవారము

హిందూ ధర్మశాస్త్రము

హిందూధర్మశాస్త్రము శ్రుతి, స్మృతి, సదాచారములపై నాధారపడి కాలానుసరణముగ వ్యాఖ్యాతల మేధాసంపత్తిచే ధర్మమునకు భంగము గలుగకుండ అనుసరింపబడుచుండెను. వ్యాఖ్యాతలలో విజ్ఞానేశ్వరుడు, జీమూతవాహనుడు పేరు గాంచిరి. మనుస్మృతి ప్రసిద్ధిగాంచినది. నేడు అట్టి స్మృతికర్తలు గాని వ్యాఖ్యాతలుగాని లేనికారణముచేత న్యాయస్థానములును, శాసనసభలును హిందూధర్మమునకు భంగము గలుగకుండ దేశకాలపరిస్థితులనుబట్టి వ్యాఖ్యానములజేయుచు నిర్ణయముల జేయుచుండెను. కాని న్యాయస్థాన నిర్ణయములు సర్వత్ర ఒకవిధముగ నుండుటలేదు. శాసనములన్ననో అసమగ్రముగ నున్నవి. కొన్నిసందర్భములలో ధర్మము యుక్తముగ జరుగుచుండుట లేదు. ఈ పరిస్థితిలో భారత ప్రభుత్వ నిర్ణయముప్రకారము హిందూస్త్రీలవారసత్వపు చట్టముల గురించి పర్యాలోచించి నివేదించుటకు నియమింపబడిన రావు కమిటీవారు హిందూ ధర్మశాస్త్రము నంతను నొక శాసనముగ జేసినయెడల యుక్తముగ నుండునను నభిప్రాయమును దెల్పిరి. ఈ ప్రయత్నము లెంతవరకు నీయాశయమును సఫలపరుచునో చూడవలసి యున్నది. ఇది దుస్తరకార్య మనుమాట మాత్రము నిజము.

అయినను ప్రభుత్వమువారిందు కంగీకరించుటయు, ప్రజాభిప్రాయమును ఇందు కనుకూలముగ నుండుటయు నీ కమిటీ నిర్ణయమునకు దోడ్పడెను. అప్పుడే వారసత్వమునకు సంబంధించిన భాగమును గురించి యీ కమిటీవారు పరామర్శ జేసినట్లు ప్రకటింపబడినది. దీనిని నాలుగువిభాగముల జేసి పురుషవారసత్వ భాగమును ప్రతిరాష్ట్రమునందును 25 మంది సుప్రసిద్ధ న్యాయవాదులకు బంపినట్లు దెలియుచున్నది. ఈ కమిటీవారసత్వధర్మము నంతను యేడు సూత్రములుగా విభజించెను. వానిని న్యాయస్థానము లింతవరకు అనుసరించుటలో సరియైనస్థితము లెటులు వచ్చెనో, రానపుడు హిందూధర్మశాస్త్రగ్రంథ రచయితలు యెటుల ఆనిర్ణయములను ఖండించిరో దెలుసుకొని ఆ సూత్రప్రాముఖ్యమును వారు స్థిరపరచుచున్నారు. మితాక్షరి న్యాయము ప్రకారము స్త్రీ వారసత్వమును, దాయభాగధర్మము ప్రకారము స్త్రీ, పురుషవారసత్వమును, స్త్రీధనవారసత్వమును మిగిలిన మూడు అంశములనైయున్నవి. వీటియన్నిటిమీదను నిర్దుష్టమగు శాసనము యేర్పడవలెనన్న న్యాయశాస్త్ర ప్రముఖులందరి తోడ్పాటును గావలసియున్నది.

ఇంతవరకు ఆచరణయందున్న శాసనములును, తీర్పులును హిందూధర్మశాస్త్రగ్రంథములనే అనుసరించుచున్నను, కొన్నిసందర్భములలో అనిశ్చితమునను, కొన్నింట అసంతృప్తికరముగను నున్నందువలన యిపుడు చేయు శాసనమునందు మార్పులు చేయవలసిన యవసరము గలదు. ముఖ్యముగ స్త్రీలు పురుషులతో బాటు సమానస్వత్వములను గోరుచు జేయుచున్న ఆందోళనము గమనింపదగియున్నది. అది యెంతవరకు సాధ్యమో నిర్ణయించుటలో పూర్వశాస్త్రములను ఆధారములుగ గొనవలెనా, ఆధునికసంస్కరణ భావముల నాధారముగ గొనవలెనా, రెంటికిని సమన్వయ మెట్లు అను నంశ మాలోచనీయ మగుచున్నది. వివాహ సంస్కారమును బట్టియు, స్త్రీ నడతనుబట్టియు, ఆస్తి సంక్రమణమున హక్కులు భేదించుచున్నవి. పూర్వశాస్త్రములందు వివాహము, దత్తత, ఆస్తిసంక్రమణము చాలవరకు మతధర్మమును అనుసరించుచుండెను. ఇపుడు అంతయు కేవలము ఆర్థిక సమస్యగా పరిణమించినది. ఆ దృష్టితో హిందూ శాసననిర్మాణము జరిగినపుడే తృప్తికరముగ నుండగలదు. పురుషులలో గూడ పుట్టుగ్రుడ్డివారైనను, మూగి చెవుడుగలవారైనను, కుదురనిరోగములుగలవారైనను బెంగాలులో ఆస్తిసంక్రమణము హక్కు లేనివారగుచున్నారు. ఆధునిక శాస్త్రాభివృద్ధితో నెట్టిరోగములును కుదురుటయు, పుట్టంధులకును, మూగి చెవిటివారికిని విద్యావిజ్ఞానము లలవడుటయు జూచుచుండగా వారికి ఆర్థిక స్వత్వములేల లభింపరాదను సమస్యముఖ్యముగ నాలోచింపదగినదే యగును. భర్త యుండగా వ్యభిచరించినస్త్రీ భర్త ఆస్తియందు హక్కును గోల్పోవుచుండ భర్తయనంతరము దుర్వృత్తిలో నున్నను భర్త ఆస్తియందు హక్కు పోవుటలేదు. కుమారైకు ఆస్తి సంక్రమణస్వత్వము లందునుయెన్నోలోపములు గలవు. స్త్రీలకు కొన్నిపరిస్థితులలో ఆస్తి యందు జీవితకాలపు హక్కు మాత్రమే యెందు కుండవలెనో యోచింపదగియున్నది.

ఈయంశము లన్నియును అనేకము ఆలోచించి సమగ్రమగు హిందూశాసనము జేయుటకు చాలకాలము పట్టవచ్చును. శాసనసభలందు అంగీకరింపబడుటకును వ్యవధికావలెను. ఈ పరిస్థితిలో నీమధ్య ఫెడరలు కోర్టు తీర్పువలన రాష్ట్రములందు వ్యవసాయిక భూములపై హిందూ వితంతువులకు పోయినహక్కును గలుగజేయుచు శాసనము జేయవలసిన యవసరము గలదు. ఈ కమిటీవారు చెప్పినటుల ఆ హక్కులు 1937 చట్టము ప్రకారము యేర్పడినందువలన అప్పటి నుండియు గల్గునట్లే శాసనమునందుండవలెను. అందుకు కేంద్రప్రభుత్వము సవరణ బిల్లులనుపాదించవచ్చును. రాష్ట్రము లా శాసనములనే మరల జేయవచ్చును. లేదా రాష్ట్రములే అట్టి శాసనములను జేయవచ్చును. ఏదైనను ఆలస్యము లేకుండ యీ శాసనములు జరుగవలెను.

భారతరాజ్యాంగము: సంస్థానములు

పూనాయం దటీవల సప్రూగారి అధ్యక్షతను సమావేశమైన మితవాదనాయకులు, భారతరాజ్యాంగ ప్రణాళికను సిద్ధమొనర్చుటకు ప్రయత్నింపవలెనని తీర్మానించుట, చాలమందికి విస్మయము గల్గించెను. బ్రిటిషు ప్రభుత్వమువారు భారత జాతీయాశయము లసంతృప్తిపరచుటకు భారతీయులలో నేకీభావము లేకపోవుటొక్కటే కారణమనియు, తమకు గావలసిన రాజ్యాంగమును గురించి భారతరాజకీయపక్షులలో ఏకీభావము కుదిరిన మరుక్షణముననే బ్రిటిషువారు భారతదేశమునకు స్వపరిపాలన నొసగి తాము విరమించుకొందురనియు, అమాయకమగు విశ్వాసమే అట్టితీర్మానమునకు కారణమైయుండవలెను. కాని, గతవారము, భారతమంత్రి పార్లమెంటునందు గావించిన ప్రసంగమువలన నాయభిప్రాయము లెంత నిరాధారములైనవో దెలిసికొనియుందురు. బ్రిటిషు ఇండియాయందలి ప్రధాన రాజకీయపక్షములకు రాజ్యాంగమును గురించి ఏకీభావము కుదిరిన చాలదనియు, భారతదేశమునందలి రాజకీయపక్షములును, కులమత సంస్థలును మాత్రమేగాక, వేర్వేరు రాష్ట్రములును, సంస్థానములును గూడ, ఆమోదించి యుండవలెననియు అమెరికా ప్రసంగమున హెచ్చరించి యుండిరి. ప్రజానాయకులు ప్రయత్నించినను, భారతప్రభుత్వ రాజకీయశాఖాధికారుల చేతులలో కీలుబొమ్మ లగు సంస్థానాధీశులను కలపి కట్టుకొని రాగల్గుట మాత్రము వారి కసాధ్యమగు కార్యము.

నిన్న సంస్థానాధీశుల స్థాయిసంఘసమావేశమున కధ్యక్షత వహించుచు, నవానగరు మహారాజుగారు, అమెరికాను భారతరాజ్యాంగమునకు సంస్థానాధీశుల అంగీకారమునుగూడ పొందవలెనను విషయమును జ్ఞప్తిపరచినందుకు సంతసమును ప్రకటించిరి. సంస్థానములందిపుడు అమలునందున్న ప్రజాసేవాపరాయణమగు పరిపాలనావిధానమును గాంచి గర్వింపదగునని రి. సంస్థానములు గావించుకొనియున్న యొడంబడికలను వాగ్దానములను మన్నించునట్టి ఫెడరలు రాజ్యాంగమునుగాని, "కాన్‌ఫెడరేషను" సూచనలగాని ఆలోచించుటకు తమ కాక్షేపణ యుండదనిరి. దీనినిబట్టి సంస్థానాధీశులు తమకు ప్రస్తుతమున్నవనిదెలుపు హక్కులనుఅధికారములను ఏమాత్రమును వదలుకొనుట కిష్టపడరని దెలియవచ్చును. అందుకు విరుద్ధమగు రాజ్యాంగమును బ్రిటిషు ఇండియాయం దమలులోనికి వచ్చుటకు సంస్థానాధీశుల అంగీకారము నందజాలదు సంస్థానాధీశుల అంగీకారము జడయలేదను కారణముచే—అమెరికారి ప్రకటన ప్రకారము,—బ్రిటిషు ఇండియా ప్రజలు నిర్ణయించుకొను రాజ్యాంగమును అమలుజరుపవలసిన బాధ్యత బ్రిటిషుప్రభుత్వమునకుతప్పిపోవును.

కాని అమెరికారును, నవానగరు మహారాజుగారును, దెచ్చిపెట్టుచున్న ఈ సమస్యకును, ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనకును దొట్టి సంబంధమును లేదు. తమ కుచితమని దోచిన రాజ్యాంగమును నిర్ణయించుకొనుటకు సంపూర్ణ మగు అధికారము భారతీయ ప్రజాబాహుళ్యమునకేయుండవలెనని మాత్రము కాంగ్రెసువారుగోరుచున్నారు. కాని ఆహక్కును భారతీయులకు బ్రిటిషు ప్రభుత్వమువారు విడువనంతవరకు, రాజ్యాంగప్రణాళికల నిర్ణయించుటకు పరుగులెత్తుట నిరర్థకము. సంస్థానాధీశులు, తమ స్వాతహక్కులకంటె నిజముగ దేశము నెక్కువగ ప్రేమించుచున్నయెడల చిలుకపలుకులువలె అమెరికా ప్రసంగముల నుచ్చరించుటకంటె - భారతీయుల స్వాతంత్ర్యమును బ్రిటిషు ప్రభుత్వమువారిచే నంగీకరింపజేయుటకు ప్రయత్నించుట భావ్యము.

"మీ కిష్టమే నా" అని మాటమాత్రం అడుగరాదా?

ప్రజాస్వామ్యరక్షణ – స్వాతంత్ర్యము

అమెరికారి ప్రసంగమువై ఆచార్య కృపలానీ విమర్శ

వార్ధాగంజి, ఆగస్టు 4:—

ఆచార్య జే. బి. కృపలానీ అమెరికారి ప్రసంగంమీద యీ క్రిందివిధంగా అభిప్రాయాన్ని ప్రకటించిరి:—

అమెరికారు మళ్లీ మాట్లాడిరి. ఆయన చెప్పిందే చెపితేనైనా నమ్ముతారేమో అని అనుకొనియుండవచ్చు. ఆయన దృష్టిలో ఇంగ్లాండు అమెరికాల నుంచుకొని యే మాట్లాడుచున్నాడు. ఆయనప్రసంగాల మీద యీ దేశంలో యెటువంటి అభిప్రాయం కలిగెందో, వాటి నేమాత్రమైనా లక్ష్యం చేసినట్లయితే యెంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని ఆయన తెలుసుకొనివుండును. ఆయన భారతదేశ రాజకీయ భావవ్యభివృద్ధినిగురించి చెప్పిన మాటలన్నీ యీ దేశంలో యెవరున్ను నమ్మరు. ఆ ఉపన్యాసం మంచి తెలివైన, దూరదృష్టి లేనిదైహార్టు ఇంపీరియలిస్టుచే తయారుచేయబడ్డది. ఈ యుద్ధంలో సాంఘికంగాగాని రాజకీయముగాగాని ప్రపంచంలో యేవిధమైనమార్పు రాదని, యథాప్రకారంగానే అన్నీ జరుగుతుంటవని, ప్రపంచ విస్తీర్ణంలో నాల్గోవంతు, జనసంఖ్యలో నాల్గోవంతున్న ఈ దేశం బ్రిటిషు ఇంపీరియలిస్టు విధానం కిందనే ఉంటుందని, యిదివరకువలెనే బ్రిటను సముద్రాధిపత్యం గల్గి ఉంటుందని, దీని కంతకు యే కొలది కుటుంబములో ఆధిపత్యం కలిగి ఉంటవని నమ్మినవానిచే యీ ఉపన్యాసం తయారు చేయబడినది. మంచూరియాను అమాంతంగా మింగివేసిన జపాను దుష్టత్వాన్ని సమర్థించి నవారింతకన్న నేమి చేయగలరు? దానినే ఖండించినయెడల బ్రిటను ఇండియామీదను ఈజిప్టుమీదను పాలనాధికారము గల్గియుండుట సాధ్యముగాదు. బ్రిటిషు ప్రధానియు తమ అభిప్రాయములకు సంప్రదాయములకు అనుకూలముగనే తగిన భారతమంత్రిని వరించెను. అందుచేతనే ఆయన మాట్లాడకుండ సర్వమును అమెరికారికే వదలివేయుట సహజముగగూడ ఉన్నది. అమెరికారును ఆయనకు పూర్వమున్నవారు అమెరికా ఐర్లాండుల విషయమున నెటుల సంచరించిరో అట్లే సమర్థతతో సంచరించుచున్నారు.

అమెరికారు జిన్నాగారివలెనే ఇండియా ప్రజాస్వామ్యప్రభుత్వమునకు దగినపరిస్థితులు లేవని నమ్మెయెడల, ప్రస్తుత మీయుద్ధం ప్రజాస్వామ్యవిజయమునకే చేయుచున్నయెడల, ఈదేశమునకు బిరోపాసంరంభములో యేమాత్రమును జోక్యము లేదు. ఏప్రభుత్వమైనను ప్రజాస్వామ్యముగా కున్న స్వపరిపాలన ముండజాలదు. అపుడు స్వదేశీ నియంతృత్వమో, విదేశ నియంతృత్వమో అనవలసియుండును. భారత రాజకీయపక్షములలో విభేదము లున్నకారణముచేత విదేశీయులైన్య మాక్రమించి దేశీయ నియంతృత్వము నుండనీయరు. విదేశీ నియంతృత్వమే యెప్పుడును ఉండును. ఇట్టి పరిస్థితిలో భారతదేశరక్షణ మనగా యీ నియంతృత్వ రక్షణమే. అందుచేతనే ఇండియా డిఫెన్సు చట్టముక్రింద భారతదేశభక్తులను కారాగారములకు బంపుచుండిరి. వారలకు భారతదేశరక్షణము ఇష్టముగాకపోలేదు. కాని యీదేశములో శాశ్వతముగా అమెరికారుంచగోరిన విదేశనియంతృత్వమును రక్షించుటమాత్రము వారి కిష్టము కాదు.

పాపము, అమెరికారు గాంధిమహాత్ముని మూలముగా యీ పత్పురుషులను జెయిలులో బెట్టకతప్పినది గాదనుచున్నారు. బ్రిటిషువారు యీ దేశంలోని 48 కోట్ల జనం భవిష్యత్తువిషయంలో వారి యిష్టప్రకారం చేయనిస్తూ మాట్లాడకుండా ఉన్నయెడల వారినావిధంగా జెయిలుకు పంపియుండెడివారుగారు. అమెరికారు తమ దేశము చావుబ్రతుకులకోసం యుద్ధం చేస్తున్నప్పుడు భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని యెట్లీయగలరు?! బ్రిటను ఆత్మరక్షణకోసం భారతదేశాన్నే నిర్దాక్షిణ్యంగా త్యాగం చేయవచ్చు! ఇదంతయును గూడా మాటమాత్రం మీకు యిష్టమున్నదా అని అడగకుండానే! (అ. ప్రె.)

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

"భారతప్రజలు రొట్టెఅడిగితే బ్రిటిషు ప్రభుత్వంవారు మట్టిబెడ్డ యిచ్చారు. రాజప్రతినిధి కార్యనిర్వాహకసభావిస్తరణ కేవలం కండ్లనీళ్లు తుడవటం లాంటిది. బ్రిటిషువా రెన్నటికి తమ చేతుల్లోనుంచి అధికారం వదలరు. డిఫెన్సు, ఆర్థికశాఖలను భారతీయులపరం చేయకుండా వుండటమే ఇందుకు నిదర్శనం. ఏయేశాఖలు తమవశం చేయబోతారో ముందుగా తెలుసుకోకుండా మన దేశస్థులు అవమానకరమైన ఈ పదవులను అంగీకరించడం శోచనీయం.

* * *

ఇలాంటి అభిప్రాయం దేశంలో చాలామంది వెల్లడించారు. ఇతరు లెంతమంది ఈ అభిప్రాయం ప్రకటించినా అందులో ఆశ్చర్యంలేదు. కాని పై మాటలన్నది సాక్షాత్తూ పెరియార్ శ్రీ యి. వి. రామస్వామి నాయకరు. 'ఆత్మగౌరవ' మహోద్యమాచార్యుడు. అనవరత ద్రవిడస్థాన్ మహామంత్ర పఠనాధురీణుడు. పాకిస్థాన సంకల్పస్థాపకుడు శ్రీ జిన్నాసాహేబుగారి అనుంగుసెచ్చెలి. మేరుపర్వత దక్షిణ దిగ్భాగంలో బ్రిటిషు సర్కారుకు అండగా నిలిచివుండే జస్టిసు పక్షానికి మేటిమగడు. మరీమరీ మన రామస్వామి నాయికర్‌గారి నోట వెలువడిన మాటలే యివి!"

* * *

జస్టిసుపక్షంలో విచిత్రమైన ఈమార్పు ఎప్పుడు కలిగిందో తెలియదు. లేక నాయకుడు వెల్లడించినభావాలు అసలు జస్టిసు పక్షంయొక్క అభిప్రాయానికి భిన్నంగా వుండవొచ్చా? జస్టిసుపక్షానికి పట్టుకొమ్మల్లాంటి భద్రపు పెద్దమనుష్యులు డిఫెన్సు కాన్సిల్లో సభ్యులుగా వున్నారే! జస్టిసుపక్షమూలస్తంభాల్లో ఒకరైన సర్. ఏ. రామస్వామి ముదలియార్‌గారిప్పటికీ రాజప్రతినిధి కార్యనిర్వాహకవర్గంలో వారేనే! జస్టిసుపక్షానికి మాజీనాయకులైన సర్. మహమ్మద్ ఉస్మాన్, సర్. కూర్మారెడ్డిగార్లు రాజప్రతినిధి చర్యను అభినందిస్తూనే వున్నారే! ఇంతలో జస్టిసుపక్షనాయకుడు ఈ అభిప్రాయం వెల్లడించడం ఆశ్చర్యంగాలేదూ?

* * *

తొంభైముదిరి తేళ్ళపూసరవిల్లి అవుతుంది. పూసరవిల్లి అడుగడుక్కూ రంగులు మారుస్తుంది. రామస్వామినాయకరుగారు మళ్లీ రంగు మార్చుటం లేదుగదా! ఎందువల్ల కలిగిందీనిర్వేదం? ఏకారణంచాత జనించిందీ యాకస్మిక పరిణామం? కొత్తగా సృష్టించిన రాజప్రతినిధి కార్యనిర్వాహక సభ్యత్వపుపదవి వొక్కటికూడా జస్టిసుపక్షయోధులకు కట్టిబెట్టలేదనా? జిన్నాసాహేబుగారి బెదిరింపులను లిసిలిత్‌గా ప్రభువు నిర్లక్ష్యంచేశాడనా? అమెరికారి హెచ్చరికవల్ల పాకిస్థానానికే పరాగతులు లేకుండాపోయినవే ద్రవిడస్థానం ఏదారిపట్టుతుందో అనా?

* * *

ఎందుకైనా గాని పెరియార్‌లో కలిగిన మార్పు పెద్ద మార్పే. అంతేకాదు. పూనాలో జరిగిన ఏపక్షానికీ చెందని (స్వయం) నాయకులసభా నిర్ణయాలతో తాము సంపూర్ణంగా ఏకీభవిస్తున్నామన్నారు రామస్వామినాయకరుగారు. ఇదే జస్టిసుపక్షంయొక్క అభిప్రాయ మేనా? ఐతే ఇందుకు సర్ మహమ్మద్ ఉస్మాన్, సర్ ముత్తయ్యచెట్టి, సర్ కూర్మారెడ్డిగార్లేమంటారు? బొబ్బిలి, వెంకటగిరి రాజాగార్లు పూనాసభకు హాజరైనారు. కాబట్టి జస్టిసుపక్షంలోనే ఈమార్పు కలిగిందా అని అనిపిస్తూంది. ఐతే మరి రాజప్రతినిధి చర్యకు అసమ్మతిని ప్రకటించినవారు డిఫెన్సు కౌన్సిల్లో సభ్యత్వాలెట్లా ఆమోదించారు? అసమ్మతి మాటల్లోనే గాని చేతల్లో కాదా?

* * *

రాజప్రతినిధితో మీరేమి సంభాషించారని పత్రికా విలేఖరి అడిగితే రాచకీయులు మేమేమీ మాట్లాడలేదన్నారు రామస్వామి నాయకర్‌గారు. భేష్! రాచకీయులు లేకపోతే రాజప్రతినిధితో జస్టిసుపక్ష నాయకుడు మాటాడవలసిందీ, మాటాడగోరిందీ చదరంగాన్ని గురించా, చామగడ్డమూరను గురించా? తొమ్మిదుడు సంఘసేవ చేయబోతున్నామనీ, జస్టిసుపక్షాన్ని పునర్నిర్మాణం చెయ్యబోతున్నామనీ రామస్వామినాయకర్‌గారు ఉపసంహార పూర్వకంగా చెప్పారు. అంటే రాచకీయులు వదులుకున్నమనా? జస్టిసుపక్షాన్ని రాచకీయులతో సంబంధం లేకుండా కేవల సాంఘికోద్యమంగా సృష్టించబోతున్నారనా? పెరియార్‌గారి విషయాలను గురించి స్పష్టంగా ప్రకటిస్తే బాగుండేది కదూ?

* * *

ఆడ్వయిజరుల హయాంలో స్థానిక స్వపరిపాలన ఎంత హాస్యాస్పదంగా తయారైందో తెలుసు కోవాలి అంటే మలబారు తుపాను నిధినిమిత్తం నిన్నటిదినం చెన్నపురి కార్పొరేషనుసభలో జరిగిన చర్చను తిలకిస్తేచాలు. మలబారులో ఇటీవల సంభవించిన తుపానువల్ల వేలకొలది ప్రజలకు అపరిమితమైన నష్టం వాటిల్లింది. భూతదయా చోదితులు కార్పొరేషనువారు నిరాధారులైన ప్రజల సహాయార్థం ఐదువేల రూపాయల విరాళం యివ్వటానికి తీర్మానించారు. కాని ప్రభుత్వంవారు కావలసిన సహాయమంతా తామే చేస్తున్నాం కాబట్టి కార్పొరేషను వారి తీర్మానాన్ని రద్దుచేసుకోవలసిందిగా కోరారు.

* * *

ప్రభుత్వం వారిచ్చిన లక్షరూపాయిలూ ప్రజలకు కలిగిన నష్టంలో ఎన్నోవంతో లేదు. ప్రభుత్వం చాలినంత సహాయము చేయనప్పుడు స్థానికసంస్థలు ఆపన్నులకు తోడ్పడటం తప్పా? చేయవలసిందంతా ప్రభుత్వమే చేసేట్టయితే, యుద్ధనిధికిగాను కార్పొరేషను పదివేల రూపాయలు యివ్వటంమాత్రం ఒప్పు ఎలా ఔతుంది? తప్పుగాని, ఒప్పుగాని కార్పొరేషను సభవారు యోచించి చేసిన తీర్మానాన్ని రద్దుచేసుకోమనటం స్థానిక స్వపరిపాలనా సూత్రాన్ని కాలరాయటం కాదా? ప్రజాప్రతినిధుల ఆశ్రాయాలను తిరస్కరించి తమ ఆజ్ఞలను శిరసావహించ మనడం కాదా? కార్పొరేషను సభవారు తమ నెనుకటి తీర్మానాన్నే పునః బలపరిచి ఆత్మగౌరవం నిలపబెట్టుకున్నందుకు వారిని అభినందిస్తున్నాం.

* * *

రాజప్రతినిధి నూతన కార్యనిర్వాహక సభ సెప్టెంబరు ఆఖరు వారంలో జరుగుతుందనీ, యీ లోపుగా డా॥ రాఘవేంద్రరావు, సర్ ఫిరోజ్ ఖాన్ నూన్‌గార్లు ఇంగ్లండునుంచి మిలిటరీవిమానంలో ఇండియాకు యెగిరి వస్తారనీ, స్థూలంగా ఎవరికాఖాలు వారికి ప్రత్యేకించబడినవా, సూక్ష్మవిభాగం జరగవలసే వున్నదనీ సిమ్లా విలేఖరులు పత్రికలకు వర్తమానాలంపుతున్నారు.

* * *

నూతనసభ్యుల నియామకం దేశంలో ఎంతటి వుత్సాహాన్ని కలిగించిందో సభాసమావేశం కూడా అంతకుమించిన ఆశను పురికొల్పలేదు. అయితే ఈ నూతన కార్యనిర్వాహక సభ్యులు తాము ప్రజలపక్షం వారమేనని రుజువు చేసుకోటానికి చేయవలసిన ప్రధానకార్యాల్లో ప్రస్తుతం యేడురాష్ట్రాల్లో వుండే ఈ నిరంకుశ పరిపాలనా విధానాన్ని రద్దుచేయటం, రాచకీయు ఖైదీలందరినీ విడుదలచేయటం. ఇతమర్థమైనా చేయలేకపోతే రాజప్రతినిధి కార్యనిర్వాహక సభ్యులు ఆ పన్నెండుమంది వొకటే, పన్నెండు పన్నెండయినా వొకటే. సంఖ్యాభేదం తప్ప గుణభేదం వుండదు.

ఛానెలు, ఫ్రెంచికోస్తాలపై దాడులు

ఆదివారం నడిరాత్రి కేలె, బలోనులో పేలుళ్లు

లండను, ఆగస్టు 4:—

నిన్న (ఆదివారం) బ్రిటిషువిమానములు దండన విహారములలో నాలుగుజర్మనువిమానములు కూల్చబడినవి.

లండను, ఆగస్టు 3:—

బ్రిటిషు విమానమంత్రివర్గంవారిట్లు ప్రకటించిరి:—

"ఇవాళ బ్రిటిషు పోరాట విమానములు ఛానెలు, ఉత్తర ఫ్రాన్సుపై అనేక దండన విహారములు జరిపినవి. శత్రు గస్తీనావలు, నేలమీది విమానములు, సైనికులు, శతఘ్నిస్థానములు, ఒక విమానాశ్రయముపై ఫిరంగులు, మరఫిరంగులు చాలా తక్కువ యెత్తునుండి ప్రయోగింపబడినవి. నాలుగు శత్రు పోరాట విమానములు కూల్చబడినవి. మన విమాన మొకటి కనబడుటలేదు."

ఆదివారం నడిరాత్రిదాడి

లండను, ఆగస్టు 4:—

ఛానెలుఅవల ఫ్రెంచిభాగమున స్థావరములపై నడిరాత్రిని బ్రిటిషువిమానదాడి జరిగినట్లున్నది. ఆదివారం నడిరాత్రికి కొంచెముందుగా ఫ్రెంచికోస్తాప్రాంతమున సముద్రమీద బ్రిటిషువిమానములు జ్యోతులను వేసినవి. కొన్ని నిమిషాలలో మెరుపువలె కాంతి, చేలుళ్ళచెలరుతు కేలెవైపునుండి కనిపించినది. తర్వాత, దాడి బలోనువైపునకు కోస్తాపొడుగున వ్యాపించినట్లున్నది. పేలుళ్ళమోతకు కెంటుకోస్తా అనేకమార్లు గడగడలాడినది. దానినిబట్టి బరువుబాంబులు వేయబడినట్లు తోచుచున్నది.

శత్రుప్రాంతాలపై బ్రిటిషు విమానదాడి

పారిశ్రామికకేంద్రాలపై విశేషంగా జెబ్బతీయుట

లండన్, ఆగస్టు 4:—

అనానుకూల వాతావరణ మున్నప్పటికిని బ్రిటిషువిమానాలు నిన్నరాత్రి హాలోవరు, ఫ్రాంక్‌ఫోర్టు ఆన్‌మెయిన్ ప్రాంతాలలోగల పారిశ్రామికకేంద్రాలమీదను, రైలుమార్గాలమీదను దెబ్బతీసెను. కలేలోని నౌకానిర్మాణకేంద్రాలు కూడా బాంబుచేయబడెను. బ్రిటిషువిమాన మొకటి కనపడలేదని విమానశాఖప్రకటన దెలుపుతున్నది.

పశ్చిమ జర్మనీప్రాంతాలను బాంబుచేయుట

ఆర్. ఏ. యఫ్. బాంబర్లు ఆదివారం రాత్రి పశ్చిమజర్మనీలో రూహ్, బెల్జియం పారిశ్రామికకేంద్రాలమీద తీవ్రంగా బాంబుచేసినవి. ఈరాత్రి నాలుగు, మరిరెండు ఇంజనుల విమానాలు అనేకం బ్లిట్సుపై కొన్ని అతిబరువైన బ్రిటిషుబాంబులు పడవేస్తూ ప్రచండంగా దెబ్బతీసెను.

జూలై 28 తేదిని శత్రువిమానాలనష్టం

జూలై 28 వ తేదిని సిసిలీ శత్రువిమానాశ్రయాలమీద భీషణముగా దెబ్బతీసిన బ్రిటిషు విమానాలందు బోస్టైటర్సు అనే కొత్తరకం ఉపయోగింపబడ్డవని యిపుడు తెలుపబడుచున్నది. ఆదాడులలో భూమిమీదనుండిన శత్రువిమానాలు 30 లేక 40 వరకు పూర్తిగా నాశమయ్యెను. ఇంకా అనేక విమానాలకు కొద్దిపాటినష్టం కలిగెను.

ఆర్. ఏ. యఫ్. దాడులను ఇటలీప్రభుత్వం ఒప్పుకొనుట

రోము, ఆగస్టు 4:—

ఆర్. ఏ. యఫ్. విమానాలు ఇటాలియను ప్రాంతాలను కాంటానియా, సిసిలీ, రెగ్గియో, కాలాబ్రియాలమీద మరఫిరంగులు, ప్రేల్చినట్లు సోమవారం ఇటాలియను అధికార ప్రకటన దెలుపుతున్నది. ఒక ఇటాలియను జలాంతర్గామి స్థావరానికి తిరిగిరాలేదు.

బెంగాజీమీద దాడి

కైరో, ఆగస్టు 4:—

ఆర్. ఏ. యఫ్. దక్షిణాఫ్రికా పోరాట విమానాలు శత్రుఆక్రమింప ప్రదేశాలమీద దెబ్బతీయటానికి వెడలెనని మధ్యప్రాచ్య ఆర్. ఏ. యఫ్. ప్రధానకార్యాలయం ప్రకటన దెలిపినది. శనివారంరాత్రి అనేక ఆర్. ఏ. యఫ్. బాంబర్లు బెంగాజీహార్బరును తీవ్రంగా ముట్టడించెను. అనేకస్థలాల్లో మంటలు కలగ జేయడమేగాక నొక శత్రు విమాన ఘ్నశతఘ్నుల స్థావరముపై దెబ్బ తీయబడెను. ఈ విమానాలలో నొకటి డెర్కా విమానాశ్రయ మందలి విమానఘ్నశతఘ్నిమీదను, శోధన జ్యోతిమీదను తీక్షణంగా దాడి గావించెను.

రెసియోలో ఇటాలియను పోరాట విమానాల మీద దెబ్బ తీయబడెను. ఇటాలియను విమానాలు చాలా నాశమైనవి. వాటి తునకలు ఆకాశమున ఎగురుట కూడా కానవచ్చెను. ఆర్. ఏ. యఫ్. విమానాలన్ని సురక్షితంగా సావరం చేరెను.

అమెరికాలో 32 కోట్లు 60 లక్షలడాలర్ల పన్నుబిల్లు

ప్రతినిధుల సభ ఆమోదించుట

వాషింగ్టన్, ఆగస్టు 4:—

అమెరికాలో 32 కోట్లు 60 లక్షల డాలర్లు పన్ను బిల్లును సోమవారంనాడు ప్రతినిధులసభ ఆమోదించి సెనేటుకు పంపెను. సర్టాక్సు 5 నుండి 75 % వరకు ఆదాయములమీద విధింపబడును. ఆదాయపుపన్నుతోబాటు యీపన్ను విధింపబడును. ప్రైవేటు మోటారుబండ్లు, విమానాలు, పడవలమీద 5 డాలర్లపన్ను విధింపబడును. ఎక్సైజు పన్ను హెచ్చింపబడును. ఉన్నీ, నగలు, పరిమళవస్తువులమీద అమ్మకంపన్ను 10% విధింపబడును.

మాంటినీగ్రోలో తిరుగుబాటు

జర్మనుల ఆందోళన

జూరిచ్, ఆగస్టు 5:—

మాంటినీగ్రోలో తీవ్రమగు తిరుగుబాటు ప్రారంభమగుట బర్లిన్‌లో అధికారులను ఆందోళనకలిగిస్తున్నదని న్యూయార్కు టైమ్సు బర్లిన్ విలేఖరి దెలుపుచున్నాడు. అక్కడి ఇటాలియనులేన దానిని అణచివేయగలదని ఎంచబడినను జర్మనులకు ఆదుర్దామాత్రం లేకపోలేదని తెలుపబడెను.

ఖెల్మ్, స్మాలెంస్కు, బ్యేలయా-జెర్కావురంగాల్లో భీకరయుద్ధం

స్మాలెంస్కు తూర్పున రష్యనుసేనను నాశనంచేసినామని జర్మను ప్రకటన

మాస్కోనుండి అబలులను ఖాళీచేయుట ప్రారంభమైనది

ఉత్తరధ్రువప్రాంతమునైన బ్రిటిషు దండయాత్ర జరుగవచ్చును

ఫాసిజం - కమ్యూనిజం యుద్ధంగురించి మసులోని వీరాలాపము

లండను, ఆగస్టు 5:—

సోవియటు ప్రకటన ఇట్లు తెలుపుచున్నది:—

"ఆగస్టు 4 సోమవారమునాడు, ఖెల్మ్, స్మాలెంస్కు, బ్యేలయా-జెర్కావు పైపుల భయంకరమైన పోరాటం జరుగుచుండెను. మెట్టసేనలకు సోవియటు విమానదళము సహాయపడుచు, శత్రుయంత్ర, మోటారుసైన్యములు, పదాతిదళములు, శతఘ్నిదళములపై చెబ్బతీసెను."

"ఆగస్టు 3 ఆదివారంనాడు శత్రువిమానాశ్రయములలో జర్మను విమానములు నాశన మొనర్చబడినవి. మాకు ఆరు విమానాలు నష్టమైనవి."

"ఆదివారం-సోమవారంరాత్రి మాస్కోపై జర్మను విమానదాడిలో రెండు జర్మను విమానములు కూల్చబడినవి. మావిమానములేవీ నష్టపడలేదు."

మాస్కో, ఆగస్టు 5:—

మరియొక ప్రకటనలో ఇట్లు తెలుపబడెను:—

జర్మను విమానములు అనేకసంఘములుగా ఆగస్టు 4-5 రాత్రి మాస్కోపై దాడిజరుపయత్నించినవి. ఒకటి రెండు విమానములు మాత్రమే లోపలికి చొరగలిగినవి. తక్కిన వాటిని సోవియటు రాత్రించరవిమానములు, విమానఘ్న శతఘ్నులు చెదరగొట్టినవి. శత్రువు పడవేసిన చిచ్చుబాంబులను వెంటనే నిరపాయకర మొనర్చివేసిరి. మాస్కో నగరంలో మంటలేమీ బయలుదేరలేదు. నష్టమేమీ కలుగలేదు. ఒక జర్మనువిమానము కూల్చబడెను. సోవియటు విమానదళమునకు నష్టమేమీ కలుగలేదు."

దక్షిణమున యుక్రేనులోను, ఉత్తరమున ఎస్తోనియాలోను పెద్దయుద్ధము జరుగుచున్నట్లు ఉభయపక్ష ప్రకటనలు సూచిస్తున్నవి.

ఉత్తరరంగము

పేపస్ సరస్సుకు తూర్పునుండి లెనిన్‌గ్రాడు చేరడానికి ఉత్తరమున జర్మనులు యత్నిస్తున్నారు. సోర్టావాలాదగ్గర పెద్దయుద్ధం జరుగుచున్నది.

ఖెల్మ్, స్మాలెంస్కు - బ్యేలయా - జెర్కావువైపుల భీకరసమరము జరుగుచున్నదని కడపటి సోవియటు ప్రకటన తెలుపుచున్నది.

మధ్యరంగము

స్మాలెంస్కు, తూర్పున చుట్టివేయబడియుండిన పెద్ద రష్యనుసేన ఇప్పుడు పూర్తిగా రూపుమాపబడినది, తక్కినసైన్యము ఇంటికి పంపివేయబడు స్థితిలోనున్నదని జర్మను ప్రకటన తెలుపుచున్నది.

మాస్కోరంగము

ఆదివారంరాత్రి మాస్కోలోని ప్రజాసౌకర్య యంత్రస్థావరములపైన ఆయుధ కర్మాగారములపైన జర్మనుబాంబర్లు బాంబులు వేసినవనికూడ జర్మను ప్రకటన తెలుపుచున్నది. అనుదినము 18-20 రైళ్లు గాయపడిన సైనికులను తీసుకొని జర్మనీకి వచ్చుచున్నవి.

మాస్కోనుండి పనిచేయ శక్తిలేని పురుషులను, తల్లులను, పిల్లలను ఖాళీచేయుట ప్రారంభమైనది.

దక్షిణరంగము

యూక్రేనులో రష్యనుసేనలను చుట్టివేయడానికి జర్మనులు, హంగేరియనులు యత్నిస్తూ, ముఖ్యరైలుమార్గమును ఛేదించినారు.

ఒక బ్లాక్‌వర్టు లీజను రష్యాకు బయలుదేరుచుండగ వీడ్కోలునిచ్చుచు, ఫాసిజమునకు, కమ్యూనిజము ఇరవైయేండ్లుగ సిద్ధమగుచున్న యుద్ధం జరుగుచున్నదని మసులోనీ చెప్పినాడు. ఒకవైపున రోము, బర్లిను, టోకియో, లెండ్రోవైపున లండను, వాషింగ్టను, మాస్కో చేరి యుద్ధమునుచేయుచున్నవని అతడు చెప్పెను.

ఫిన్లండు శత్రుదేశమని న్యూజిలాండుకూడా ప్రకటించెను.

ప్రతిపాలు సోవియటుతో యూనైటెడుస్టేట్సు వర్తకఒప్పందమును కొత్తగా చేసుకొనును. ఇప్పుడు ఆవిధంగా జరిగినప్పుడు ఆచరణీయమైన, సమస్త ఆర్థికసహాయమును రష్యాకుచేయుటకు యునైటెడుస్టేట్సు వాగ్దాన మిచ్చినది.

లండన్, ఆగస్టు 5:—

ఖెల్మ్, స్మాలెంస్కు, బ్యేలయా జెర్కావు పైపుల భీకరమైన యుద్ధం జరుగుచున్నదని సోవియటు ప్రకటన తెలుపుచున్నది.

సోమవారం మధ్యాహ్నం ప్రకటన

మాస్కో, ఆగస్టు 4:—

ఇవాళ మిట్టమధ్యాహ్నమప్పుడు వెలువడిన సోవియటుప్రకటన ఇట్లు తెలిపినది:-

"ఆగస్టు 3 రాత్రి స్మాలెంస్కు, కరోటైన్, బ్యేలయా, జెర్కావువైపుల శత్రువుతో మనసేనలు పోరాడుచునే యుండినవి. రుమేనియాప్రాంతరంగమునగాక, యితర యుద్ధక్షేత్రములందు ముఖ్యమైన మార్పులేవీ లేవు పెట్టైసైన్యములతో మన విమానదళము సహకరించుచు, శత్రుయంత్రసైన్యములు, పదాతిదళములు, శతఘ్నిదళములపై దెబ్బతీయుచునేయుండినవి."

జర్మను ప్రకటన

లండను, ఆగస్టు 4:—

జర్మను హైకమాండు ప్రకటన ఒకటి ఇట్లు తెలుపుచున్నది:—

"యుక్రేనులో శత్రువును చుట్టివేయు ప్రయత్నపోరభాగముగ, జర్మను, హంగేరియను శీఘ్రగామి సైనికదళములు శత్రువుకు ప్రాణముల్లయమైన రైలుమార్గములను ఛేదించినవి. స్మాలెంస్కు తూర్పున ఇంతకుముందు చుట్టివేయబడిన అపార రష్యాసైన్యము ఇప్పుడు పూర్తిగా రూపుమాపబడినది. మిగిలినది ఇంటికి పంపివేయబడుస్థితిలో నున్నది. ఆదివారం రాత్రి మనబాంబర్లు మాస్కోలోని ప్రజాసౌకర్య యంత్రస్థావరములపైన, ఆయుధ కర్మాగారములపైన దాడియైనదని పుట్టేహోటికిసమీపమున ఒక ముఖ్య రైల్వేజంక్షనుపైన బాంబులు వేసినవి."

లెనిన్‌గ్రాడు చేరుటకు జర్మను యత్నము

లండను, ఆగస్టు 4:—

తూర్పు రంగమునగురించి నేడు వెలువడిన రష్యను, జర్మను ప్రకటనలబట్టి, ముఖ్యమైన యుద్ధము దక్షిణమున యుక్రేనులోను, ఉత్తరమున యెస్తోనియాలోను జరుగుచున్నట్లు తెలియుచున్నది.

లెనిన్‌గ్రాడు చేరడానికి జర్మనులు మళ్ళీ కొత్తయెత్తు ప్రారంభించినట్లున్నది. ఇది పేపసు సరస్సు తూర్పునుండి జరుగుచున్నది. లెనిన్‌గ్రాడు మార్గమున రష్యనులు భీకరముగా ప్రతిఘటించుచున్నందున ఆ ప్రతిఘటనను భగ్నమొనర్చడానికి ఈ యెత్తు జరుగుచున్నది.

కాంస్టాంజా రష్యను విమానములు దాడి జరిపినట్లు రష్యనులు చెప్పకొనుటేగాక, జర్మనులుకూడా ఒప్పుకొనిరి.

రష్యను ప్రతిఘటనా స్థావరముల నాశనము

స్టాకుహాం, ఆగస్టు 4:—

స్మాలెంస్కు, కీవ్‌లోని రెండు ముఖ్య యుద్ధరంగములలో అక్కడక్కడ రష్యను సైనికులుచేరి ప్రతిఘటించుచున్నారు. ఆ ప్రతిఘటనా స్థావరములను అందున్న సైనికులను నాశన మొనర్చుచున్నట్లు జర్మనీ నుండి రష్యాయుద్ధంగురించి వచ్చుచున్న వార్తలు తెలుపుచునే యున్నవి. జర్మను సేనలు తూర్పుగా భిన్నమైన వేగములతో ముందుకు నడుస్తునే యున్నవని చెప్పకొంటున్నారు. ఈ మాటనుబట్టి జర్మనులు వెనక్కు తగ్గకుండా, ముందుకు పోకుండా, ఎక్కడివారక్కడ నున్నారనే ధ్వని కలుగుచున్నది. రష్యను ప్రతిఘటనా స్థావరములు నెదుర్కొనుటవల్ల, జర్మనుగమనము మందముగుటయే గాక, మెల్లగా నడచు జర్మను దళములు చేరుటకు వీలగుచున్నదని ఇప్పుడు చెప్పకొంటున్నారు.

అలసిపోయిన సైనికులబదులు కొత్తవారిని పంపుటకును, చీకాకు పొందుచున్నదళములను మళ్లీ ఏర్పాటుచేయుటకును యంత్రసామగ్రి మరమ్మత్తుకును పోటు మళ్ళీసాగించుటకు సిద్ధంగానున్న కొత్తదళములను పంపడానికిన్నీ, యుద్ధక్షేత్రములో వెనకభాగమున జర్మనులు ఇప్పుడు ఏర్పాట్లు పూర్తిచేసారని డెమోక్రాటిక్ పత్రిక సైనికవిలేఖరి తెలుపుచున్నాడు. రష్యను రైలుమార్గాలపై దాడులు జరుగుచున్నా, రష్యనులుకూడా, ఈ జర్మను విరామంవల్ల లాభంపొందినారు.

లెనిన్‌గ్రాడు, మాస్కో, కీవ్‌పై పెద్దదాడులు జరుగవచ్చును

కొత్తగావచ్చిన రష్యనుసైనికులు మొదట యెదిరించినవారికంటె తక్కువరకువారని జర్మనులు చెప్పుచున్నట్లు డెమోక్రాటిక్ పత్రికయొక్క బర్లిను విలేఖరి తెలుపుచున్నాడు.

త్వరలోనే పెద్దయెత్తున లెనిన్‌గ్రాడు, మాస్కో, కీవ్‌పై దాడులను జర్మనులు జరుపగలరని ఒక సైనికనిపుణు డంటున్నాడు. లడోగా సరస్సును ఒనెగాతోచేర్చి భూసంధిలో చొరబడిపోవడానికి ఫిన్నులు ఇంకా యత్నిస్తున్నారు అది జయప్రదమైతే, రష్యనుశ్రేణి, స్టాలిన్ కాలపహూడ్ ఛేదింపబడగలవు. అక్కడ ఫిన్నులు ముందుకుసాగితే, లెనిన్‌గ్రాడుపై తూర్పునుండి ఒత్తిడి తేవచ్చును. కాని సోర్టావాలాపట్టణమును రష్యనులు నాశనముచేయనందున ఆ పట్టణమును వారు రక్షింపదలచినట్లు తెలుస్తున్నది.

హాంగోలో ఇంకా శతఘ్నులమాత్రమే పనిచేయుచున్నవి. ఎస్తోనియానుండి రష్యనులు వచ్చుచునేయుండుటవల్ల హాంగోరక్షణ సైన్యమును తిండిలేక మాడ్చివేయవలెనని ఫిన్నులుపెట్టుకొన్న ఆశ వృథా యని తెలుస్తున్నది.

సోర్టావాలాచుట్టూ యుద్ధము

విషీ, ఆగస్టు 5:—

లడోగాసరస్సు అంచునవున్న సోర్టావాలాచుట్టూ తీవ్రమైన యుద్ధం జరుగుచున్నది. దాడులన్నిటినీ ప్రతిఘటించి రష్యనులు ఇంకా నిలబడియున్నారని సోమవార్గి రాత్రి ఇక్కడికి హెల్సింకీ నుండి వచ్చినవార్తలు తెలుపుచున్నవి. ఎడతెగకుండా సోవియటు టాంకులు బరులు దాడులు జరుపుచున్నవి. లడోగాసరస్సు రెండువైపున ఫిన్నులు గొప్పపోటు సాగించుచున్నారు. వారికి పక్కగానున్న ఈగట్టి దుర్గమును బాగా బలపరచినట్లు తెలిపినది గత సంవత్సరము ఫిన్లండు రష్యాపై ఇచ్చిన రాజ్యభాగంలో అనేక దుర్గములను రష్యనులు నిర్మించిరి. ఆ దుర్గము లమగ్యనసోర్టావాలా ఉన్నది. అక్కడ దక్షిణకు ఫిరంగులు బాగా అమర్చబడినవి.

(6 వ పేజి చూడుడు)

సైన్యానికి సందేశాలు



బ్రిటిషు ఆర్మీరాయలు కోరునందు సైనికులకు టెలిఫోనుపనిచేసే స్త్రీలు టెలిఫోనుతీగలు కలుపుటను నేర్పుట.

తాయిలాండు రాయబారి కార్డెల్ హల్‌గారిని చూచుట

తాయిలాండు అమెరికాల సంప్రతింపులు

ఇండోచైనా విమానాశ్రయముల ఆక్రమణము పూర్తియైనది

తాయిలాండువైపు జపాను దూకుటకు 3 వారములవ్యవధి యుండునా?

వాషింగటను, ఆగస్టు 5:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల విదేశాంగమంత్రియగు కార్డెల్ హల్ గారు అచ్చటి తాయిలాండు రాయబారితో నిన్న స్వయముగా సంభాషించిరి. దూరప్రాచ్య స్థితిగతులు అమెరికా సంయుక్తరాష్ట్రముల కెంత ఆందోళన కలిగించుచున్నవో దీనినిబట్టి గ్రహించవచ్చును.

లండను, ఆగస్టు 4:—

దక్షిణ ఇండో-చైనాలో జపాను పొందిన విమానాశ్రయములను నౌకాశ్రయములను జపానుసేనలు ఆక్రమించుటపూర్తియైనది. సెయిగాను రేవు జపాను సైనికరవాణా నావలతోను, యుద్ధనావలతోను నిండియున్నది. సుమారు 25 నావలు జపాను సైనికులను సామగ్రినికొనివచ్చి రేవులో దింపుచున్నవి. మరికొన్ని జపాను సేనలింకను వచ్చుచున్నవని మరియొక వార్తలో గలదు. సెంజాక్సురేవులో సైనికరవాణానావలు మరి ముప్పది గలవని ఆ వార్తయొక్క సారాంశము.

జపానుసేన మొట్టమొదట దిగినది, నేత్రాంగ రేవులో. సేనలో చాలాభాగము సెయిగానుకు బుధవారము చేరెను.

దక్షిణ ఇండోచైనాకు పంపబడిన యుద్ధసామగ్రి మంచిరకములకు సంబంధించినది. సైనికులు చిన్నవారు, అనుభవములేనివారు. పెద్దభవనములను ఖాళీచేయించి అచ్చట వీరికి విడిది ఏర్పాటుచేసిరి. సెయిగానులో మెజెస్టిక్ హోటలులో సైనికులకుంచు నిమిత్తం హోటలునుండి యూరోపియనులందరు వెడలగొట్టబడిరి.

సైనికులు ప్రజల నేమియు చేయకుండ చాలా పెద్దమనిషితరహాగా ప్రవర్తించుచున్నారు. రైళ్లు చాలారకు సైనికులుపయోగించుటవల్ల ప్రయాణీకులకు రయిళ్లు లేనిపోయినవి. విమానములు దిగుస్థలములు జపాను ఆక్రమణములో సైనంగురల్ల అచ్చటినుండి ప్రయాణీకులవిమానములు నడచుటలేదు.

నేత్రాంగలో 250 జపానువిమానములు గలవు.

జపానునావలు అమెరికాకుపోవుట

టోకియో, ఆగస్టు 4:—

జపానునావలు అమెరికా సంయుక్తరాష్ట్రములకు పోకుండ తాత్కాలికముగా జపాను ఉత్తరువుచేసినది. ఈ ఉత్తరువు ఇంతకాల మవులలోనుండునని ఒక పరిమితి విధించలేదు. ఉత్తర్వుచేయుటకు కారణము తెలుపలేదు.

జపాను పత్రికలవ్రాతలు

టోకియో, ఆగస్టు 4:—

18 నెలలకు సరిపడుపెట్రోలును జపాను నిలవచేయించుకొన్నదని అమెరికా సంయుక్తరాష్ట్రాల నౌకాశాఖామాత్యులను కల్నల్ నాక్సుగారు చెప్పిన మాటను గురించి యోమియూరీ పత్రిక వ్రాయుచు "ఏనేమి" అని ప్రశ్నించుచున్నది. బర్మా నుండి చైనాకు కావలసినంత పెట్రోలు సప్లయియగుచున్నదని ఈ పత్రికయొక్క ఆరోపణ.

జపాను టైమ్సుపత్రిక యిట్లు వ్రాసెను:- "ప్రపంచములో వివిధదేశములు సఖ్యతతో మెలగవలెననియే జపాను నిజోద్దేశ్యము. ఈపద్ధతిని ప్రజాస్వామిక దేశములు గ్రహించుటలేదు. అమెరికాసంయుక్తరాష్ట్రములు ఇతరదేశములను జయించవలెను కాంక్షతో ప్రవర్తించుచున్నవనట స్పష్టము.

అమెరికా ఖండము దాటి ఇతరఖండములలో గూడ అమెరికాసంయుక్తరాష్ట్రములు చేలజాచినవిదని, తన సామ్రాజ్యాశయముల కడ్డుగానున్న దేశములపై పగసాధింపజూచుచున్నది. జపాను అట్లుగాక తూర్పు ఆసియాలో శాంతిస్థాపనయే తన ఆదర్శముగా పెట్టుకొని అచ్చటిదేశములతో మిత్రదేశమువలె వర్తించుచున్నది.

అసాహిసిమ్బున్ సంపాదకీయము:—

అమెరికా సంయుక్తరాష్ట్రములు రాను రాను జపాను శత్రువులవలె ప్రవర్తించుటవల్ల ఆ రెండుదేశములకు మధ్యసంబంధము ఇప్పుడు పరిస్థితి కనబడును. బ్రిటెను అమెరికాసంయుక్తరాష్ట్రములు జపానును చుట్టుముట్టుటకు ప్రయత్నించినవి. చీనా

టకు సూచనలు కనబడుచున్నవి. జపాను ఇండోచైనాను రక్షించుట పట్టి బూటకము.

జపానుతో యుద్ధము తటస్థించుచో ఆస్ట్రేలియా తన పరాక్రమమును ప్రదర్శించును. బయటిదేశములలో పనిచేయుచున్న ఆస్ట్రేలియను సైనికులసంఖ్య 90 వేలు. అవసరమైనచో ఈ సంఖ్య 160 వేలవరకు హెచ్చించగలము. 250 వేల మంది సైనికులు ఆస్ట్రేలియా రక్షణకు సిద్ధముగా నున్నారు."

తాయిలాండును జపాను నిర్బంధించుట.

లండను, ఆగస్టు 4:—

బ్రిటిషు అమెరికా సంయుక్తరాష్ట్రము డచ్, ఈస్టిండీసులు జపానుకు ఎసుమతులు మానుకొన్నవి గనుక జపానుకు రబ్బరు తగ్గము కొరువయగును. వాటిని తాయిలాండు దగ్గర నుండి కొనుటకు నిశ్చయించి తాయిలాండులోగల ఆ సరకులను ఇతరదేశములకు పంపకుండ అచ్చగా తనకే పంపవలెనని జపాను నిర్బంధించుచున్నది తాయిలాండు మంచుకో ప్రభుత్వము సక్రమప్రభుత్వమని స్థాపించినట్లు జపాను ప్రకటించినది.

ఇండో-చైనా ఆక్రమణము పూర్తియైనది

సెయిగాను, జూలై 5:—

దక్షిణ ఇండో-చైనాలో తన కొసగబడిన విమానాశ్రయములను నౌకాశ్రయములను జపానుసేనలు ఆక్రమించుటపూర్తియైనది. సెయిగాను రేవు జపాను సైనికరవాణానావలతోను, యుద్ధనావలతోను నిండియున్నది. సుమారు 25 నావలు జపాను సైనికులను సామగ్రినికొనివచ్చి రేవులో దింపుచున్నవి. మరికొన్ని జపాను సేనలింకను వచ్చుచున్నవని మరియొక వార్తలో గలదు. సెంజాక్సురేవులో సైనికరవాణానావలు మరి ముప్పది గలవని ఆ వార్తయొక్క సారాంశము.

జపానుసేన మొట్టమొదట దిగినది, నేత్రాంగ రేవులో. సేనలో చాలాభాగము సెయిగానుకు బుధవారము చేరెను.

దక్షిణ ఇండోచైనాకు పంపబడిన యుద్ధసామగ్రి మంచిరకములకు సంబంధించినది. సైనికులు చిన్నవారు, అనుభవములేనివారు. పెద్దభవనములను ఖాళీచేయించి అచ్చట వీరికి విడిది ఏర్పాటుచేసిరి. సెయిగానులో మెజెస్టిక్ హోటలులో సైనికులకుంచు నిమిత్తం హోటలునుండి యూరోపియనులందరు వెడలగొట్టబడిరి.

సైనికులు ప్రజల నేమియు చేయకుండ చాలా పెద్దమనిషితరహాగా ప్రవర్తించుచున్నారు. రైళ్లు చాలారకు సైనికులుపయోగించుటవల్ల ప్రయాణీకులకు రయిళ్లు లేనిపోయినవి. విమానములు దిగుస్థలములు జపాను ఆక్రమణములో సైనంగురల్ల అచ్చటినుండి ప్రయాణీకులవిమానములు నడచుటలేదు.

నేత్రాంగలో 250 జపానువిమానములు గలవు.

జపానునావలు అమెరికాకుపోవుట

టోకియో, ఆగస్టు 4:—

జపానునావలు అమెరికా సంయుక్తరాష్ట్రములకు పోకుండ తాత్కాలికముగా జపాను ఉత్తరువుచేసినది. ఈ ఉత్తరువు ఇంతకాల మవులలోనుండునని ఒక పరిమితి విధించలేదు. ఉత్తర్వుచేయుటకు కారణము తెలుపలేదు.

జపాను పత్రికలవ్రాతలు

టోకియో, ఆగస్టు 4:—

18 నెలలకు సరిపడుపెట్రోలును జపాను నిలవచేయించుకొన్నదని అమెరికా సంయుక్తరాష్ట్రాల నౌకాశాఖామాత్యులను కల్నల్ నాక్సుగారు చెప్పిన మాటను గురించి యోమియూరీ పత్రిక వ్రాయుచు "ఏనేమి" అని ప్రశ్నించుచున్నది. బర్మా నుండి చైనాకు కావలసినంత పెట్రోలు సప్లయియగుచున్నదని ఈ పత్రికయొక్క ఆరోపణ.

జపాను టైమ్సుపత్రిక యిట్లు వ్రాసెను:- "ప్రపంచములో వివిధదేశములు సఖ్యతతో మెలగవలెననియే జపాను నిజోద్దేశ్యము. ఈపద్ధతిని ప్రజాస్వామిక దేశములు గ్రహించుటలేదు. అమెరికాసంయుక్తరాష్ట్రములు ఇతరదేశములను జయించవలెను కాంక్షతో ప్రవర్తించుచున్నవనట స్పష్టము.

అమెరికా ఖండము దాటి ఇతరఖండములలో గూడ అమెరికాసంయుక్తరాష్ట్రములు చేలజాచినవిదని, తన సామ్రాజ్యాశయముల కడ్డుగానున్న దేశములపై పగసాధింపజూచుచున్నది. జపాను అట్లుగాక తూర్పు ఆసియాలో శాంతిస్థాపనయే తన ఆదర్శముగా పెట్టుకొని అచ్చటిదేశములతో మిత్రదేశమువలె వర్తించుచున్నది.

అసాహిసిమ్బున్ సంపాదకీయము:—

అమెరికా సంయుక్తరాష్ట్రములు రాను రాను జపాను శత్రువులవలె ప్రవర్తించుటవల్ల ఆ రెండుదేశములకు మధ్యసంబంధము ఇప్పుడు పరిస్థితి కనబడును. బ్రిటెను అమెరికాసంయుక్తరాష్ట్రములు జపానును చుట్టుముట్టుటకు ప్రయత్నించినవి. చీనా

(6 వ పేజి చూడుడు)

టీనినబట్టిచూడగా జపాను వెంటనే వ్యగ్రచర్యకైకొనుటకు సిద్ధముగా లేదనియు, అట్టి చర్య తీసికొనుటకు వలయుబలమును శక్తిని సంపాదించుకొనుటకుగాను మూడు వారములవ్యవధిని ఉపయోగించు ననియు, అంతపరకు ఊరకుండుననియు ఊహించుటకు వీలున్నది. జపాను పత్రికలు భూత్రము బ్రిటెను అమెరికా సంయుక్తరాష్ట్రములపై కారాలు మిరియాలు నూరుచున్నవి. జపానులో సైనికసమీకరణ శాసనము ఇప్పుడు ఇదివరకుకన్న చాలా విస్తారముగా అమలు జరుగుచున్నది.

ఏడాదిలో జపాను ఓడిపోవును

చంకింగు, ఆగస్టు 4:—

బ్రిటను అమెరికాసంయుక్తరాష్ట్రములు తలచుకొనునచో జపానును ఓడించుటకు ఏడాదికన్న తక్కువ పట్టదని చైనీయ ప్రముఖులూహ. చైనాకు అమెరికాసంయుక్తరాష్ట్రములు రష్యా ఆయుధములు పంపుచున్నవి. ఆ దేశములవాలంటీర్లు సాంతబాధ్యతపైన చైనాపక్షమునపోరుటకు పోవుచున్నారు. అమెరికనువిమానములు చైనాకు పంపబడుచున్నవి. జపానుతో చైనా ఇక ఎక్కువ శక్తి సామర్థ్యములతో యుద్ధము చేయును.

మలయాలో గొప్పబ్రిటిషుసైన్యము

మలయాలో బ్రిటిషుపక్షసేనలు గొప్పదనియు ఆ సేనలలోని ఆస్ట్రేలియనులు భారతీయులు అత్యద్భుత పరాక్రమశాలు లనియు మంచి ఆయుధసంపత్తి వారి కున్నదనియు అమెరికను విలేఖరి తెలిపెను.

"బ్రిటిషు సేనను పంపలేదు"

లండను, ఆగస్టు 4:—

బ్రిటిషు మలయాలోని లక్ష బ్రిటిషు సైన్యము తాయిలాండు సరిహద్దువద్ద విడిసియున్నదను వార్త నిరాధారమని బ్రిటిష్ ప్రముఖులు చెప్పిరి.

జపానుకు ఆస్ట్రేలియా హెచ్చరిక

సిడ్నీ, ఆగస్టు 4:—

ఆస్ట్రేలియా యుద్ధమంత్రియగు స్పెండరు గారిట్లు చెప్పిరి:—

దూరప్రాచ్యములో శాంతిని నాంచుచున్నాము. కాని బలాత్కారమునకు లొంగి మా ప్రదేశములను మేమెవరికి ఇచ్చివేయము. బ్రిటిష్ సామ్రాజ్యమును కాపాడుటకు ఆస్ట్రేలియా మొదలగు బ్రిటిషు సామ్రాజ్య దేశము లన్నియు బద్ధకంకణమై యున్నవి. బ్రిటిషు సామ్రాజ్యములో ఇతరులు చేలపెట్టుటకు వీలులేదు.

ఇండోచైనా మలయా తాయిలాండులు జపానుకు ఎంత ఇరుసు పొరుసు దేశములో మాకు గూడ అంత యిరుసు పొరుసు దేశములే. ఇండోచైనాను ఆక్రమించిన జపాను సేన లంతటితో ఊరకొనవు. అచ్చటినుండి యితర దేశములను జయింప యత్నించును

(6 వ పేజి చూడుడు)

రష్యా—జర్మనీ యుద్ధం

(5 వ పేజీ తరువాయి)

నేల యొడుదుడుకుల్లు రక్షణకు ఎక్కువ అనుకూలంగానున్నది.

అనుదినముగాయపడినవారు జర్మనీచేరుట

లండను, ఆగస్టు 5: — గాయపడిన అసంఖ్యాకమైన జర్మన్ సైనికులు ఆక్రమితరాజ్యాలలో పంచబడుచున్నారని జెనీవానుండివచ్చిన వార్త మాస్కోకేడియో తెలిపినది. అనుదినము 18-20 రయిళ్లు గాయపడినవారిని తీసుకొని జర్మనీచేరుచున్నవనికూడ వార్తాప్రసారకుడు తెలిపెను.

జర్మనులు 5 లక్షలసేనను వినియోగించుట

మాస్కో, ఆగస్టు 4:— సరిహద్దునుండిన రష్యనుసేనకు రెండు మూడింతలుసైన్యమును జర్మనీ దూకించిన దని ప్రవ్దా (కమ్యూనిస్టుపత్రిక) తెలుపుచూ, 30 డివిజనులు (సుమారు 5 లక్షల సైనికులు) 10 వేల ప్రధమశ్రేణివిమానములు, 15 వేల టాంకులను జర్మనీ వినియోగించినది, కాగా సోవియటుప్రతిఘటనవల్ల అద్భుతంగా జర్మనులు జయించారన్న కథలకు బదులు రాజ్య సంపాదనకంటె ఎర్రసైన్యములను నాశనం చేయడం ముఖ్యమైన దని చెప్పకొనవలసిన స్థితి వచ్చినదని, వ్రాసినది. రష్యనువిమాన దళమును నాశనంచేయలేకపోవుట, ట్యాంకులు డివిజనుల పోటు ఫలప్రదంకాకపోవుట ఇది జర్మనులుచేసిన లెక్కలలో మొదటి పొరపాటు. కలుగుచున్న అపార నష్టముల వల్ల జర్మనులగృతి సడలిపోతున్నది ప్రాచ్య సైన్య విహారంగానాక బదులు చావు. నాశనముజర్మనుల నెదుర్కొనుచున్నవి. ఆఖరు పలితాలనురించి ఇప్పుడే చెప్ప వీలులేదు. ముమ్మందు భయంకరమైన సమరము జరుగనున్నది. కాని రష్యను ప్రతిఘటన, బదులు దెబ్బలు జానాటికి బలిష్టమగుచున్నవి. అని ఆపత్రిక వ్రాసినది.

మాస్కోనుండి అబలులను ఖాళీచేయుట

జూరిక్, ఆగస్టు 4:— పనిచేయు శక్తిలేని పురుషులను, తల్లులను, పిల్లలను మాస్కోనుండి ఖాళీచేయుట ప్రారంభమయినదని ఫ్రాంక్ఫర్టర్ జీటంగుపత్రిక తెలుపుచున్నది. ఫ్రాన్సు యుద్ధానుభవములవల్ల రష్యా లాభంపొంది, సైన్యముల రాకపోకలకు ఆటంకం కలిగించకుండుటకై శరణాగతులు చైర్లలో, ముఖ్యరస్తాలలో పోగూడదని కఠినంగా నిషేధించినది.

ఫిన్లండు శత్రుదేశమని న్యూజిలాండు ప్రకటన

వెలింగ్టను, ఆగస్టు 4:— శత్రు ఆస్తి, శత్రువ్యాపార నిబంధనలనమలు పరచుటకుగాను, ఫిన్లండు శత్రుదేశమని న్యూజిలాండుప్రభుత్వము ప్రకటించినది. ఇలాంటిచర్యను ఇంతకుముందే తక్కిన బ్రిటిషు సామ్రాజ్యస్థదేశాలు తీసుకొన్నవి.

ఆస్ట్రేలియానుండి ఫిన్నిషుకాన్సులు జెనరలు వెళ్లిపోవును

సిడ్నీ, ఆగస్టు 4:— ఫిన్నిషుకాన్సులు జెనరలు నిర్గమనమునకు ఏర్పాటు చేయబడుచున్నదని విదేశవ్యవహార మంత్రి సర్ ఫ్రెడరికు స్టీవర్టు తెలిపినాడు. ఫిన్నిషు వ్యవహార క్షేమములను స్వీడిషు కాన్సులు జెనరలు రక్షించును.

ఉత్తర ధ్రువముపై బ్రిటిషు దండయాత్ర

న్యూయార్కు, ఆగస్టు 4:— ఉత్తర ధ్రువప్రాంతముపై బ్రిటిష్ దండయాత్ర జరుగవచ్చునని న్యూచిం లండను తంతివార్త లు ఇవాళ న్యూయార్కు పత్రికలు పెద్దహెడ్డింగులతో ప్రకటించినవి. పెట్సామో ప్రాంతమున చాలా బ్రిటిషు యుద్ధనావ లుండుటకు అవి తెలుపుచున్నవి. అలాంటి యత్నమే జరిగినే, బ్రిటిషు విజయావకాశములు బాగానే ఉన్నవని వాల్ స్ట్రీటు జర్నల్‌లో ఒక వ్యాసకర్త వ్రాసెను.

ఫాసిజం-కమ్యూనిజం యుద్ధము మనులోని ఉద్రేభ

రోము, ఆగస్టు 4:— "ఫాసిజాకు బోల్షివిజమును యుద్ధం ఎట్టకేలకు సంభవించినది. ఈ దేవాసుర యుద్ధంలో పాల్గొనగల్గుట మాకు గౌరవము. మాభాగ్యము," అని తూర్పురంగమున హిటలుకు సహాయంగా పంపబడుచున్న బ్లాక్‌షర్టు లీజెనులో మాంటువాలో పిడుగ్కొలనిచ్చుచు, మసులో నీ ఉద్బోధించెను.

"ఇరవై యేండ్లనుండి ఈ ప్రపంచంలోని ప్రజలు ఈ విషమపరీక్షకు చేరువకుమయుం 19 ఘనజనా? బోల్షివిజమా? ఏది నిలవకలదు? అనేకసంవత్సరములుగా మనం సన్నద్ధమగుచుండిన పోరాటము ఆఖరుఘట్టానికివచ్చినది. ఈ నాటకములో పంచమాంకంలోనున్నది. ఇంతలో వివిధపక్షముల కూటమి పూర్తియైనది. ఒకనైపు రోము, బర్లిను, టోక్యో, అటునైపు లండను, వాషింగ్టను, మాస్కో గవర్నమెంటులు భావములకు ప్రతినిధులుగానుండు ప్రజలు భావిమత్కాలభావముల ప్రతినిధులగు ప్రజలకు లొంగిపోక తప్పదని చరిత్ర నేర్పుచున్నది. కాబట్టి మనం గెలిచితీరుతాము. రష్యా యుద్ధరంగమున మీరు మీ జర్మను మిత్రులు ప్రక్కనేగాక, ఫిన్నులు, మాగ్యారులు, రుమేనియనులు, స్లోవాకులు, ఇతర దేశీయులు స్ట్రేట్లతో కలిసినిలబడి యుద్ధము చేయుగలరు. పట్టుదలతో, గట్టిగా మీరు యుద్ధంచేస్తారని నా నమ్మకము. యుద్ధలో జంకేవాడు నాశనమవునని జ్ఞాపకముంచుకొనండి."

యునైటెడుస్టేట్సు ఆర్థికసహాయ వాగ్దానము

వాషింగ్టను, ఆగస్టు 5:— సోవియటుతో ప్రతిపాలు పునరుద్ధరించే సాంవత్సరిక వ్యాపారఒడంబడికను ఈసారి పాడిగిస్తూ రష్యా ఆర్డరులకు ముందు హక్కు యిస్తామని చెప్పి, ఆదరణ సాధ్యమైన సమస్త ఆర్థిక సహాయము చేస్తామని యునైటెడు స్టేట్సు ప్రభుత్వంవారు తెలిపిరి. సమ్మరువెల్సుతో సంప్రదించిన మీదట కొత్త ఒడంబడికలు సంతకమైన సంగతిని సోవియటు రాయబారి ఊమాంస్కీ బయట పెట్టెను. ఉభయులు మార్చుకొన్న లేఖలలో, సామగ్రిని త్వరగా యిచ్చుటకు యునైటెడు స్టేట్సు వాగ్దానం చేసినదనిన్నీ, సామగ్రిని రష్యాకు చేర్చుటకు నౌకాపోకర్యము లివ్వవలసిందని రష్యాకోరిన దానిని ఆలోచిస్తామని తెలిసినదనిన్నీ కూడా ఊమాంస్కీ తెలిపెను.

కొత్తవర్తకఒడంబడికలో వచ్చేసంవత్సరం యునైటెడుస్టేట్సులో రష్యా యెంత కొనుగోలుచేసే లెక్కలు తెలుపలేదు. ముందు సంవత్సరం కనీసం 4 కోట్ల డాలర్ల సరుకు కొనడానికి రష్యా అంగీకరించియుండెను.

జర్మనీని రష్యనుసైన్యము ఎంత ఎక్కువగా ప్రతిఘటించునో అంత ఎక్కువగా అమెరికా ఆర్థికంగా సహాయం జేయునన్న విశ్వాసము ఒడంబడికలో లేఖలమార్పులో ప్రకటితమైనదని ఊమాంస్కీ పత్రికాప్రతినిధులకు తెలిపెను. "దురాక్రమణమును ప్రతిఘటించే అన్నిదేశాలకు సహాయం చేస్తామనుట మా స్థిరవిధానము. దాన్ని సోవియటు యూనియనుకు వర్తింపజేయుటబట్టి ఈ ఒడంబడిక చాలా ప్రాముఖ్యమైనది. ఆవిధానాన్ని ఆచరణలోనుంచుటకు ఈ ఒడంబడిక గట్టి ఆధారమైనది. రెండుదేశాలమధ్య సహకారమును, మైత్రిని ఈ ఒడంబడిక నిశ్చయముగా పెంపొందించును. దీనివల్ల నాకు చాలా సంతోషం కలిగిందని నేను వేరేచెప్పనక్కర లేదు. నా దేశస్థులు లక్షలాదిగ కూడ సంతోషిస్తారు. మా దేశంలో అమెరికాకుండే ప్రతిష్ఠ, మా ప్రాలకు అమెరికా పట్లఉండే అభిమానం మరింత ఎక్కువవుతుంది." అని ఊమాంస్కీ చెప్పెను.

టోబ్రుకులో బ్రిటిషుసైన్యం పహరాచర్య

లండన్, ఆగస్టు 4:— టోబ్రుకునుండి బ్రిటిషుసైన్యం సోమవారంనాడు శత్రుస్థావరంపై పు శత్రుసేనతో పోరాడుటకు ప్రయత్నించెను. అయితే శత్రుసైన్యం పోరాడేదుకు యిష్టపడక ముందుస్థావరాలనుండి చీకట్లో వెనుకకు వెళ్లెను. బ్రిటిషు పహరాసైన్యం ఒకశత్రుగనిని కనుగొని నాశం చేయగల్గెను. సరిహద్దులో మాయంత్రసైన్యం శత్రువులమీద గుండ్లు ప్రేల్చి యిబ్బంది పెట్టెను. అని ఒక మధ్య ప్రాచ్యప్రకటన తెలుపుచున్నది.

న్యూ క్యాలిడోనియాలో డిగాల్ ప్రతినిధుల నియామకం

నౌమియా (న్యూ కాలిడోనియా), ఆగస్టు 4:— డాకరులో వెనుక సెప్టెంబరు మాసమున డిగాల్ గారిదూతగా వెళ్లినపుడు గాయపడ్డ కమ్మాండరు జి. తెర్రీడార్జెన్బోగారు ఫాసిస్టులో హైకమిషనరుగాను తాహితికి గవర్నరుగాను నియమింపబడిరి.

న్యూక్యాలిడోనియా గవర్నరు హెబ్రిడిస్ హైకమిషనరుగా నియమింపబడ్డ మాస్టరు సాటట్ గారి నియామకం స్థిరపరుపబడెను.

న్యూ క్యాలిడోనియా, న్యూ హెబ్రిడిస్ ప్రాంతాలు గత సెప్టెంబరులో డిగాల్ పక్షం చేరెను.

గోర్టు ప్రభువుగారు

మాడ్రిడ్, ఆగస్టు 4:— జిబ్రాల్టరుకు సమీపప్రాంతమునకు అధిపతిగా ఆల్జిసిరాస్‌లో నియమింపబడ్డ సేనాని కర్నల్ గోర్టుప్రభువుగారు యీవాళ మధ్యాహ్నం వెళ్లిచూచారు.

అమ్మకములపన్ను చట్టం

రాష్ట్రశాసనసభ అధికారములోనిది అగునా? కాదా?

(ప్రధాన న్యాయమూర్తి న్యా॥ చంద్రశేఖరఅయ్యరుగారు)

చెన్నపురి, ఆగస్టు 5:— రాష్ట్రములో తయారుచేయబడిన వస్తువుల ప్రథమ అమ్మకముపై విధించు పన్నుకు సంబంధించిన దికావున ఫెడరల్ శాసనసభ జాబితాలోనిదే గావున ఈ సందర్భమున చట్టము చేయుటకు రాష్ట్రశాసనసభకు అధికారము లేదనియు, అందువల్ల మద్రాసు అమ్మకముల పన్ను మొదటి అమ్మకముల పన్నుకు సంబంధించినంతవరకు రాష్ట్రశాసనసభాధికారమునకు మించినదని విజయనగరం జిల్లా మునసబు ఇచ్చిన తీర్పుపై స్థానిక ప్రభుత్వమువారు దాఖలు చేసిన అప్పీలును నిన్న న్యాయమూర్తులు విచారణకు తీసుకొనిరి.

కేసు వివరములు

విజయనగరవాసులగు బొడ్డుపైడన్న, అండ్ సన్సువారు తాము తయారుచేయుచున్న వేరుసెనగనూనె, తెలకపిండిపై కమర్షియల్ టాక్సు ఆఫీసరు పన్ను వసూలు చేయకుండగను, వసూలు చేసినపన్ను తిరిగి యివ్వవలసినదిగను విజయనగరంజిల్లా మునసబుకోర్టులో దావా లు చేసిరి. పైన తెలిపినవిధమున జిల్లామునసబు చట్టము ఈ సందర్భమున రాష్ట్రశాసనసభవారి అధికారమునకు మించియున్నవని తీర్పునిచ్చియుండెను. దానిపై విశాఖపట్నం జిల్లాకోర్టులో అప్పీలు ప్రభుత్వము దాఖలుచేసి దానిని హైకోర్టుకుమార్పించవలసినదిగ అడ్వకేటుజనరల్ కోరినదానికి హైకోర్టువారం గీకరించినసంగతి పాఠకులకు విశదమే. నిన్నను అప్పీలు విచారణకు వచ్చెను.

విజయనగరంలో వేరుసెనగ వ్యాపారము చేయుచుంటిమనియు, వేరుసెనగను కొని, పొట్టుజల్చి, నూనె, పిండి తీయుచుంటిమనియు, తాము నూనెనుగాని తెలకపిండిని గాని ఇతరుల దగ్గరకొని, అమ్ముట లేదనియు, పైసరకుల తమ స్వంత ఫ్యాక్టరీలలో నే తయారుచేయబడుచున్నవనియు అందువల్ల తాము పెట్టిన పెట్టుబడిపై ఈ పన్ను వసూలుచేసిన ట్లగుచున్నదనియు, భారతదేశము తయారుచేసిన వస్తువులపై వసూలుచేయబడు పన్నుగ ఎక్సైజుక్రిందికి ఇది వచ్చుచున్నదనియు, ఇది భారత దేశమునుండి ఎగుమతులు దిగుమతులమీద పన్ను గనుచున్నదనియు అందువల్ల ఇది ఫెడరల్ ప్రభుత్వ అధికారములో నిదేననియు వాదుల తరపు వాదమైయున్నది.

ప్రభుత్వము తరపు వాదము

విధింపబడిన పన్ను పెట్టుబడిపైగాని, వ్యక్తులపైగాని, కంపెనీలపైగాని వసూలు చేయుచున్నదిగాదనియు, భారతదేశములో తయారుచేయబడి ఉత్పత్తి అగుచున్నవాటిపైనే కాదనియు, ఎగుమతి దిగుమతులపై పన్ను అంతకన్న కాదనియు, భారతప్రభుత్వచట్టం రెండవజాబితా 48వ విషయము క్రింద వస్తువుల అమ్మకముపై రాష్ట్రప్రభుత్వము పన్ను విధించి, వసూలు చేయగల అధికారము కలిగియున్నదనియు, అందువల్ల రాష్ట్రశాసనసభ జాబితాలోనిదే అనియు, వేరుసెనగ నూనె, తెలకపిండి వేరుసెనగలు గావనియు, అందువల్ల పన్ను నుండి మినహాయించుటకు వీలులేదనియు ప్రభుత్వముతరపు వాదము.

1935 భారత ప్రభుత్వ చట్టమును క్రింది కోర్టువారు తిన్నగా అర్థము చేసుకొనలేదనియు, శాసనసభ అధికారములను గూడా గమనించలేదనియు, ఈ పన్ను వస్తువుల అమ్మకముపైనదేనని వారు తెలుసుకొని రాష్ట్రశాసనసభ—అధికారములోనిదని నిర్ణయించియుండవలసినదని అప్పీలులో తెలుపబడెను.

అడ్వొకేటు జనరలుగారు ప్రభుత్వము తరపు వాదము సాగించుచు భారత ప్రభుత్వ చట్టం రెండవ జాబితా 48 వ ఆర్టికిల్ మొదటి జాబితా 45 వ ఆర్టికిలుకు పొందు పరచిచదువుకొనవలెననియు, రాష్ట్రశాసనసభ అధికారములకు ఉత్పత్తి అధికారమును ఆణగద్రొక్కుచున్నట్లు తలపరాదనిరి. "క్రింది కోర్టువారు ఎక్సైజు పన్నునకు, అమ్మకములపై పన్నును, వ్యత్యాసము గమనించలేకపోయిరి. కేంద్ర ప్రభుత్వమునకు ఉత్పత్తి, పరిశ్రమలపై మాత్రమే అధికారమున్నది. వస్తువుల అమ్మకముపై మొదటిదఫాగాని, రెండవదఫాగాని పన్ను వసూలుచేసుకొను అధికారము రాష్ట్రప్రభుత్వమునకు కలదు."

అడ్వొకేటు జనరలుగారు 2 విషయములనొక్కిచెప్పిరి. రాష్ట్రములో తయారుచేసిన వస్తువుల మొదటి అమ్మకముపై పన్ను విధించుటకు రాష్ట్రశాసనసభకు అధికారమున్నది. ఇది తప్పని నిర్ణయించినను, జనరల్ సేల్సుటాక్సుగాని, టర్నోవరుటాక్సుగాని ఫెడరల్ లిస్టులోని 45 వ విషయములో నిర్వచింపబడిన ఎక్సైజుపన్ను క్రిందకురాదు" ఈ సందర్భమున మధ్యరాష్ట్రముల హైకోర్టు స్పరిటుకేసులో ఫెడరల్ కోర్టువారిచ్చిన తీర్పును చదువుచూ చిల్లర అమ్మకములపై పన్ను విధించుటకు రాష్ట్రములకు అధికారమున్నదనియు, రాష్ట్రశాసనసభ అధికారములోనిదనియు చదివి వినిపించిరి.

నేడు తిరిగి కోర్టువారు సమావేశమైనపుడు అడ్వొకేటు జనరల్‌గారు ఫెడరల్ కోర్టు తీర్పును వివరముగ వ్యాఖ్యానించుచు చదివి చెప్పిరి. అంతటితో కోర్టువారు ఫలహారములకు లేచిరి.

సర్ అల్లాడి కృష్ణస్వామయ్య, ఎస్. రాజగోపాలఅయ్యంగారలు ప్రభుత్వము తరపునను టి. ఆర్. వెంకట్రామశాస్త్రి, వి. గోవింద రాజాచారిగారలు ప్రతివాదుల తరపునను వాదించిరి.

తాయిలండు రాయబారి

(5వ పేజీ తరువాయి)

వచ్ ఈ స్టిండీస్ రష్యాలసహాయము ఆశించుచున్నవి.

రష్యా ఇట్లు సహాయము చేయుచో రష్యాపట్ల ఎట్లు ప్రవర్తించవలెనో జపానుకు తెలియుచు.

జపాను జర్మనీ ఇటలీలు చేసికొన్న ఒడంబడిక అమలులోనున్నది.

తూర్పు ఆసియాలో తన ఆదర్శములు సాధించు నిశ్చయము జపానుకు ఏమాత్రమును సడలదు."

లండను, ఆగస్టు 4:— బ్రిటెను ఆస్ట్రేలియాలలో జపానురాయబారులకు వారి సిబ్బందికి ఆస్తులను స్తంభింపజేయుత్తరువు అనువర్తించదు.

క్యాంటను అంతర్జాతీయ ప్రదేశమునకు కాపలా

క్యాంటను, ఆగస్టు 4:— ఉత్తరచైనా పట్టణమగు క్యాంటనులోని అంతర్జాతీయ ప్రదేశమును జపాను సైనికులు కాపలాకాయుటకు ప్రారంభించిరి.

బాషింగ్టను, ఆగస్టు 4:— టాటూటామారు అను జపానువాణిజ్య నౌకనుదింపి, జపానుకు వెడలిపోయినది.

ఇండియా చైనాసామరస్యము

లండను, ఆగస్టు 4:— బ్రిటెనులో క్రొత్త చైనారాయబారియగు కూగారిని అభినందించుచు భారత జాతీయసంఘమువారు చేసిన తీర్మానము ఇండియా చైనాలు సామరస్యముతో మెలగి జపానును ప్రతిఘటించవలెనని కోరుచున్నది.

చైనీయ విజయము

చుంకింగు, ఆగస్టు 4:— హాంకోకు ఉత్తరమున యాంగ్జీనదిదగ్గర జపానుసేనలను చైనీయులసేనలు చుట్టుముట్టినపుడు 1700 మంది జపానుసైనికులు మరణించిరి.

71 జపాను విమానములు హూనాను రాష్ట్రములోని నగరములపై బాంబులు వేసెను.

బ్రిటనువైకి శత్రువిమానాలు రాలేదు

లండను, ఆగస్టు 5:— సోమవారం రాత్రి బ్రిటనులో ఏప్రాంతం పైకికూడ శత్రువిమానాలు రాలేదని లండనులో తెలిసింది.

సందేవేళ కొన్నిబాంబులు పడినా నష్టంకలుగలేదు

లండను, ఆగస్టు 5:— నిన్న సందేవేళ ఒకశత్రువిమానము నైరృతి స్కాట్లాండ్‌దగ్గర బాంబులు వేసినది. కాని వాటివల్ల నష్టంగాని జనహాని కాని కలుగలేదు. చీకటి ఘంటలలో శత్రువిమాన మొక్కటి కూడా ఈదేశంపైకి రాలేదు." అని ఇవాళ (మంగళవారం) ఉదయం విమాన మంత్రివర్గంవారు ప్రకటించిరి.

జర్మను స్టీమరును అడ్డుట

లండన్, ఆగస్టు 4:— దిగ్బంధనాన్ని తప్పించుకొని వెళ్లిపోవడానికి యత్నించిన "ఫాంకుఫర్టు" అను 5521 టన్నుల జర్మను స్టీమరును బ్రిటిషు పహరానావలు అడ్డగించాయని నౌకాశాఖ అధికారప్రకటన తెలుపుతున్నది.

ఫ్రాంకుఫోర్టు అను స్టీమరు నైట్రేట్ సరకుతో జూను 6 వ తేదీని రియోడిజెనీరో చేరి అక్కడ నుండి జూను 29 వ తేదీని మళ్లీ బయలుదేరెను. గత సంవత్సరము మార్చిలో యీ నావ నూనె నింపుకొనుటకై టాల్చానో (చిలీ) రేవు ప్రవేశించి యుండెను. అప్పటినుండి దాని సమాచార మేమియును తెలియకపోయెను.

ఈ వత్సరము మే 17 వ తేదీని అయ్యాదిరియోకు టాల్చానో రేవునుండి బయలుదేరగా తిరిగి దానిసమాచారము తెలిసెను.

మద్రాసు హైకోర్టు:

హత్యనేరమునకు ఉరిశిక్ష

ఇద్దరు న్యాయమూర్తుల భిన్నాభిప్రాయముపై తీర్పు

(న్యా॥ లక్ష్మణరావుగారు)

న్యా॥ వార్డ్సువర్తు, న్యా॥ సోమయ్యగారలకు భిన్నాభిప్రాయము నేర్పడిన ఫెడరల్ ట్రయలు సందర్భమున న్యా॥ లక్ష్మణరావుగారు తీర్పు నిచ్చిరి.

కోయబత్తూరు జిల్లా, పలమనేరు తాలూకా సేలకపాలెం గ్రామంలో వెంకటస్వామి నాయకన్ అను దు నిద్రపోవుచుండగా, మరియొక వెంకటస్వామినాయకన్ సుబ్బనాయకన్ అను వారలు శామన్నచెట్టి అను వాని సహాయంతో హత్యగావించిరని దానికి కారణము స్త్రీ సంబంధమనియు సదరు జిల్లా అండ్ సెషన్సుజడ్జి ముద్దాయి లిరువురకు 302 ఐ. పి. సి. క్రింద ఉరిశిక్ష విధించిరి. దానిపై ముద్దాయిలు అప్పీలు చేసుకొనగా, న్యా॥ వర్డ్సువర్తుగారు అప్రూవరుతోసహా, ముద్దాయిలు హత్యగావించిరని క్రిందికోర్టుశిక్ష యుక్తముగానున్నదనగా న్యా॥ సోమయ్యగారు, అప్రూవరు తెలిపిన విషయములు బుజువుగాలేదని నేరముచేయలేదనుచు శిక్షను తొలగించవలెననిరి.

దానిపై న్యాయమూర్తి లక్ష్మణరావుగారు, న్యా॥ వార్డ్సువర్తుగారితో ఏకీభవించుచు క్రిందికోర్టుతీర్పును ఖాయపరచిరి.

ఎం. శ్రీనివాసరావు ముద్దాయిల తరపునను, పబ్లికు ప్రాసిక్యూటరు ప్రభుత్వము తరపునను వాదించిరి.

ఎగ్మూరు కోర్టు:

13 గురు సత్యాగ్రహులకు శిక్ష

9 గురు తూ॥ గో॥ జిల్లా వారికి శిక్ష

(శ్రీ వి. ఎన్. రఘునాథరావుగారు)

చెన్నపురి, ఆగస్టు 5:— నేటి ఉదయం 9 గం. ప్రాంతమున చాకలిపేటలోనున్న తిరువత్తియూరు హైకోర్టు జంక్షనులోనున ఇతరచోట్లను యుద్ధవ్యతిరేక వాక్యముల పలికి సత్యాగ్రహముచేసిన 13 గురుసత్యాగ్రహులను భారతరక్షణ నిబంధనలక్రింద నేరస్థులుగ ఎంచి ఈక్రింది తీరున చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు శ్రీ వి. ఎన్. రఘునాథరావుగారు శిక్షవిధించిరి. తూర్పుగోదావరి జిల్లా రాజోలు తాలూకా ఈదండ్రగ్రామ వాస్తవ్యులు:—

శ్రీ పళ్ళి లక్ష్మీనారాయణ 8 మాసములు కఠినశిక్ష (ఇదివరలో వీరు మూడు మాసములు రాజమహేంద్రవరములో శిక్ష ననుభవించి యుండిరి. రూ 100 జరిమానా చెల్లించియుండిరి.

శ్రీ ఎలుబడి గౌతమయ్య 6 మాసములు కఠినశిక్ష (ఇదివరలో నెలరోజులు శిక్ష ననుభవించిరి,

రాజోలుతాలూకా వానపల్లి వాస్తవ్యులు:—

శ్రీ కట్టా శివరామయ్య 4 మాసములు కఠినశిక్ష

శ్రీ కట్టా సోమసుందరం 6 మాసములు కఠినశిక్ష. (ఇదివరలో న్యూసెన్సుయాక్టుక్రింద ఒకదఫా ఒకనెల రెండవదఫా పదిరోజులు శిక్ష అనుభవించిరి, రూ 50 జరిమానా వసూలుచేయబడెను.)

అమలాపురం తాలూకా వన్నెచింతలపూడి వాస్తవ్యులు:— శ్రీ నడింపల్లి సూర్యనారాయణరాజు 6 మాసములు కఠినశిక్ష. (ఇదివరలో నెలరోజులు శిక్షననుభవించియుండిరి).

శ్రీ నడింపల్లి రామరాజు 4 మాసములు కఠినశిక్ష.

శ్రీ పెనుమత్స సూర్యనారాయణరాజు 4 మా. కఠినశిక్ష. శ్రీ నడింపల్లి రామకృష్ణంరాజు 4 మాసములు కఠినశిక్ష. అమలాపురం తాలూకా రంగాపురం గ్రామవాస్తవ్యులు శ్రీ భూపతిరాజు, సూర్యనారాయణరాజు, 4 మా కఠినశిక్ష.

కడపజిల్లా నూరపరాజుపల్లి కాపురస్థులు శ్రీ సూరపరాజు సుబ్బరాజుగారికి 4 మాసములు కఠినశిక్ష.

విడుదలైన సత్యాగ్రహులు

బళ్లారి ఆలీపురం జెయిలునుండి 1-8-41 తేదీన ఈ క్రింది 'ఏ' క్లాసు సత్యాగ్రహఖైదీలు తమ శిక్షానుభవానంతరం విడుదల చేయబడిరి. శ్రీ బలరాజిరెడ్డి, శ్రీ బలరామంగ్, శ్రీ కె. వి. కె. ప్రసాదరావు.

సైన్యానికి వైద్యులను చేర్చుట

పరీక్షలు ముందుగ జరుపుట

మదరాసు, ఆగస్టు 5:— మదరాసు సర్జను జనరలు మేజరుజనరలు స్టాటుగారు నిన్న సాయంకాలం మదరాసు వైద్యకళాశాలలో విద్యార్థులకు వైద్యులు యుద్ధంలో సర్వీసుచేయుటకై వైద్యులు, విద్యార్థులు ఎక్కువగ చేరవలెనని హెచ్చరించుచు ఉపన్యసించిరి.

సభానంతరము ప్రిన్సిపాలు డా॥ ఎ. లక్ష్మణస్వామి మదలియారుగారు వందనము లర్పించుచు, సైన్యంలో చేరుటకు అవకాశముండుటకై ఎం. బి. బి. ఎస్. ఆఖరు తరగతి విద్యార్థులపరీక్ష సాధారణంగా నవంబరులో జరిగేది. అక్టోబరులోనే ముందుగ జరుపవలెనని విశ్వవిద్యాలయాధికారులను కోరితినని తెలిపిరి. వారి నిర్ణయం త్వరలో ప్రకటింతురనిరి.

సైన్యంలో యువకులు చేరదలచినపుడు అధికారులు నిరోధింపరు. అన్ని సౌకర్యములు చేయుదురనియు, సర్జను జనరలుగారు తెలిపిరి.

ద. ఇ. వాణిజ్యసంఘం

మదరాసు, ఆగస్టు 5:— దక్షిణఇండియా వాణిజ్య సంఘం కార్యవర్గంవారు నిన్నసాయంకాలం తమ భవనమునందు సర్ జి. యస్. భాజపాయిగారిని సందర్శించి రెండుగంటలసేపు ఇండియా-బర్మా ఒడంబడికలో లోపములగూర్చి చర్చించిరి.

ఉద్యోగుల మార్పులు

ఎ. సోమరాజుగారు, సూపరవైజరు రెజవాడలో అసిస్టెంటు ఇండస్ట్రీసు ఇంజనీరుగ నియమింపబడి.

బి. నరసింహారావుగారు సూపర్‌వైజరు తంజావూరులో అసిస్టెంటు ఇండస్ట్రీసు ఇంజనీరుగ నియమింపబడిరి.

ఎ. కె. ఖన్నారామను నంబియారుగారు, హోస్పేట అసిస్టెంటు పోలీసుసూపర్నెంటుగ నియమింపబడిరి.

మహమ్మదు అలిసాహెబుగారు, ఆదోని సబుడివిజను పోలీసు అసిస్టెంటు సూపర్నెంటుగ నియమింపబడిరి.

విషీ ప్రభుత్వంలో మార్పుండదు

కౌంటు డిబ్రినాన్ అభిప్రాయం

విషీ, ఆగస్టు 5:— విషీ గవర్నమెంటులో ఏవిధమైన మార్పు యిపుడు సూచింపబడలేదని ఆక్రమిత ఫ్రాన్సులో ప్యారిసునుండు మార్షలు పేటాగారి ప్రతినిధియైన కౌంటు డిబ్రినాన్ గారు నిన్న తెలిపారు. జర్మనితో సహకార విషయమై అదిలో నిశ్చయింపబడ్డ విషీప్రభుత్వవిధానం అమలు జరపడంగూర్చి ఎప్పటివలె యిప్పుడుకూడా కొన్నిచర్చలు జరిగెను. మిగతాయుండే అతిసున్నిత సమస్యలను చర్చించి పరిష్కరించవలసినకాలం యిప్పుడు వచ్చిందని కౌంటు డిబ్రినాన్ గారు చెప్పిరి. (అ. ప్రె.)

సయింటిఫికు యిండస్ట్రియలు రిసెర్చి డైరక్టరు రాక

కలకత్తా, ఆగస్టు 4:— భారతప్రభుత్వానికి చేరిన సయింటిఫికు యిండస్ట్రియలు రిసెర్చి డైరక్టరు సర్ యస్. యస్. భట్నాగరుగారు కలకత్తాలో ముస్లిం వర్తకసంఘంవారి కార్యాలయానికి వచ్చారు. భారతపరిశ్రమలను యుద్ధ సన్నాహాలనుసరించి యీలాగు చెప్పారు.

"సయింటిఫికు పరిశోధనలనుజరుపడంవల్ల ఇండియాలో చాలా క్రొత్త వస్తువులను తయారుచేయడానికి వీలయింది. భిలమనురెళ్లనుంచి యాంటీ గోనుబట్టలను నలుపు ఎనోమయిలను, ప్రకాశమానములైన సెమెంటులను పనికిరాని జనుమునుంచి జూటు బోర్డులను మరి అనేక వస్తువులను యిప్పుడు యిండియాలో తయారుచేస్తున్నారు. పారిశ్రామిక సంఘాలు యేర్పడవలెను. ఈ సంఘాల వారిలో సహకారం ముఖ్యంగా వుండవలెను." సర్ భలుంగరుగారిని ప్రశంసిస్తూ ముస్లిం వర్తక సంఘం అధ్యక్షుడు వీ. ఆర్. సిద్దికిగారు మాట్లాడారు. (అ. ప్రె)

యుద్ధరుణాలకు ధనమొసగుట

లక్నో, ఆగస్టు 5:— సంయుక్తరాష్ట్రాలలో ఫిలిపిటులో రాజారాధారమణాగారున్నూ, రాయిబహదరు సాహనానాహరప్రసాదుగారున్నూ కలిసి 100 కి 3 రూపాయల వడ్డీగల రుణపత్రములను లక్షరూపాయలకుకొన్నారు. అనగా దొరతనంవారికి లక్షరూపాయలు బహుమతిచ్చారు. రాజాగా రిదివరకే యుద్ధకార్యాలనిధికి చాలా ధనం యిచ్చివున్నారు. (అ. ప్రె)

మదరాసు విశ్వవిద్యాలయము

పరీక్షా ఫలితములు

మదరాసు, ఆగస్టు 5:— ఈక్రింది పేర్కొనబడిన రాయాపరీక్షలందు ఉత్తీర్ణులైన:

బి. ఎస్. సి. రెండవభాగం

రెండవ తరగతి:—వి. హరిహరన్, ఎఫ్. ఎం. జేమ్సు, పి. సుబ్బరాయలు, సయ్యదు మహమ్మదు.

ఫ్రెంచిభాషలో డిప్లమా పరీక్ష

మల్లి నాథమానన్.

జర్మను మంత్రిని పంపివేయుము

మెక్సికోలో కోరిక

లండను, ఆగస్టు 3:— మెక్సికోలో నుండే జర్మను మంత్రిని యితర అక్షరాజ్యాల ఏజెంట్లను దేశంనుండి పంపివేయవలెనని మెక్సికోలో కోరబడుచున్నట్లు స్వతంత్ర ఫ్రెంచి వార్తాసంఘం యొక్క మెక్సికో నగరవిలేఖరి తెలుపుచున్నాడు.

అక్షరాజ్యాల మేలుకై పనిచేస్తున్న కంపెనీలను నిషేధించుట గూర్చి అమెరికా ప్రభుత్వానికి జర్మను ప్రభుత్వంయొక్క అసమ్మతిని తెలుపవలెనని మెక్సికో ప్రభుత్వం కోరబడినను, పైకారణంచేత జర్మను కోరిక నిరాకరింపబడుట జరిగెను.

జర్మనుమంత్రి మెక్సికోలో పంచమపంక్తి ప్రధాన పురుషుడనే ఆరోపణ జేస్తూ ఆతన్ని, దేశంనుండి పంపివేయాలని మెక్సికో అసెంబ్లీలో నొక ప్రతిపాదనకు నోటీసు యివ్వబడినది.

యుద్ధంవల్ల మెక్సికో వైఖరి

మెక్సికో, ఆగస్టు 3:— తమ మీద యేదేశంగాని దౌర్జన్యంగా దాడి చెడలితే తప్ప మెక్సికో యుద్ధంలో చేరదని అధ్యక్షుడు కమాంగారు చెప్పారు. అమెరికా ఖండంమీద వేరొకజాతివారు దాడి చెడలినా మెక్సికోయుద్ధంలో చేరదని కూడా వారు చెప్పిరి.

రష్యాలో పోలెండుసైన్యం

రష్యా-పోలెండు ఒడంబడిక ఫలితం

లండను, ఆగస్టు 4:— రష్యా-పోలెండు ఒడంబడిక యొక్క పర్యవసానంగా రష్యాలో ఒక పోలెండు సైన్యం ఏర్పాటుచేయబడినది. యిదివరకే రష్యాల

చెన్నపురి ధరలు

మదరాసు, ఆగస్టు 5:—

మారకము

బి. పి. రేటు తంతి	పై	17-7/6
బి. సి. రేటు దర్శనము		17-7/6
బ్యాంకు అమ్మకము తంతి		17-15/16
బ్యాంకు అమ్మకము దర్శనము		17-15/18
బ్యాంకులు కొనుగోలు		
డిటా- డిటా		18-3/82
బ్యాంకులు కొనుగోలు రేటు 8 మాసముల వాయిదా		18¼ పెన్నీలు
స్టెర్లింగ్ డాలర్సు బ్యాంకులు-అమ్మకము దర్శనం	రు	158 లు 100 డాలరులకు
హాంకాంగ్ బ్యాంకు - అమ్మకం దర్శనము లేక టి. టి.	రు	85¾ లు 10 డాలరులకు
షాంఘై బ్యాంకులు-అమ్మకం దర్శనము లేక టి. టి.	రు	20 లు 100 డాలరులకు
జావా బ్యాంకులు అమ్మకము దర్శనం లేక టి. టి.		55¾ గిల్డర్సు 100 రూపాయలకు
లండన్ న్యూయార్కు		4.02½ నుండి 4.03½ డాలర్సు స్టర్లింగుకు
ఇండియా రిజర్వుబ్యాంకి వడ్డీరేటు		3%
బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు		2%

ఇండియా ప్రభుత్వ ఋణపత్రములు

	రు	అ.	పై
2½% ఋణము 1948-52	97	12	0
3% ,, 1941	100	2	0
3% ,, 1951-54	99	13	0
3% డిఫన్సుఋణ 1946	101	13	0
3% ,, 1963-65	95	0	-
3½% జి. పి.	96	2	0
3½% ఋణము 1947-50	103	0	0
4% ,, 1948	104	0	0
4% ,, 1960-70 109-15-0	110	2	0
4½% ,, 1955-60	113	8	0
5% ,, 1945-55	111	4	0

మదరాసు ప్రభుత్వ ఋణములు

3% ఋణము 1952	99	4	9
3% ,, 1953	99	8	0
3% ,, 1959	96	14	0

మైసూరు ప్రభుత్వము

3% ఋణము 1956-61	104-4-0	104-8-0
3½% ,, 1951-58		107-12-0
4% ,, 1958-63	115-5-0	115-11-0
5% ,, 1955		125-9-0
6½% ,, 1941-51		101-0-0

కొచ్చిను ప్రభుత్వము

3½% ఋణము 1956-61	104-10-0	
5% ,, 1948-58	105-8-0	
3½% ,, 1956	104-13-0	

వేరుసెనగలు

చెన్నపురి, ఆగస్టు 5:—

(581 పౌ॥ బాగ్ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెడిక్ పప్పు ఆఫ్ సురకం	32-8-0	33-8-0
స్థానిక రకం	28-0-0	31-0-0

గ్రామ కొనుగోలు

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల

చెక్కురకం	60-0-0
ఎక్స్ పెల్లర్	63-0-0

టెంకాయనూనె కాండి పెనాంగ్ 500 పౌనులు గలది వెల

కొలంబో	74-0-0

ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం 82-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, ఆగస్టు 5:—

ప్యారీ	31-0-9
మాండీషూ	బస్తా 1-కి స్టాకులేదు
ఉయ్యూరు చక్కెర 9 మణుగులది	29-4-9
కాన్పూరు	29-4-9 29 8-9
సామర్లకోట	29-4-9

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, ఆగస్టు 5:—

పవరను 1-కి (టోకుధర)	28 8 9
పవరను 1-కి (చిల్లరధర)	28 9 3
మింటుబార్ గోల్డు తులా 1-కి (రేడి)	41-15 0
,, ,, (వా)	42 2 9
గోల్డుమూసా తులము 1-కి	41-11 0
సీమవెండి తులము 100-కి (రేడి)	63 9 0
వెండి ,, (వాయి)	62-15 0
వెండితులము	1 [illegible] 0-10 6

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, ఆగస్టు 4:—

స్టాక్ ఎక్స్చేంజిలో వ్యాపారం చురుకుగానుండెను. జొన్నలు, దూది నారమరలు ముఖ్యపారిశ్రామిక వాటాల వెలలు హెచ్చెను. ఇంజనీరింగువాటాల ధర నిలుకడతోనుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలు మార్పులేకుండెను.

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఆగస్టు 4 —

		కడపటిధర	నేటిధర
అక్టోబరు		16.95	16.82
నవంబరు		17.12	17.00
జనవరి	1942	17.14	17.04
మార్చి		17.26	17.45
ఘనధ్వరకము హాజరు		17.60	17.47

October (Highest) 17.14 at 10 11 A M
,, (Lowest) 16.82 at 3. P. M

న్యూయార్కు మారకం

న్యూయార్కు, ఆగస్టు 4 —

వెనుకటి ముగింపు	నేటి ముగింపు	
టి. టి. న్యూయార్కు	లండను మీద	4.03½ 4.03½

మదరాసు మార్కెటు రిపోర్టు

స్వదేశీ మిల్లునూలుధరలు

మద్రాసు, ఆగస్టు 5:—

జపాను పట్టుపలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు.	అ.	పై
44/2 నిప్పాన్ చలవరకం	17	12	0
44/2 నిప్పాన్ చలవరకం	19	0	0
54/2 కనుగ చలవరకం	18	0	0
4/2 ఫుజి	19	0	0
44/2 నిప్పాన్ గ్రే	21	8	0

జపాను బూడిదరంగు ప్రత్తినూలు

(10 పౌనులకట్ట) పెగోడా	స్టాకులేదు		
ఫూజి	21	8	0
60 కాప్టల్	,,		

జపాను రెయాన్ నూలు (సింగిల్సు)

(10 పౌనుల కట్ట) 150 (ఏ)			
ఫూజి	27	0	0
(150 నెం. 1) జోతి	26	0	0
800 (ఏ) ఫూజి			
120 (ఎ) ఫూజి	28	0	0

జపాను రెయాన్ నూలు (డబుల్సు)

(10 పౌనులకట్ట) 2/150 స్టార్			
ఎలిఫెంటు	30	0	0
2/150 హార్స్ ఎలిఫెంటు			
2/150 సోహో	29	0	0
2/120 నెమలి	40	0	0
2/120 సోహో	39	0	0

మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు

40 నెం. (5 పౌ॥కట్ట)			
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	10	14	0
80 నెం (5 పౌనులు)			
(కోయంబత్తూరు మిల్లునూలు)			
40 నెం (10 పౌ) రంగవిలాస్	14	4	0
40 నెం (10 పౌ) కామధేను	14	5	0
40 నెం (10 పౌ) కోయంబత్తూరు			
ఉపమాలపేట యితర రకాలు	14	8	0
60 నెం పయనీరు (5 పౌనులు)	10	9	0
కొత్తారి (5 పౌనులు)	10	9	0
80 నెం యితర మిల్లులు (5 పౌనులు)	10	2	0
,, ,,	10	6	0

ఇత్తడి రాగిరేకుల ధరలు

ఎల్లో షీట్ షీట్స్ ఎ. సి. సి.	20 × 40	
,, ,, (బారువ)	400-0-0	
రాగిరేకులు 20 × 40 (బారువ)	410-0-0	

పదునుచేసినతోళ్లు చర్మములు

పదునుచేసిన ఆవుతోలు పైరము బెంగుళూరు			
,, (5-5½)	రు 0-14-0	టు	1-0-0
డిటో (6-6½)	,, ఆ 0-13-6	టు	0-14-6
డిటో (8-8½)	ఆ 0-12-9	టు	0-13-6
(10-12)	0-12-3	టు	0-12-9
పదునుచేసిన ఆవుతోలు విజయనగరం			
డిటో (6-6½)	ఆ 0-13-0	టు	0-13-6
,, (10-12)	ఆ 0-8-9	టు	0-9-0
తరుమాచేసిన గేదెదూడతోలు			
	0-12 0	టు	0-13 0
పదునుచేసిన ఆవుదూడతోలు			
	రు 1-5-0	టు	1-6 6

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఆగస్టు 4:—

స్టాక్ ఎక్స్చేంజిలో ధరలు నిలుకడతో ప్రారంభమై తేరంబాగా జరుగుటవల్ల మరింత పెరిగెను. మిల్లు వాటాలకు ఎక్కువ గిరాకియుండెను. బొంబాయి రంగులు సెంట్రలు ఇండియా కోహినూరుల వెలలు పెరిగెను. తాతాస్టీల్ వాటాలవెల ఒకే రీతిగా నుండెను. 3½% జి. పి. నిలుకడతో నుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2½% ,, 1948/52	97-12-0	
3% ,, ఋణము 1941	100-4-0	
3% ,, 1951/54	99-14-0	
3% ,, 1963/65	95-1-0	
3½% వడ్డీ ప్రభుత్వపత్రములు	96-0-0	
3½% ఋణము 1947/50	103 0-0	
4% ,, 1943	104-0-0	
4% ఋణపత్రము 1960-70	110-3-0	
4½% ,, 1955-60	113-8-0	
5% ,, 1945-55	111-7-0	
3% ,, 1946	101-12-0	

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు	332 8-0
బొంబాయి కలంకారి	1227-8-0
సెంట్రల్ ఇండియా సెంచరీ	378-0-0
కొలాబా	501-0-0
గోకాక్	209-0-0
ఇండియన్ బ్లీచింగ్	246-0-0
కోహినూర్	137-8-0
ఫోనిక్సు	481-0-0
సోలాపూరు	345 0-0
సింప్లెక్సు	3610-0-0
స్వదేశీ	152-0-0
శుభమిల్లు దూది	264 0-0
	1337 8 0

మిశ్రమములు

ఆల్‌కాక్	566 4-0
బిలాపూర్ షుగర్	235 0-0
బొంబాయి, బర్మా	470 0-0
బొంబాయి, బర్మా (కొత్త)	160-0-0
బొంబాయి స్టీం	884 0 0
బొంబాయి టెలిఫోన్	85-8-0
బొంబాయి టాక్సు	168-8-0
బిటిష్ బర్మా పెట్రోల్	3 5-0
బి ఫియా స్టీం	22-5-0
భవరాజ్ పూరు	33-8-0
ఆంధ్రవల్లి	1715-0-0
తాతా పవర్	1710-0-0
తాతా హైడ్రో	188-0-0
తాతా స్టీల్ (డిఫర్డు)	2132 0-0
తాతా ,, (ఆర్డినరీ)	400-0-0
ప్రెమియర్ కన్‌స్ట్రక్షన్	102-0-0
ఇండియన్ బిరక్ అండ్ టైల్	32-0-0
బర్మా కార్పొరేషన్	4 6-0
ఇండియన్ కాపర్	2-1-6
ఎలెక్ట్రిక్ అక్మీరు	12-6 0
బొంబాయి సబర్బన్ డిస్ట్రిబ్యూషన్	187-8-0
ఆహోసిరోయ్ పెడ్ సిమెంటు కంపెనీ	152-0-0
న్యూ ఇండియా ఇన్సురెన్సు	45-12-0
తాతా స్టీల్ 6% 1-వ ఋణము	221-4-0
7½% 2-వ ఋణము	156 8-0

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకు	48 8-0
ఇంపీరియల్ పూర్తిగా చెల్లించినది	1560-0-0
,, చదమ చెల్లించినది	380 0-0
బ్యాంకు ఆఫ్ ఇండియా	142 8 0
రిజర్వు బ్యాంకు	105 4-0

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, ఆగస్టు 4:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

	రు.	అ.	పై
బ్రోచ్ (జూలై-ఆగస్టు)	231	0	0
,, (క్రొత్త ఏప్రిల్-మే 1942)	270	4	0
ఉప్రా (డిసెంబరు-జనవరి)	199	8	0
బెంగాల్ (డిసెంబరు-జనవరి)	149	12	0
బ్రోచ్ (క్రొత్త ఏప్రిల్-మే 1942)			
,, ,, అత్యధికధర	270	4	0
,, ,, అత్యల్పధర	266	8	0

దూది ధర తక్కువతో ప్రారంభమై మరింతమందగించెను. అనంతరం కొంతవ్యాపారం జరుగుటవల్ల ధర అభివృద్ధిగాంచి ముగింపు వేళకు నిలుకడ జెందెను.

బొంబాయిపంటలు

బొంబాయి, ఆగస్టు 4 —

గోధుమలు	(కిష్టెం)	రూ 4-12 6
జొన్నలు	(కిష్టెం)	6 11 6

వేరుసెనగలమార్కెటు మూసివేయబడెను.

(ఆ. ప్రె.)

నేడు మార్కెటు వార్తలు

(6 8 1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం 211 మరియు 41-27 మీటర్లు) ఉదయం: 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ చక్రవర్తుల వెంకటనారాయణాచార్యులు (వీణ) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. గ్రామఫోను రికార్డులు. 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ చక్రవర్తుల వెంకటనారాయణాచార్యులు (వీణ) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. హైస్కూళ్లకై ప్రసారం (ఇంగ్లీషు) 2-40 గం. ఫిలింపాటల రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు.) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై విద్యావిషయిక ప్రసారం. (ఇంగ్లీషు) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీ వైడిస్వామి సోదరులు (నాగస్వరం) 5-45 గం. శ్రీమతి వసుంధర రికార్డులు. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ యస్. బాలసుబ్రహ్మణ్యం (గాత్రం) 6-30 గం. శ్రీమతి కే. యస్. సుందరి (గాత్రం) 7-0 గం. కార్మికుల అభిప్రాయాలు (తమిళం) 7-15 గం. వాణిజ్య వార్తలు. 7-20 గం. తెలుగులో వార్తలు 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ జి. వైడిస్వామి సోదరులు (నాగస్వరం) 8-30 గం. "అరణ్యరోదనం" (తెలుగు నాటకం) (శ్రీ కొండన్న) 8-45 గం. జంత్రపమ్మేళనం. 9-0 గం. జనసామాన్యానికి సైద్ధాంతికోపాయం (ఆంగ్లమున మేజరు జనరల్ హెచ్. స్టాట్ ప్రసంగం.) 9-15 గం వాణిజ్య వార్తలు ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు 9 45 గం. వర్తమాన విశేషాలు (బి. బి. సి ప్రసారం) 9-55 గం రికార్డు. 10-0 గం. యూరోపియను సంగీతం. 10-30 ముగింపు.

(41-27 మీటర్లు.) సాయంకాలం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్ల లోపలె. 5-45 గం. విరామం.

(60.98 మీటర్లు.) 6-0 గం. నుండి 6-5 గం. వరకు. 211 మీటర్ల లోపలె 6-5 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు). 6-30 గం. కన్నడమున వార్తలు. 6-40 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో పలె. 9-30 గం. శ్రీమతి కే. యస్. సుందరి (గాత్రం) 10-0 గం. గ్రామఫోను రికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (896 మీటర్లు.) ఉదయం: 7-30 గం. గ్రామఫోను రికార్డులు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీమతి బాలం (గాత్రం) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. అరియాకుడి, మధురమణి శ్రీమాంగుడి రికార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యాహ్నం: 1-0 గం. ఫిలింపాటల రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీమతి బాలం (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2 5 గం. విద్యావిషయిక ప్రసారం 2.30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం 5-0 గం. వాద్యసంగీతం. 5-15 గం. శ్రీ బి. వి. తాయప్ప (ఫిడేలు) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ కే. ఏ. రాధాకృష్ణపిళ్లై (గాత్రం) 6-30 గం. గ్రామీయులకై ప్రసారం. 7-0 గం. ఉప్రాజియా వేగం రికార్డులు. 7.15 గం. వార్తావిమర్శ 7.30 గం. ప్రకటనలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ కే. ఏ. రాధాకృష్ణపిళ్లై (గాత్రం) 8-30 గం. శ్రీ బి. వి. తాయప్ప (ఫిడేలు) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9 45 గం. వర్తమాన విశేషాలు (బి. బి. సి. ప్రసారం) 10 0 గం. ముగింపు.

(7-8-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం: 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. ఫిలింపాటల రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీ టి. యస్. తాతాచార్ (ఫిడేలు) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నము: 1.30 గం. ఆంగ్లమున వార్తలు. 1 35 గం. కళాశాలలకై ప్రసారం. 1.50 గం. గ్రామఫోను రికార్డు. 2-0 గం. తమిళమున వార్తలు. 2.5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. శ్రీ వి. పార్థసారథి (గాత్రం) 2 40 గం. ఫిలింపాటల రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై విద్యావిషయిక ప్రసారం (తమిళం) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీ టి. యస్. తాతాచారి (ఫిడేలు) 6-0 గం. ఆంగ్లమున వార్తలు 6-5 గం. శ్రోతలనుండి లేఖలు 6-15 గం. "హర్ష వర్ధన" తెలుగునాటకం. 6-30 గం. శ్రీ రంగప్ప (మురళి) 7-0 గం. ప్రపంచ మీమాంస (తెలుగు) శ్రీ తాపిధర్మారావు 7-15 గం. వాణిజ్యవార్తలు. 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. తిరుచినాపల్లిలో పలె 9 15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9 20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. వర్తమాన విశేషాలు. (బి. బి. సి. రికార్డు, 9-15 గం. గ్రామఫోను రికార్డులు. 10-0 గం. నుండి 60 98 మీటర్లలో పలె. 10-30 గం. ముగింపు.

(41.27 మీటర్లు.) సాయంకాలము: 4 0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో పలె. 5-45 గం. విరామం.

(60.98 మీటర్లు) సా. 6-0 గం. నుండి 6-30 గం. వరకు 211 మీటర్ల లో పలె. 6-30 గం. మళయాళంలో వార్తలు 6-40 గం. నుండి 9 30 గం. వరకు 211 మీటర్లలో పలె. 9 30 గం. శ్రీ రంగప్ప (మురళి 10 0 గం. శ్రీమతి డి. కే. పట్టమ్మాళ్, శ్రీ సూర్యరాజవర్మ (వీణ) రికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (896 మీటర్లు.) ఉదయము: 7-30 గం. గ్రామఫోను రికార్డులు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ యం. సుబ్రహ్మణ్యం (గాత్రం) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. ఫిలింపాటల రికార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యా: 1-0 గం దేవిమంగలం సుబ్రహ్మణ్యఅయ్యరు (వీణ) ఈరోడు విశ్వనాథయ్యరు (ఫిడేలు) రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీమతి యస్. కిట్టమ్మాళ్ (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం కే. పట్టమ్మాళ్, కోలారు రాజం, రాజేశ్వరి రికార్డులు. 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం శ్రీ యం. సుబ్రహ్మణ్యం (గాత్రం) 5-45 గం. సంగీతపాఠం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు 6-5 గం. శ్రీమతి యస్. కిట్టమ్మాళ్ (గాత్రం) 6-30 గం. గ్రామీయులకై ప్రసారం. 7-0 గం. వర్తమాన విమర్శలు. 7-15 గం. ఫిరంగులగూర్చి శ్రీ టి. పి. వేదాచలంపిళ్ల ప్రసంగం. 7-30 గం. ప్రకటనలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. సంగీతకచ్చేరి. శ్రీ మునిరి సుబ్రహ్మణ్యఅయ్యరు (గాత్రం) శ్రీ టి. సురురాజప్ప (ఫిడేలు) శ్రీ టి. ఏ. మీనాక్షి సుందరం (మృదంగం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9 45 గం. వర్తమాన విశేషాలు. (బి.బి. సి. ప్రసారం) 10.0 గం. ముగింపు.

తపాలు తంతి ప్రకటన

చెన్నపురి, ఆగస్టు 4:—

బర్మా ట్రాఫిక్ మామూలుగా పోవుచున్నది.

కొలంబో రబ్బరు

కొలంబో, ఆగస్టు 4 —

నేడు రబ్బరు వెల చాప 55½ క్రేపు 57 సెంట్లు.

శనివారంనాటి ముగింపు వెలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెర (బాతుల 1-కి) రూ 24/25

కొబ్బెర నూనె తెల్లది (యస్. ఓ. బి టన్ను 1-కి) రూ. 290 00 (నామకం)

ఉద్యోగుల మార్పు

మదరాసు, ఆగస్టు 4:—

ఎస్. నారాయణస్వామయ్యరుగారు, ఉత్తర ఆర్కాటు జిల్లాబోర్డు ఇంజనీరు 2 నెలలు సెలవు సంగడబడెను. వారిస్థానే వి. ఆర్ సుబ్రహ్మణ్యయ్యరుగారు నియమింపబడెను.

యుద్ధప్రచార సంఘము

మదరాసు, ఆగస్టు 4:—

యుద్ధప్రచార సంఘ సమావేశము నేడు కోటలో జి. ఎ. వి తేలశుగారి అధ్యక్షతన జరిగినపుడు, పి. జె. గ్రిఫిత్సుగారు, కేంద్ర ఇంఫర్మేషనుశాఖ సభ్యులు యుద్ధప్రచార విధానము, రాష్ట్రములు సహకారము గూర్చి ఉపన్యసించిరి.



ధర్మ

ఆగస్టు, 1941

[ముఖ్య వ్యాసాలు]

సంస్కృతాంధ్ర వ్యాకరణములు — పీసుగంటి నీలకంఠశాస్త్రిగారు
ప్రభావతీ ప్రద్యుమ్నము — నూలూరి నారాయణరావుగారు
బైచరాజు వేంకటనాథుడు — నేలటూరి వెంకటరమణయ్యగారు
నిన్నటి సంగీతము — రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు
అతిశయోక్తి అభ్యుదయక్రమము — బొడ్డపాటి కుటుంబరాయశర్మగారు
ఖాజీపేట శాసనము: కాకతీయవంశక్రమము — ముట్లూరు వెంకటరామయ్యగారు
'రెండో భాష' మేష్టరు — భమిడిపాటి కామేశ్వరరావుగారు
కులంలేని మనిషి (నవల) — కొడవటిగంటి కుటుంబరావుగారు
జీవితము (కథానిక) — బాలగంగాధర తిలక్‌గారు
రాజరాజు (నాటకము) — శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు
పురాణకాలమునాటి విమానములు — బొంగోలు వెంకటరంగయ్యగారు

[ఇంకా అనేకం]

మదరాసు హైకోర్టు:

జన్మాంతపర్యంత శిక్ష

(న్యా॥ బర్న్, న్యా॥ లక్ష్మణరావుగారలు)

మదరాసు, ఆగస్టు 4:—

26-8-41 తేదీన రామ్నాడుజిల్లా పాంబార్ గ్రామంలో తంగయ్యనాడార్ అనబడిన రత్నానాడార్, మరి యిరువురుతలో జల్లెముతో పొడిచి చంపిరను నేరమునకు మధుర సెషన్సుజడ్జి రత్నానాడార్‌కు (కల్పబిల్ హోమిసైడ్) హత్యాకారక నేరమునకు 7 సం॥లు కఠినశిక్షయు, అతనికి సాయపడిన మిగిలిన యిద్దరికి చెరి రూ. 30 జరిమానా విధించిన సందర్భమున హత్యానేరమునకు గాను శిక్ష విధించవలసినదిగ ప్రాసిక్యూషను వారు దాఖలుచేసిన అప్పీలునకు న్యాయమూర్తులు అనుమతినిచ్చుచూ మొదటిముద్దాయి మనఃపూర్వకముగ తంగయ్యను పొడిచెనని నిర్ణయించుచూ జన్మాంతపర్యంతము శిక్షవిధించిరి.

ప్రభుత్వము తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరునూ, ముద్దాయితరపున పి. ఎ. అప్పుస్వామిగారును వాదించిరి.

* * *

సెషన్సు:

కన్నగాండ్రకు శిక్ష

(న్యా॥ హోపెల్‌గారు)

చెన్నపురి, ఆగస్టు 4:—

మద్రాసు హైకోర్టు సెషన్సు న్యా॥ హోపెలుగారి అధ్యక్షతన ప్రారంభమయెను.

మొదటికేసులో గత మార్చి 1 వ తేదీన జార్జిలోను గోవిందప్ప నాయకపేటలో నంగి తనముచేయ ఒకయింటికి కన్నముపేసి ఇంటిలో పట్టువడి నేరము మోపబడి సెషన్సుకు కమిటు చేయబడిన పార్థసారథి మొదలికి ఐదేండ్లును, బాలకృష్ణ ఆచారికి ఏడేండ్లును న్యాయమూర్తి శిక్షను విధించిరి. ముద్దాయిలు నిర్దోషులని వాదించిరి. జ్యూరీ ముద్దాయిలు నేరము చేసిరని ఏకగ్రీవముగ నిర్ణయించిరి. క్రౌన్ తరపున క్రౌన్ ప్రాసిక్యూటరు వాదించిరి. ముద్దాయిలు న్యాయవాదిని పెట్టుకొనలేదు.

* * *

క్రొత్త అడ్వొకేట్లు

చెన్నపురి, ఆగస్టు 4:—

ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ కృష్ణస్వామయ్యరుగారు, న్యా॥ చంద్రశేఖర అయ్యరుగారల ఎదుట శ్రీ కూతులు ఎస్. శివసుబ్రహ్మణ్యం, ఎస్. కర్పగ వినాయగం, ఎం. ఆర్. బాలకృష్ణన్, ఆర్. కామేశ్వరరావు, సి. చంద్రశేఖరరెడ్డి, వి. బాపిరెడ్డి, ఎం. కృష్ణకృష్ణనాయర్, జె. చంద్రమౌళిగారలు క్రొత్త అడ్వొకేట్లుగ చేర్చుకొనబడిరి.

ధరలు వెరుగుట

ప్రభుత్వంవారి ఆలోచన

మదరాసు, ఆగస్టు 4:—

రాష్ట్రంలో అన్నివస్తువులధరలు విపరీతంగా పెరిగిపోవుచున్నవని ప్రభుత్వంవారు గమనించుచు, అవసరమయితే అన్నింటికి ధరలు అధికారపత్రాల నిర్ణయింపుటగూర్చి ఆలోచించుచున్నారు.



ఈ రోజు నీ పండ్లకు
మేక్‌లీన్స్ టూత్ పేస్టు
వాడితివా?

?-!! ★
నేనెప్పుడుతప్పను

ముత్యాలవలె మెరుస్తూ ఉండే పళ్లూ, ఆరోగ్యకరమైన చిగుళ్లు, శుభ్రమైన నోరు కావాలంటే మేక్‌లీన్స్‌టూత్ పేస్టు వాడండి. పండ్లమీద మరకలు పోగొట్టి, పండ్లకు మెరుగు నిచ్చును. మిక్కిలి వ్యయకరమైనది.

కెమిస్టుల వద్దను, స్టోర్లలో దొరకును.

No 41

ఖాను అబ్దులు గఫూరుఖాను గారి రాక

బాలూరు, ఆగస్టు 4:—

ఖాను అబ్దుల గఫూరుఖానుగారు బాలూరు గాంధీ సేవాసంస్థతో మాట్లాడారు. ఖానుగారు వాయవ్యాంధ్ర యీరోజు సాయంకాలం బాలూరు వచ్చారు. రాష్ట్రపు గోపీచంద్ భార్గవగారు మొదలైన నాయకులు స్టేషనువద్ద ఖానుగారికి స్వాగతమిచ్చారు.

(ఆ. ప్రె)

మసోలినీ ఉద్బోధము

ఆంధ్రపత్రిక

1941 సం. ఆగస్టు 5 తేది మంగళవారము

నరేంద్రమండలి స్థాయిసంఘ నిర్ణయములు

హిందూధర్మ శాస్త్ర సంపుటీకరణము

వారసత్వము విషయమై విచారణపూర్తియగుట

హిందూలాకమిటీ ప్రయత్నము

సిమ్లా, ఆగస్టు 5:—

హిందూధర్మశాస్త్ర సంపుటీకరణము మహా ప్రయత్నమున నిమగ్నులై యున్న హిందూలాకమిటీవారు తమపనిలో చాలా కష్టమనుదానిని పూర్తిచేసిరి. వారసత్వమునకు సంబంధించిన ధర్మశాస్త్రమును వారు సింహావలోకనము చేసి అందు విషయమై న్యాయాదాస్తులను (మెమొరాండా) తయారు చేసిరి. వీనిలో మొదటిది మితాక్షరాసంప్రదాయమునను సరించి మగవారి వారసత్వమునకు సంబంధించినది. ఇది ప్రతిరాష్ట్రములోను ప్రసిద్ధ న్యాయవాదుల విమర్శకై పంపబడినది. ఒకరివద్దనుండి ప్రత్యుత్తరము చేరినది. ఈప్రముఖుడు కమిటీవారి నిర్ణయములను ఆమోదించెను. వారసత్వమునకు సంబంధించిన న్యాయశాస్త్రము 7 నిబంధనల క్రిందికి తేబడినది. ఈ 7 నిబంధనలు మితాక్షర సంప్రదాయమును సరిగా ప్రతిపాదించుచున్నవని కమిటీవారనుచున్నారు. వీనిని తీర్పుచెప్పిన కేసులకు వర్తించుచో, కోర్టులు గావించిన నిర్ణయములే కలుగును. కలుగని సందర్భములలో హిందూ ధర్మశాస్త్రగ్రంథములు న్యాయమూర్తుల నిర్ణయములను తప్పబట్టుచున్నట్లు కనుగొనబడుచున్నది. ధర్మశాస్త్రము తెలియనివారగు నూడ ఈ 7 నిబంధనలను ఏదైన ఒకకేసుకు వర్తించుచో న్యాయమూర్తిచేసిన నిర్ణయమే అతడుగూడ చేయగలడు. ఐనను, ఈ విషయమున గొప్పన్యాయవాదులతో ఆలోచించి తాత్కాలిక చిత్తును తయారు చేయదలచుచున్నారు. అట్లు తయారుచేయబడిన చిత్తు శాసనముగూడ శాసనసభవారి విమర్శకు నుంచి కావలసి వచ్చునని కమిటీవారికి తెలియకపోలేదు. చిత్తు తయారసట్టకు, బిల్లు తయారగుటకును మధ్య జరుగవలసినపనిగూడ నుండును. కాని సాధ్యమైనంతవరకు లోపము లేకుండ తమ చిత్తు తయారుచేయుట కమిటీవారి యుద్దేశ్యము. న్యాయశాస్త్రము సగు ప్రద్ధిగాంచినవారందరు ఈ పనిలో తమకు తోడ్పడుదురని కమిటీవారాశించుచున్నారు.

కమిటీవారు తయారుచేసిన తర్గిన మూడు యాదాస్తు లేవనగా, (1) మితాక్షర సంప్రదాయముక్రింద స్త్రీల వారసత్వపుహక్కులు (2) దాయ భాగ సంప్రదాయము క్రింద స్త్రీల హక్కులు, పురుషులహక్కులు (8) స్త్రీలఆస్తికి వారసులు.

కమిటీసభ్యులను ప్రిన్సిపాలు గార్పుచే గారును, వి. వి. జోషీగారును, ప్రస్తుతము స్వస్థలములకు వెళ్లిపోయి తరువాత వివాహ విషయమై విచారింపవచ్చును. యాదాస్తులకు వచ్చు ప్రత్యుత్తరములను విచారించుటకు అధ్యక్షుడగు రావుగారు సిమ్లాలో నుందురు.

పురాతన హిందూధర్మశాస్త్రములలోను, వ్యాఖ్యానములలోను, తీర్పులలోను, కానబడు న్యాయశాస్త్రసంచయమును శాసనరూపమున సంచుటకు ఈ కమిటీవారు చేయుచున్న పనియైయున్నది. సంపుటీకరణమనగా, ప్రస్తుత శాసనమును సంస్కరించుట కాకపోవచ్చును. ధర్మశాస్త్రగ్రంథములు పరస్పరము విరుద్ధములగా నుండుటచే ప్రస్తుత న్యాయశాస్త్రము అనిశ్చితముగా నున్నప్పుడు, ప్రస్తుత న్యాయశాస్త్రము ద్వంద్వార్థమునకెడమిచ్చుటచే అసంతృప్తికరముగా నున్నప్పుడు నా సంపుటీకరణము జరగునప్పుడు అవసరమైన మార్పులు చేయవచ్చును. ఐనను ప్రజలకు యిష్టముకాని మార్పులను చేయుట కమిటీవారి ఉద్దేశ్యముకాదు.

కొన్ని అసందర్భములు

కమిటీవారి విచారణలలో కొన్ని అసందర్భములు కనబడినవి. భర్త బ్రతికియుండగా ఒకస్త్రీ వ్యభిచారిగా నుండుచో భర్త ఆస్తికి హక్కుదారు కాజాలదు. కాని ఆతని మరణానంతరము యథేచ్ఛగా సంచరించుచో భర్త ఆస్తికిగల హక్కు పోదు. ఈమె తిరిగి వివాహముచేసుకొనుచో భర్తఆస్తిలో హక్కుండదు. తిరిగి వివాహము చేసికొనకు పూర్వము అన్యమతమును స్వీకరించుచో మరల భర్త ఆస్తికి హక్కుండునని ఒక హైకోర్టువారు తీర్పుచెప్పిరి. పూర్వాపర సందర్భములు లేకుండ, ఆచ్చట ఒకశాసనము, ఇచ్చట ఒకశాసనము చేయుటచేత ఈ వైరుధ్యము కలిగినది.

చెవిటివారు, మూగవారు, గ్రుడ్డివారు, వికలాంగులు, నయముకాని రోగములచే బాధపడుచున్నవారు ఆస్తికి హక్కుదారులగా నుండరాదని బెంగాలులో నియమము కలదు. శాస్త్రజ్ఞానము వృద్ధియగుటచేత నయముకావని నిశ్చయించుకొన్న రోగములు గూడ యిప్పుడు నయమగుచున్నది కనుక న్యాయశాస్త్రములో కొంత సంస్కరణ అవసరము. వారసత్వముతో ప్రారంభించి, న్యాయశాస్త్రము నంతయు క్రోడీకరింపవలెనని కోరుట మాత్రమేగాక, వ్యవహారయోగ్యములకు 'జేశ్ముఖ్ చట్టముల' పద్ధతులమీద శాసనములు చేయవలెనని గూడ కోరిరి. 8 స్థితులలో వర్తించుటకు కమిటీవారు 8 పద్ధతులను సూచించియున్నారు.

(1) కేంద్రశాసనసభ 'దేశ్ముఖ్ చట్టములను' సవరింపవలెను. (2) ఈ సవరణలకు ఆమోదింపబడుచో రాష్ట్రములు అందుకు తగిన బిల్లు శాసనములు చేయవలసియుండును. ఇంగుకై ఒక చిత్తు తయారు చేయబడినది. (3) హిందూ ధర్మశాస్త్రమంతయు క్రోడీకరింపబడుటకరకు దేశ్ముఖ్ చట్టములను భారతశాసన సభ సవరింపదలపనిచో, అప్పటికైనను, రాష్ట్రములు కొన్నిశాసనములు చేయవలసియుండును. ఇందుకు తగిన చిత్తుగూడ సిద్ధముచేయబడినది.

(అ. ప్రె.)

లయోలా కళాశాల రాయలసీమ సమితి

డా॥ పి. వరదరాజులునాయుడు గారి ప్రారంభ ప్రసంగం

విద్యార్థులు - సైనికశిక్షణ

చెన్నపురి, ఆగస్టు 5:—

లయోలా కళాశాల రాయలసీమ సమితి ప్రారంభ ప్రసంగమును నిన్న సాయంత్రం హిందూమహాసభ కార్యదర్శి డా॥ పి. వరదరాజులు నాయుడుగారు ఒసంగిరి. కళాశాల అధ్యాపకులలో ఒకరగు శ్రీ సోమయాజుల లక్ష్మీనరసింహంగారు అధ్యక్షత వహించిరి.

కార్యదర్శి సంఘ అధికారవర్గపు పేర్లను చదువుచు ఇతర సంఘముల వలెనే వివిధ సమస్యల గూర్చి చర్చించి తెలుసుకొనుట ఈ సమితి ఉద్దేశ్యమనిరి.

డా॥ వరదరాజులునాయుడుగారు ప్రసంగించుచు తాము రాయలసీమ (నేలంజిల్లా)కు చెందిన వారమేననియు, దక్షిణ భారతదేశమున ఇంకనూ హిందూ దేవాలయములు నిలిచియున్న వన్న ఆంధ్రరాజుల శౌర్యధైర్యప్రతాపములే కారణమనియు, రామాను మొదలు కృష్ణదేవరాయల పర్యంతము నేటివరకును ధరణీచక్రము వీరభోజ్యమేనని వ్యక్తమగుచున్నదనియు క్రీస్తు అహింసను బోధించెనుగాని క్రైస్తవులు దానిని వదలిపెట్టిరనియు జాపనీయులు బౌద్ధులైనను దౌర్జన్యయుత పద్ధతులనే అనుసరించుచున్నారనియు అహింస అడవులలో నుండి ముక్కుమూసుకొని ముముక్షువు లవదలచిన వారికి మాత్రము పరమధర్మమే యగుననియు ఈలోకమున బ్రతుకదలచినవారికి మార్గము గాదనియు ఒకచేతియందు నీతియు మరియొకచేతిలో తుపాకీయు హిందువుని ధర్మమనియు మనయువకులు సైనికశిక్షణబడసి, కుటుంబములను దేవాలయములను దేశమును రక్షింపవలసిన భాగ్యశాలిగియున్నారనియు తెలిపిరి.

మనము కళాశాలలందు నేర్చినదానిని మరచుటకు అగమము పాతక సంగ్రహమైన పట్టుదల మహాత్ముడు తెలిపినదంతయు సత్యమనియు మన సాహిత్యమును విద్యార్థులు తరచిచూచి కాలమానపరిస్థితులకు అనుగుణముగ వర్తించుట నేర్చుకొనవలెననియు బ్రాహ్మణ బ్రాహ్మణేతర విభేదములను మరువవలెననియు హిందువులైనబ్రాహ్మణులకన్న రామస్వామి పెరియారుకు ముస్లింలు సన్నిహితులనట హాస్యాస్పదమగుచున్నదనియు, హైందవ జాతి ఐకమత్యముతో నుండి ఎట్టిప్రతిఘటన వైన ఎదుర్కొన సంసిద్ధమవలెననియు, మహాత్ముడు అహింసలో ప్రహ్లాదుని సామ్యమును తెచ్చుచుండునుగాని, నరసింహామూర్తి రాట్నచక్రము పుచ్చుకొని అహింస అహింస అని కూర్చుండెనా అనియు ప్రపంచమంతయు హింసామయమవగా ఏదేశముగాని అహింసను నమ్ముకొని బ్రతుకజేదనియు కృష్ణపరమాత్మగూడా అర్జునునకు హింసనే బోధించెననియు దేశస్వాతంత్ర్యలక్ష్యములో తాము కాంగ్రెసుమతో భావము గలవారమేననియు అయినను సాధనమార్గము భిన్నమనియు చెప్పిరి.

అధ్యక్షులు హింస అయిననూ అహింస అయిననూ పరిశీలనాపద్ధతియందే యున్నదని యు, పూర్ణస్వరాజ్యసాధన కేది తోడ్పడిన అది విజయమైనదని అప్పుడు తెలుపవలసియున్నదనిరి.

అభివందనములతో సభ ముగిసెను.

జిప్సం సున్నపురాయి

సూళూరుపేట చేరువ లభించుట

మదరాసు, ఆగ 5:—

ప్రభుత్వప్రకటన యిట్లుగలదు:—

నెల్లూరు జిల్లాలో సూళూరుపేట చేయవ "జిప్సం"సున్నపురాయి అనుపడినందున ఇండియాజియాలాజికలు సర్వేశాఖవారు 1940-41 సంవత్సరమునందు పరిశోధించి వివేదిక ప్రచురించిరి. దాని ఫలితం యీ దిగువనీతి గలదు:—

సూళూరుపేట చేరువను పులికాటు సరస్సు ఉత్తరతీరమునందు చవటిపర్రలందు యీ సున్నపురాయి ఎక్కువగ లభించుచున్నది. 16 మైళ్ల పొడవు 8 మైళ్ల వెడల్పు మేరగలదు. 6 అంగుళములు త్రవ్వగనే దొరకును. కొన్నిచోట్ల ఒకటి రెండడుగులు త్రవ్వవలసివచ్చును. అడుగునుండి మూడడుగులదళ సరివరకు గలదు.

మిసూరు-మద్రాయిలమధ్య ఉత్తరమున 5 చ॥ మైళ్ల మేరను, కూడేరి-ఆలపకనితిప్పల మధ్య దక్షిణమునను జిప్సం గలదు. 144 చదరపు అడుగులలో 140 పౌండ్ల సెలనైటు దొరికింది. ఈ లెక్కను చదరపుమైలునకు 10,000 టన్నుల మంచి జిప్సం లభించును.

మెత్తనిజాగాలలో మామూలు గుణపాలతో త్రవ్వినను, పైన తేలిన సున్నపురాళ్లను ఏరుటవల్లను జిప్సం దొరకును. అట్టే శ్రమపడవసరంలేదు, నీర్వ వసరంలేదు. 10 నుండి 12 యెకరములలో 2 లేక 3 వందల కూలివారిని నియమించినచో 20 టన్నుల లోహం దొరకును.

సూళూరుపేట రైల్వేస్టేషనుకు 8 నుండి 12 మైళ్ల లోపుగా యిది దొరకును. బకింగుహాం కాల్వకు 4 నుండి 8 మైళ్ల లోపల నుండబట్టి చాల సులభంగా రవాణా చేయవచ్చును. ఫిబ్రవరి నుండి జులయివరకు పని జరుగును. తరువాతకాలమునందు ఆలస్యగా నీట మునిగియుండును. సులభంగా త్రవ్వవచ్చును గనుక రవాణాసౌకర్యములుగలవు గనుక యీ ప్రాంతమును బాగుగ లాభసాటిగ ఉపయోగించుకొనవచ్చును.

జిప్సం సున్నపురాయి ముఖ్యంగా సిమెంటు పరిశ్రమలో సుపయోగించబడును. ప్లాస్టరు ఆఫ్ పారిసు తయారుచేయుటయందు నిప్పుటనిబోర్డులు తయారు చేయుటయందును నేలను సారవంతంగా చేయుటకును ఉపయోగించబడును.

ఎ. ఆర్. పి. గ్రంథాలు

ఇండియా ప్రభుత్వంవారు ఇండియాలో విమానదాడి రక్షణ నిమిత్తమై కొన్ని చిన్నగ్రంథములు 0-2-0 లేక 0-3-0 అణాలు ఖరీదులో అచ్చువేయుచున్నారు అవి డిల్లీలో పబ్లికేషన్సు మేనేజరువద్దనుండి కాని, మదరాసు గవర్నమెంటు ప్రెసులో గాని హిగిన్‌బాతమ్సు కంపెనీ జి. వరదాచారి కంపెనీలో కాని దొరుకునని ప్రభుత్వంవారు ప్రభుత్వంవారు ప్రకటించుచున్నారు.

పెట్రోలు

1 వ తేదీన ప్రభుత్వంవారు గావించిన ప్రకటనలో పెట్రోలు కంట్రోలువచ్చే ముందర దాచుకోరాదని హెచ్చరించియుండిరి. కొందరు దానిని సరిగ అర్థంచేసుకోలేదు. 15 వ తేదీలోగా అవసరంగా యెక్కువ పెట్రోలు దాచియుంచుకొన్నచో, 8 టెయిలు విక్రయదారులకు సరకు మిగిలియుండదు. అందుచే ప్రజలకు చాల యిబ్బంది కలుగునని మరల ప్రభుత్వంవారు ప్రకటించిరి

రాకపోకలు

మదరాసు, ఆగస్టు 5: —

గౌ॥ సర్ సి. యస్. బాజపాయిగారు సి. యస్. బాజ్మాన్, బి.సి యస్. గారితో కలిసి నిన్నరాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి.

శ్రీజయపురం మహారాజుగారు నిన్న రాత్రి జయపూరుకు వెళ్లిరి.

30 మంది రాజకీయ ఖైదీలు యీవారం ఉదకుం బళ్లారి జైలులకు పంపుచుకపోబడిరి.

అంబాలాలో సత్యాగ్రహం

శిక్షలు

అంబాలా, ఆగస్టు 4:—

పంజాబులో అంబాలాలో సత్యాగ్రహం చేసినందుకు మహాశయ మున్షీరాంగారికి 9 నెలలు కఠినశిక్ష 10 రూపాయలు జుర్మానా వేయబడెను. స్వామి లక్ష్మణ గిరిగారికి 9 నెలలు కఠినశిక్ష వేయబడెను. అంబాలా కాంగ్రెసుసంఘం అధ్యక్షుడు లాలారాజేశ్వరదాసుగారికిన్నీ, మరియొద్దరికిన్నీ నెల 6 నెలలుఖైదూ చెరి 50 రూపాయలు జుర్మానా వేయబడెను. (అ. ప్రె.)



గుంటూరుజిల్లాలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ-యజమానుల మహాసభ ఆర్. స్టాదంగారి అధ్యక్షతను జరిగెను.

బెంగాలు అసెంబ్లీసభ

సభలో అల్లరి జరుగుట

కలకత్తా, ఆగస్టు 4:—

"అడ్జర్నమెంటుతీర్మానమును ఉపపాదించడానికి సభ్యుడు ముందుగా అధ్యక్షుని అనుమతిపొందవలెను. మీరు యిదివరకు అనుమతిపొందలేదు. ఈవాళ అధ్యక్షుడు అస్వస్థతవల్ల సభకురాలేకుగనక నేను అనుమతి యియ్యజాలను" అని ఉపాధ్యక్షుడు నేటిసభలో జలాలుద్దీను హామెదీగారితో చెప్పాడు. సభలో చాలాఅల్లరి జరిగింది. ఉపాధ్యక్షుడు వకగంటసేపు సభను నిలిపేశాడు.

మళ్లీ సభజరిగిన తరువాత ఉపాధ్యక్షుడు మాట్లాడబోతే సభ్యులు మాట్లాడనియ్యలేదు. చాలా గోలచేశారు. అందువల్ల సభ చాలించబడెను.

అంతరరాష్ట్ర కుట్రకేసులో నలుగురు లెఫ్టినెంటు కు చెరి 7 యేళ్లు కఠినశిక్ష వేయబడెను. ఆశిక్షాకాలం పూర్తి అయింది. వారి నిప్పుడు సెక్యూరిటీ ఖయిదీలనుగా జయిలులో వుంచారు. అని నేడు అసెంబ్లీ సభలో మంత్రి చెప్పాడు. (అ. ప్రె.)

భారత అసెంబ్లీ సభలు

పద్నాలుగు సమావేశాలకు యేర్పాటు

సిమ్లా, ఆగస్టు 4:—

ఢిల్లీలో అక్టోబరు 27 వ తేదీని భారత అసెంబ్లీసభలు ప్రారంభమవుతాయి. 14 సారులు సమావేశాలు జరుగుతాయి. అక్టోబరు 28, నవంబరు 7 యీరెండురోజుల లోను ప్రభుత్వోద్యోగులు కానివారుబిల్లులను వుత్పాదిస్తారు. అక్టోబరు 29, నవంబరు 12 తేదీలలో వీరు తీర్మానాలను వుపపాదిస్తారు అక్టోబరు 27, 30, 31 నవంబరు 4, 5, 6, 10, 11, 14 తేదులలో ప్రభుత్వ సంబంధమైన వాటినిగురించి చర్చ జరుగుతుంది.

(అ. ప్రె)

భారత అసెంబ్లీ కౌన్సిలు సభలు

సిమ్లా, ఆగస్టు 4:—

అక్టోబరున న్యూఢిల్లీలో జరగనున్న భారత అసెంబ్లీసభలో ముఖ్యమైన బిల్లు లేవీ వుపపాదించబడవు.

నవంబరు నెల 10 వ తేదీని ఢిల్లీలో స్టేటు కౌన్సిలు సభ ప్రారంభమవుతుంది.

పరిశ్రమల పరిశోధన నిధి

ఇండస్ట్రియలు పరిశోధకసంఘం వారు పరిశ్రమలను గురించి పరిశోధనలు జరుపుటకు ఒకనిధిని యేర్పరచవలెననే తీర్మానమును ఢిల్లీలో అసెంబ్లీలో దొరతనంవారు పరిశీలిస్తారు. (అ. ప్రె.)

భారత జాతీయ దేశరక్షణ సలహాసంఘసభ

సిమ్లా, ఆగస్టు 4:—

భారత జాతీయ దేశరక్షణ సలహా సంఘ సభ జూలైలో జరుగదు ముందు నెల 15 వ తేదీని జరుగుతుంది. అస్వస్థత సభకు రాజప్రతినిధి కార్యసంఘసభ్యులు కూడా రాగలుగుతారు. అప్పటికి రాఘవేంద్రరావుగారు కూడా సిమ్లా వస్తారు. (యు. ప్రె.)

భారతముస్లింలీగు కార్యసంఘసభ

ఢిల్లీ, ఆగస్టు 4:—

భారత ముస్లింలీగు కార్యసంఘ సభ యీనెల 24వ తేదీ ఆదివారంనాడు బొంబాయిలో జరుగుతుందని కార్యదర్శి ప్రకటించాడు. (అ. ప్రె.)

బందరులో తివాచీ ప్రదర్శనము



బందరులో ఆంధ్రజాతీయ కళాశాలలో శ్రీ జిడ్డు సుందరరామయ్యగారి 30 అడుగుల వెడల్పుగల మగ్గముపై తయారుచేయబడిన 81 చదరపు గజముల వైశాల్యముగల తివాచి. యింతపెద్దమగ్గము తివాచీ పరిశ్రమలో యీ దక్షిణయిండియాలో ఎచ్చటను లేదు. (వివరములు వేరొకచో ప్రకటింపబడినవి.)

సూయజుపై దాడి

జననష్టముకలుగుట

ఈజిప్టు రాష్ట్రాలలో పలుస్థలములందు హెచ్చరికలు గావింపబడెను

కైరో, ఆగస్టు 4:—

ఆదివారం రాత్రి ఈజిప్టుయొక్క పలు రాష్ట్రాలలో విమానదాడి హెచ్చరికలు గావింపబడెను. బాంబులు సూయజుకాలువ ప్రదేశమందు వర్షింపబడెను. ఇంతవరకు జరుగని విశేషనష్టం యిపుడు కలిగెను. 17 మంది చంపబడిరి. 58 మంది గాయపడిరి. ఆస్తికి కొంతనష్టం కలిగెనని కూడా అధికారరీత్యా ప్రకటింపబడెను.

కైరో ప్రాంతాన ఫిరంగికాల్పుల మోత వినవచ్చెను. అలెగ్జాండ్రియా, పోర్టుసెడ్ మున్నగు ప్రాంతాలలో హెచ్చరిక నాదములు గావింపబడెను.

మాల్టాపై దాడి

మాల్టా, ఆగస్టు 4:—

ఆదివారంరాత్రి మాల్టాలో రెండుహెచ్చరికలు జరిగినదనిన్నీ కొన్ని విమానాలు బాంబులు పడవేసినవనియు, అధికారప్రకటన తెలుపుచున్నది. శత్రువిమానాలను శోధనదీపాలు ఆచూకి పట్టెను. విమానాలు బాంబులు జారవేయడంవల్ల సివిలియనులకు కొంతనష్టం కలిగెను. సైనికప్రాముఖ్యగల వాటికి నష్టం కలుగలేదు. ఈవాళ సోమవారం ఉదయం శత్రుపోరాటవిమానాలు కొన్ని మాల్టాపై వుకువచ్చెను. మావిమానాలు వాటినోటా పోరాడుటకు ముందే అవి పారిపోయెను. ఇవి నల దాడులలో జనాభా ఎక్కువగల ప్రదేశంలో ఒక పెద్ద క్రైస్తవాలయానికి బాంబు పడడంచేత నాశనమైనది.

కీ॥ శే॥ కాళ్లకూరి మహాలక్ష్మీసుందరమ్మగారు (బాలాంత్రపు శేషమ్మగారి కుమార్తె.)

కమ్యూనిస్టుల విధ్వంసకచర్యలు

అంకారా, ఆగస్టు 5:—

యుగోస్లావియా, సోఫియా కోస్టాలమధ్య యీ పదిరోజులలోగా జర్మనీకూ యాదలి కమ్యూనిస్టు విధ్వంసకులు 8 రైలుబండ్లను పడగొట్టిరనే వార్త నమ్మదగ్గవారి ద్వారా తెలిసిందని న్యూయార్కు టైమ్సు విలేఖరి అంకారానుండి సోమవారంనాడు బ్రాడ్కాస్టుచేస్తూ తెలిపెను. ఇట్టి విధ్వంసకర్మలు జరగకుండుటకు బల్గేరియా రైళ్లకూడా లన్నిటికి పెద్ద సైనికకాపలా పెట్టింపబడ్డదని కూడా అతడు తెలిపెను.

సర షణ్ముగం చెట్టిగారు

న్యూయార్కు, ఆగస్టు 4:—

ఇండియా కొనగోలువిషయ ప్రధానపురుషుడగు సర్ ఆర్. కే. షణ్ముగం చెట్టిగారు జూలై 29 వ తేదిని పాన్ ఫ్రాన్సిస్కోచేరి సోమవారంనాడు న్యూయార్కుకు వచ్చారు.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.